# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారం, జూన్ 23,2014

**MONDAY, 23RD JUNE, 2014**

14వ శా.స. 1 వ సమావేశం, వాల్యూం-I నంబరు-4

**14TH L.A. I – SESSION, VOL-I NO.-4**

శక సంవత్సరం-1936, ఆషాఢ -2

**2-Ashada, 1936 – S.E.**


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా. వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(14వ శాసన సభ)
(మొదటి  సమావేశము : నాల్గవ  రోజు )

**సోమవారం, జూన్ 23, 2014**
**సభ ఉ.గం.09.00.లకు ప్రారంభమైనది**
**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00.) | ..... | 5 |
| 2. | సభాపతి ప్రకటనలు | ..... | 5 |
| 3. | గవర్నర్ గారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ | ..... | 5–42 |
| 4. | ఉపసభాపతి ఎన్నిక ప్రక్రియ (పేరు ప్రతిపాదన మరియు ఎన్నిక ప్రకటన) | ..... | 42–43 |
| 5. | అభినందన ప్రసంగాలు | ..... | 43–47 |
| 6. | ఉపసభాపతి ప్రసంగం | ..... | 47–51 |
| 7. | ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయో పరిమితి పెంపుపై శాసనము (ప్రవేశం, చర్చ మరియు సభ ఆమోదం) | ..... | 51–57 |
| 8. | గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ కొనసాగింపు | ..... | 57–87 |
| 9. | సభ వాయిదా (మ.గం.2.02 ని.) | ..... | 87 |

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## MONDAY, THE 23rd JUNE 2014

* * *

**(The House assembled at 9..00 A.M with Hon'ble Speaker was in the Chair.)**

* * *

**MR. SPEAKER: I would like to make three announcements to the House.**

### ANNOUNCEMENT-1

**I would like to acquaint the House that on 21st June, 2014 the Governor was pleased to address the Members of this House and a copy of the same has been laid on the Table of the House.**

### ANNOUNCEMENT - 2

**I am to announce to the House that the amendments to the Motion of Thanks to the Governor's Address will be received by the Secretary to the State Legislature upto 2.00 P.M on 23rd June, 2014.**

### ANNOUNCEMENT - 3

**I am to announce further to the House that a copy of the Decisions of the Business Advisory Committee is laid on the Table of the House.**

**Now, discussion on the Governor's Address. I request Sri D. Narendra Kumar to move the Motion.**

శ్రీ డి.నరేంద్ర కుమార్ ః అధ్యక్షా, గవర్నర్ గారికి ఈ క్రింది విధంగా అభినందన పత్రాన్ని సమర్పించగోరుతున్నాను.

**21.06.2014వ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసనసభను ఉద్దేశించి గవర్నర్ గారు దయతో చేసిన ప్రసంగానికి గాను, ఈ మొదటి సమావేశానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు ఆయన పట్ల కృతజ్ఞతాబద్ధులై ఉన్నారని నేను ప్రతిపాదిస్తున్నాను.**

MR. SPEAKER: Motion moved.

శ్రీ డి.నరేంద్ర కుమార్ : అధ్యక్షా, ఈ సభలో గతంలో ఎందరో మహానుభావులు పుచ్చలపల్లి సుందరయ్య గారు, గౌతు లచ్చన్న గారు, తరిమెల నాగిరెడ్డి గారి వంటి ఎంతో మంది మహానుభావులు కూర్చున్న సభ ఇది. అలాగే మా నాయకుడు తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగుజాతి గుండెల్లో చిరస్మరణీయుడు స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అడుగు పెట్టిన సభ ఇది. అలాగే రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయిన తర్వాత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొల శాసనసభ సమావేశాలు జరుగుతున్న సభ ఈ సభ అని తెలియజేస్తున్నాను. అటువంటి అత్యున్నతమైన ఈ సభలో తొలిసారి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రతిపాదించే అవకాశమిచ్చిన మా నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

అదే విధంగా మా నియోజకవర్గం ప్రజలు, మా తండ్రి గారు స్వర్గీయ వీరయ్య చౌదరి గారు సుదీర్ఘ కాలం గుంటూరు జిల్లాలో సంగం డెయిరీ ఛైర్మన్‌గా పని చేసి, రైతు సదస్సు ఏర్పాట్లలో వారు చనిపోయిన తర్వాత, వారి వారసులుగా రాజకీయాల్లోకి వచ్చిన నన్ను 1994 నుండి వరుస ఎన్నికల్లో గెలిపిస్తూ అటు అధికార పక్షంలో ఉన్నా ఇటు ప్రతిపక్షంలో ఉన్నా, ఈనాడు ఈ సభలో మాట్లాడే అవకాశాన్ని కల్పించిన మా నియోజకవర్గం ప్రజలకుశిరసు వంచి నమస్కారాలను తెలియజేస్తూ కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను.

ఈనాడు ఉన్న అధికారం, ఇవాళ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందంటే, చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యారంటే ఇది రాత్రికిరాత్రి వచ్చిన అధికారం కాదని తెలియజేస్తున్నాను. గతంలో 9 సంవత్సరాలు సుదీర్ఘ కాలం ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు గారు, గత 10 సంవత్సరాలుగా ప్రతిపక్ష నాయకుడిగా తనకున్న బాధ్యతలను స్వీకరించి, గత 10 సంవత్సరాల్లో ఈ రాష్ట్రంలో సుదీర్ఘంగా కొనసాగిన కాంగ్రెస్ పార్టీ యొక్క దోపిడీ పాలనకి, అరాచక, అక్రమ పాలనకి వ్యతిరేకంగా చేసిన పోరాటాల ఫలితమే ఈనాడు ఈ అధికారమని నేను తెలియజేస్తున్నాను. ఒకటి కాదు రెండు కాదు ఎన్నో పోరాటాలను ఈ రాష్ట్రంలో మేము చేశాము. ప్రజా వ్యతిరేక విధానాలు ఏవైతే ఉన్నాయో వాటికి

వ్యతిరేకంగా పోరాటం జరిగింది. ఎక్కడైతే ఎప్పుడైతే ప్రజా సంపద తోపిడీకి గురైందో ఆ రోజు మేము ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేశాము. ఎన్నో అంశాల మీద మేము ఈ సభలోనే పోరాటం చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. భూ కేటాయింపులు కావచ్చు, మైనింగ్ మాఫియా కావచ్చు, ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల అక్రమాలు కావచ్చు, ఈ అంశాలన్నింటి మీద ఒక్కొక్కటిగా మేము పోరాటం చేశాము. నిరంతరం పోరాటం మేము చేయడం జరిగింది. ప్రభుత్వం మీద వివిధ మార్గాల్లో మేము ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేశాము. అలాగే అసెంబ్లీలో ఆనాటి ప్రభుత్వం యొక్క ప్రజా వ్యతిరేక దోపిడీ విధానాల మీద, ఆనాడు ముఖ్యమంత్రిగా రాజశేఖరరెడ్డి గారు ఉన్నా, రోశయ్య గారు ఉన్నా, కిరణ్‌కుమార్‌రెడ్డి గారు ఉన్నా, ప్రజా సమస్యల మీద ప్రజా వ్యతిరేక విధానాల మీద మేము పోరాటం చేశామనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

ఆ రోజు బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా ప్రతిపక్ష నాయకుడిగా చంద్రబాబు నాయుడు గారు ప్రజా సంపద నిట్టనిలువునా దోపిడీ అవుతుంటే, ఆ నాడు మేము ఈ సభలో వివిధ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాము. ఈ రాష్ట్రంలో ఎన్ని రకాలుగా ఎన్ని మార్గాల్లో దోపిడీ జరుగుతుందో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి వాటిని సరిచేసుకోమని సూచనలిచ్చినా ఆనాడు పట్టించుకోని పరిస్థితి ఉందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

ఈ రాష్ట్రంలో ఆ రోజున ఎవరైనా సంతోషంగా ఉన్నారంటే ఎవరైతే అధికార పక్షంలో ఉన్నారో వాళ్లు, దోపిడీ వర్గానికి సంబంధించిన వాళ్లు తప్ప ఈ రాష్ట్రంలో ఇంకే వర్గానికి చెందిన వారు కూడా సంతోషంగా లేని పరిస్థితి ఉందని తెలియజేస్తున్నాను. ఆ రోజు రాష్ట్రం సమైక్యంగా ఉన్నప్పుడు ఆంధ్రరాష్ట్ర రాజధానిగా హైదరాబాద్ ఉన్నప్పుడు, హైదరాబాద్‌కి గత 10 సంవత్సరాల్లో ఆనాడు ఉన్న ప్రభుత్వ నిర్వాహకం వల్ల స్కామ్ క్యాపిటల్‌గా పేరొచ్చిన దురదృష్టకరమైన పరిస్థితిని గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే ఈరోజు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యారంటే తెలుగుదేశం పార్టీ మీద ఆయన నాయకత్వం మీద ఆయన సమర్థత మీద ప్రజలకు ఉన్న విశ్వాసం నమ్మకం వలన తిరిగి ఈ రాష్ట్రాన్ని ఆయన చేతిల్లో ప్రజలు పెట్టిన విషయాన్ని నేను గుర్తు చేస్తున్నాను.

గత 10 సంవత్సరాల్లో చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో మేము ఎన్నో పోరాటాలను చేశాము. ఎన్నో సమస్యలను ఈ సభలో ప్రస్తావించడం జరిగింది. వివిధ సమస్యల మీద ప్రభుత్వ స్పందన కరువైన నేపథ్యంలో ఈ సభలోనే బైటాయించి నిద్రించిన పరిస్థితులను నేను గుర్తు చేస్తున్నాను. రైతు సమస్యల్ని జాతీయ ఎజెండాగా మార్చిన పరిస్థితి ఉంది. 23 జిల్లాలో రైతు పోరుబాటు కార్యక్రమాన్ని చేపట్టి, ప్రభుత్వ యొక్క విధానం వల్ల రైతాంగం నష్టపోయిన అంశాలు ఏవైతే ఉన్నాయో ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చేందుకు రైతు పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఆనాడు రాష్ట్ర రైతాంగం ఎన్నడూ లేని విధంగా వరదల వల్ల తుఫానుల వల్ల నష్టపోతూ, కరువు వల్ల పంటలు లేని పరిస్థితి దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉండటం, క్రాప్ హాలిడేని కూడా ప్రకటించిన పరిస్థితులు మీకు తెలుసు. అటువంటి పరిస్థితుల్లో రైతు సమస్యల మీద ఈ సభలో ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తే ప్రభుత్వం స్పందించని పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు గారు రైతు సమస్యల మీద నిరవధిక దీక్షను చేపట్టిన విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే ఆ నాటి ప్రభుత్వం కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకునే విధంగా ముందుకు రావాల్సిన పరిస్థితుల్లో ప్రభుత్వం ముందుకు రాకపోగా ప్రభుత్వం తన యొక్క అధికారపరమైన అహంకారాన్ని ఆనాడు చూపించిన విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను. నిరవధిక దీక్ష చేస్తున్న ఆనాటి ప్రతిపక్ష నాయకుల మీద పోలీసు యంత్రాగాన్ని ఉపయోగించి దురహకారంతో ఏ విధంగా ప్రవర్తించిందో ఒక్కసారి గుర్తు చేయాల్సిన అవసరం ఉంది.

రాష్ట్ర ప్రయోజనాలకు, రైతాంగ  ప్రయోజనాలకు విఘాతం కలుగుతున్న సందర్భంలో ఎంతటి పోరాటానికైన మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు గానీ, తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులుగా మేమందరం కూడా వెనుతిరగలేదని తెలియజేస్తున్నాను. కృష్ణానది మీద అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టినప్పుడు, బాబ్లీ ప్రాంతంలో అక్రమ ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నారు, ఉత్తర తెలంగాణా ప్రాంతాలన్నీ కూడా  ఎడారిగా మారిపోతాయి, ప్రభుత్వ పరంగా వాటిని నియంత్రించే ప్రక్రియను చేపట్టండని ఈ సభలో పోరాడాం. ఇక్కడ మీరు అధికారంలో ఉన్నారు అక్కడ కూడా మీ ప్రభుత్వమే అధికారంలో ఉంది, కేంద్రంలో కూడా మీ ప్రభుత్వమే అధికారంలో ఉంది, ఎట్టి పరిస్థితుల్లో కృష్ణానది మీద అక్రమ ప్రాజెక్టుల నిర్మాణాన్ని నిలువరించకపోతే రాష్ట్రంలో ఉన్న రైతాంగం పరిస్థితి దిగిజారిపోతుంది, పంటలు పండించే ప్రాంతాలు ఎడార్లులు మారిపోతాయని ఆనాడు ఎన్నో రకాలుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందించని పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడుగారి నేతృత్వంలో ఆనాడు శాసనసభ్యులుగా మేమందరం బాబ్లీ పర్యటనకు వెళ్లడం జరిగింది. ఆనాడు మా దృక్పదం ఒక్కటే, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలి, కృష్ణా జలాల మీద రైతాంగం యొక్క హక్కులను కాపాడాలి, ఈ రాష్ట్రానికి ఉన్న హక్కులను కాపాడాలనే దృక్పదంతో మేము పర్యటనకు వెళితే, అక్కడున్న ప్రభుత్వం  వెఖరి.. ఎంత దురహకారంతో ప్రవర్తించారో, శాసనసభ్యులని కూడా చూడకుండా వారు ప్రవర్తించిన తీరు చాలా బాధాకరమని తెలియజేస్తున్నాను.

ఆ రోజు ఒక శాసన సభ్యుడిగా నేను కూడా ఆ బృందంలో ఉన్నాను.  అప్పుడున్న మహిళా శాసనసభ్యులని కూడా చూడకుండా వయస్సు పైబడిన శ్రీ అశోక్ గజపతిరాజు గారి వంటి వారని కూడా చూడకుండా, వారు ప్రవర్తించిన తీరు చాలా బాధాకరమని తెలియజేస్తున్నాను. ఈరోజు టి.ఆర్.ఎస్ పార్టీలో మంత్రిగా ఉన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి  గారు కూడా ఆనాటి ఉద్యమంలో పాల్గొన్నారు.   ఈ రోజు ఆ ప్రాంతంలో ఆయన వ్యవసాయశాఖ

మంత్రి అయితే అయి ఉండవచ్చు. ఆ రోజు ఈ రాష్ట్ర ప్రయోజనాలు, తెలంగాణా ప్రాంత ప్రయోజనాలను కాపాడటానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులుగా మేమందరు ఆ రోజు బాబ్లీ పర్యటనకు వెళ్లిన విషయాన్ని, ఆ ప్రభుత్వం యొక్క దమన వైఖరి ఏదైతే ఉందో ఆనాడు ఖండించాల్సిన ప్రభుత్వం, ఖండించకుండా మౌనం వహించడం మూలానే ఈ నాటికీ మనకి నష్టం కలిగిన విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నాను.

గత ప్రభుత్వం బాబ్లీ ప్రాజెక్టు విషయంలో వహించిన నిర్లక్ష్యం మూలంగా ఈనాడు మన రాష్ట్రం ఏ విధంగా ఇబ్బందులకు గురైందనే విషయాన్ని నేను ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ఆనాడు గత ప్రభుత్వ వైఖరిపైన ప్రతిపక్షమైన మా తెలుగు దేశం పార్టీ ఎన్నో రకాల కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. అదే విధంగా "మన కోసం" అనే కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించడం జరిగింది. "మన కోసం" కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఎవరైతే పేద ప్రజానీకం ఉన్నారో ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలు నివసించే వాడల్లో ఉండి ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ప్రత్యక్షంగా తెలుసుకోవడం జరిగింది. రాజకీయ చరిత్రలోనే శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఒక కొత్త అధ్యాయానికి తెరదీయడం జరిగింది. ఈ రాష్ట్ర ప్రజానీకానికి అండగా ఉండాలని, వారెదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో, రాష్ట్రంలో గత పది సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల, అక్రమాల వల్ల, అవగాహనరాహిత్యం వల్ల ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారని, అటువంటి ప్రజానీకానికి తోడ్పాటునందించాలని, ప్రజలకు మనోధృక్పథం కల్పించాలనే ఉద్దేశంతో ఆనాడు 65 సంవత్సరాల వయస్సులో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పాదయాత్రను అనంతపురం జిల్లా నుండి శ్రీకారం చుట్టారు. 2,800 కిలోమీటర్ల సుదీర్ఘమైన పాదయాత్రకు వారు పూనుకున్నారు. ఆ పాదయాత్రలో భాగంగా వారు గ్రామాల్లోని వివిధ వర్గాల పేద ప్రజానీకాన్ని కలిసి వారి ఇబ్బందులను తెలుసుకోవడం జరిగిందనే విషయాన్ని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే నేనూ అనంతపురం జిల్లాలో వారు ప్రారంభించిన "మన కోసం" పాదయాత్రలో కొద్దిరోజులు కలిసి నడవడం జరిగింది. ఆ సందర్భంగా గ్రామాల్లోని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజానీకం ఆనాటి ప్రభుత్వం పైన ఎంత కోపంగా ఉన్నారనే విషయాన్ని ఒకసారి గుర్తు చేయాల్సిన అవసరముంది.

అధ్యక్షా, సుదీర్ఘమైన పది సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో గ్రామీణ వ్యవస్థను చిన్నాభిన్నం చేయడం జరిగింది. అదే విధంగా రైతులను బికారులు చేసి ప్రజా జీవన వ్యవస్థే దెబ్బతినే విధంగా ఆనాటి గ్రామీణ పరిస్థితులున్నాయనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఆనాడు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు పెరిగినా ఎక్కడ కూడా గ్రామీణ ప్రాంతాల్లో మౌలికమైన సదుపాయాలు లేక తాగు నీటికి కూడా ఇబ్బంది పడుతున్న గ్రామాలను మేం చూడటం జరిగింది. పాదయాత్రలో భాగంగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఎంతోమంది

పేదవారిని కలవడం జరిగింది. చాలా మంది ప్రజాప్రతినిధులు కూడా రాజకీయ పార్టీలకతీతంగా వచ్చి శ్రీ చంద్రబాబు నాయుడు  గారి పాదయాత్రకు సంఘీభావం తెల్పడం జరిగింది.  బడుగు వర్గాల ప్రజలు, చేతివృత్తుల వారు, ఇతర ప్రాంతాలకు వలస కార్మికులుగా వెళ్లి పనిచేసే దుస్థితిని, ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కల్పించిందనే భావం ఆనాడు ఇతర పార్టీల ప్రజాప్రతినిధులకు మరియు ప్రజానీకానికి కల్గింది. ఆనాడు వారి భావాన్ని బాహాటంగా చెప్పడం జరిగింది. కష్టాల్లో ఉన్న ప్రజలకు మనోధైర్యాన్నివాలనే ఉద్దేశంతో, రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్‌ను ప్రజలకు కల్పిస్తామనే ధీమాతో పాదయాత్రను చేపట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, ఆనాడు నిస్సహాయంగా ఎవరైతే ప్రజలున్నారో వారి పక్షాన మేం పోరాటం చేయడం జరిగిందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఎవరైతే నిస్సహాయులు, ఎవరైతే సమస్యల పట్ల గొంతు విప్పలేని వాళ్లున్నారో అంటువంటి వారి కోసం తెలుగు దేశం పార్టీ ఆనాడు పోరాడింది. ఇదే అసెంబ్లీలో వారి యొక్క వాణిని, బాణిని వినిపించే విధంగా ప్రభుత్వం పైన వత్తిడి తీసుకువచ్చే విధంగా ఆనాడు ఈ నిండు సభలో పేద ప్రజానీకం కోసం పోరాటాలు చేసిన సందర్భాన్ని గుర్తు చేస్తున్నాను.  అభివృద్ధిని కాక్షించే  వారంతా ఈనాడు చంద్రబాబు నాయుడు గారి వెంట నడిచారు. వారి నాయకత్వాన్ని బలపర్చారు. ఈ రాష్ట్రానికి తిరిగి ముఖ్యమంత్రిగా ఆయన్ను ఎన్నుకోవడం జరిగిందనే విషయాన్ని నేను సభాముఖంగా గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, అధికారం వచ్చిందనేది మేం ఆనందించడానికి కాదు. మా పైన ఒక గురుతరమైన బాధ్యతను ప్రజలు ఈనాడు పెట్టారు.  రాష్ట్ర విభజనకు ముందు ఈ రాష్ట్రం కలిసివున్నప్పుడు మనకు ఎంతో వెసులుబాటుండేది. రాష్ట్ర విభజన జరిగిన ఈ పరిస్థితుల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీపైన ఉంచిన గురుతరమైన బాధ్యత విషయాన్ని గుర్తుచేస్తోంది. పదవి ఉన్నది అధికారాన్ని చెలాయించడానికో, అనుభవించడానికో కాదు, మన మీద బాధ్యతుంది, గురుతరమైన బాధ్యతను ఈనాడు ప్రజలు మనపైన ఉంచారు, మనమంతా సమిష్టిగా పనిచేద్దామని, ఏ ఆకాంక్షతో, ఏ ఆశలతో మన మీద ప్రజలు నమ్మకం ఉంచి ఎన్నుకున్నారో వారి ఆశలకు, ఆకాంక్షకు అనుగుణంగా మనం కలిసి పనిచేద్దాం, కలిసి నడుద్దామని శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు  లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో మాకు  ఉద్బోధించడం జరిగింది. అందరం ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరముంది. ఎందుకంటే ఈ రాష్ట్రానికి పది సంవత్సరాల్లో పట్టిన దుర్గతి, సుదీర్ఘ పది సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కాలంలో అవినీతి, అక్రమాల పరంపరవల్ల రాష్ట్రానికి కల్గిన నష్టం చాలా జరిగింది. ఒకవైపు ఆ నష్టం మరో వైపు రాష్ట్ర విభజన వల్ల కల్గిన నష్టం ఇవాళ మనల్ని పట్టి పీడిస్తున్న సమస్యలే. అందుకే ఇటువంటి సంక్లిష్ట పరిస్థితుల్లో సమర్థవంతమైన పరిపాలన కావాలనే కాంక్షతో, ఆ నాయకత్వం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఉందనే విషయాన్ని ప్రజలు గ్రహించడం జరిగింది. అందుకే ప్రజలు మాపై విశ్వాసముంచి అధికారాన్ని అప్పజెప్పిన విషయాన్ని కూడా నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే చంద్రబాబు నాయుడు గారి కష్టపడే తత్వం పట్ల గానీ, గతంలో

వారికున్న పరిపాలనానుభవంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తారనే ఉద్దేశంతోగానీ, ప్రజలు మాకు అధికారాన్ని అప్పజెప్పారు.

అధ్యక్షా, రాష్ట్ర విభజన అంశాన్ని ఒకసారి చూసినట్లైతే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అనాథనుచేసిన విషయాన్ని చూసినట్లైతే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఇవాళ నడిరోడ్డులోకి నెట్టేసిన విషయాన్ని నేను గుర్తు చేయదలిచాను. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు మనకున్న పరిస్థితులు, మనకున్న వెసులబాటు లేమిటి? ఆర్థికంగా ఎంతో ప్రగతిని ఆనాడు మనం సాధించాం. కేంద్రంలో ఉన్న యు.పి.ఎ. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం వల్ల, అవలంబించిన వైఖరి వల్ల రాష్ట్రం, ప్రజలు ఏ విధంగా నష్టపోయారనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఇవాళ రాష్ట్రం ఆర్థిక అవసరాల కోసం, ప్రభుత్వానికున్న అవసరాలను తీర్చుకోవడానికి గాను లోటు బడ్జెట్ ఏదైతే ఉందో, ఆ లోటు బడ్జెట్‌ను తెచ్చుకోవడానికి కేంద్ర ప్రభుత్వం మీద ఆధారపడే దుస్థితిని ఆనాటి యు.పి.ఎ. ప్రభుత్వం, ఆనాటి పాలకులు మనకు కల్పించారనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే అసంబద్ధమైన నిర్ణయాలు, ప్రజల భాగస్వామ్యం లేకపోవడం, రాజకీయపరమైన అవసరాల కోసం, అధికారమే పరమావధిగా, లక్ష్యంగా చేసుకుని తీసుకున్న రాష్ట్ర విభజన నిర్ణయం వల్ల ఈ రాష్ట్రం నష్టపోయిందనే విషయాన్ని నేను గుర్తుచేస్తున్నాను.

అధ్యక్షా, ప్రజలు విజ్ఞులు. ప్రజల నిర్ణయాన్ని మనం చూశాం. ఏ విధంగా తెలుగు దేశం పార్టీ పరంగా ఈ ప్రాంతంలో జరిగే నష్టం కావచ్చు, రాబోయే అవసరాలు కావచ్చు, అన్నింటిని దృష్టిలో ఉంచుకుని, ఏ విధంగా తెలుగు దేశం పార్టీ తరఫున మేం పోరాటం చేశామో ఆ విషయాన్ని విశ్వసించబట్టే ప్రజలు మాకు అధికారాన్ని అప్పజెప్పారనే విషయాన్ని కూడా నేను గుర్తుచేస్తున్నాను. గతంలో కూడా మేం ఒకసారి చెప్పడం జరిగింది. చంద్రబాబు నాయుడు గారు ఈ రాష్ట్ర విభజన అంశం ప్రస్తావనకు వచ్చినప్పుడు స్పష్టంగా చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధినేత, యు.పి.ఎ. చైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ గారిని హెచ్చరించడం జరిగింది. తెలుగు జాతితో ఆడుకుంటే మీకు పుట్టగతులుండవు, మీకు రాజకీయ భవిష్యత్ ఉండదనే విషయాన్ని ఆనాడు హెచ్చరించడం జరిగింది. ఇవాళ ఏం జరిగింది? రాష్ట్ర విభజనకు పాల్పడిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఒక సీటు గానీ, కనీసం డిపాజిట్ కూడా రానటువంటి పరిస్థితి, శాసనసభలో ప్రాతినిధ్యమే లేనటువంటి పరిస్థితి గురించి ఒకసారి గుర్తు చేస్తున్నాను. అదే విధంగా రాష్ట్రంలోనే కాదు దేశ వ్యాప్తంగా తెలుగువారు ఎక్కడైతే ఉన్నారో ఏక పక్షంగా, అహంకారపూరిత వైఖరితో, ఈ ప్రాంతానికి నష్టం జరిగే విధంగా ప్రవర్తించిన విధానం వల్ల, విభజన నిర్ణయం వల్ల , దేశంలో ఉన్న తెలుగు వారు కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేశారు. చివరికి కనీస ప్రతిపక్ష హోదా కూడా కేంద్రంలో రానటువంటి విషయాన్ని నేను ఈ సందర్భ ంగా గుర్తు చేస్తున్నాను. చాలా విచిత్రమైన పరిస్థితి ఎదురైంది. రాష్ట్ర విభజన ప్రక్రియ జరుగుతున్నంత కాలం మేమంతా కేంద్రంలో ఉన్న యు.పి.ఎ. ప్రభుత్వం వద్దకు, ప్రధాన మంత్రి వద్దకు, అదే విధంగా శ్రీమతి

సోనియా గాంధీ గారి ఇంటి వద్దకు వెళ్లి మన గోడు వినిపించడం, చేస్తున్న విభజన సహేతుకం కాదనే విషయాన్ని తెలియజెప్పినప్పటికీ మా గోడు వినిపించుకోకపోవడం, కనికరించని శ్రీమతి సోనియాగాంధీ గారు మొండి వైఖరితో ముందుకుపోవడం జరిగింది. ఏనాడు మన ప్రాంత ప్రయోజనాల గురించి మాట్లాడని శ్రీమతి సోనియా గాంధీ గారు అంతా అయిపోయిన తర్వాత ఇవాళ ఒక ఉత్తరం వ్రాస్తారు. ఆ విధంగా లేఖ వ్రాయడం కంటే దుర్మార్గం మరొకటి ఉండదనే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఆనాడు అసంబద్ధంగా చేసిన నిర్ణయాల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇవాళ పూర్తిగా నష్టపోయిన విషయాన్ని ఒకసారి అందరూ గుర్తుంచుకోవాలని నేను కోరుతున్నాను. అందరూ ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరముంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నూతనంగా ఏర్పడిన తరువాత రాష్ట్ర రాజధాని మనకెక్కడో తెలియనటువంటి పరిస్థితి ఏర్పడింది. ఆనాడు తెలంగాణ ప్రాంతంతో కూడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఏర్పడినప్పుడు, కర్నూలు నుండి హైదరాబాద్‌ను రాజధానిగా ఏర్పాటు చేసుకున్న నేపథ్యంలో ఆనాడు ఆరు సూత్రాల పథకంలో భాగంగా హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయాలని, ప్రత్యేక విలువనివ్వాలని, యూనివర్శిటీలు చేయాలనే నిర్ణయంలో భాగంగా, ఒప్పందంలో భాగంగా ఎన్నో సెంట్రల్ యూనివర్శిటీలు స్థాపించబడ్డాయి. రాష్ట్ర రాజధాని అభివృద్ధి కోసం నిధులు విరివిగా ఖర్చు చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. దాదాపు ఒకటి, రెండు కాదు రెండు వందలకు పైగా రిసెర్చ్ సెంటర్స్ కావచ్చు, ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ కావచ్చు, డి.ఆర్.డి.ఒ., డి.ఆర్.డి.ఎ., రకరకాలుగా ఇ.సి.ఐ.ఎల్., బి.డి.ఎల్., ఐ.డి.పి.ఎల్., వంటి ప్రతిష్టాత్మకమైన కేంద్ర ప్రభుత్వ సంస్థలు, రిసెర్స్ సంస్థలు, విద్యాలయాలు, ఏజెన్సీలు హైదరాబాద్ చుట్టుప్రక్కల వచ్చాయంటే అందుకు కారణం కేవలం ఉమ్మడి రాష్ట్ర రాజధాని కాబట్టే ఆనాడు ఆ సంస్థలను ఏర్పాటుచేశారనే విషయాన్ని ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరముందనే విషయాన్ని నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను.

హైదరాబాదులో సుమారు 200లకు పైబడిన వివిధ రకాల విద్యాసంస్థలు, రీసెర్చ్ సెంటర్స్ ఏర్పాటైనవి అంటే, హైదరాబాదు రాష్ట్ర రాజధాని కాబట్టి ఏర్పాటైయ్యాయన్న విషయాన్ని ఒక్కసారి గుర్తుంచుకోవల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. విభజన సందర్భంలో తీసుకున్న, సహేతుకంగా లేని అసంబద్ధమైన నిర్ణయాలవల్ల మన ప్రాంతానికి చెందిన ఈ ప్రాంత ప్రజానీకం నష్టపోయారన్న విషయాన్ని గుర్తుచేస్తున్నాను. ఉమ్మడి రాష్ట్రంలో వచ్చే ఆదాయంలో సుమారు 67శాతానికి పైగా హైదరాబాద్ నుండి వస్తోన్న పరిస్థితుల్లో ఆ ఆదాయాన్ని జనాభా ప్రాతిపతిగా పంచకుండా అప్పుల్ని జనాభా ప్రాతిపదికన పంచి రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే సుమారు 47వేలకోట్ల ఆదాయంలో చిల్లిగవ్వ కూడా మనకివ్వకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకున్న పరిస్థితి ఉంది. అప్పులు మిగిల్చి ఆదాయాన్ని తెలంగాణ ప్రాంతానికి తీసుకెళ్లారు. మన నియోజకవర్గాల్లో విద్యుత్ కోతలు చూస్తున్నాం. విద్యుత్ సమస్యల్ని ఎదుర్కొంటున్నాం, వీటన్నింటికి కారణం రాష్ట్ర విభజన నేపథ్యంలో మన ప్రాంతంలో ఉత్పత్తి అయిన విద్యుత్‌ను మనం వాడుకోలేని పరిస్థితిని ఆనాటి ప్రభుత్వాలు కల్పించాయి. అప్పులు

అన్నీ కూడా జనాభా ప్రాతిపతికన పంచారు. విద్యుత్ వినియోగానికి వచ్చే సరికి జనాభా ప్రాతిపదికన కాకుండా విద్యుత్ వినిమయ పద్ధతిలో చేయడం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నష్టపోయిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఆనాటి ప్రభుత్వాలు మన ప్రాంతంలో 8 నుండి 12 గంటల వరకు విద్యుత్ కోతలు విధిస్తూ, రాష్ట్ర రాజధానిలో మాత్రం నిరంతర విద్యుత్‌ను సరఫరా చేసిందని సంగతి ఆరోజు మనం చూసాం. మన ప్రాంత అవసరాలను దృష్టిలో ఉంచుకొని కేటాయింపులు చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపించి మనదగ్గర ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో కూడా వాటా ఇచ్చేవిధంగా నిర్ణయం తీసుకుంది. మన విద్యుత్‌ను మనం వినియోగించుకోలేని దురవ్యవస్థలో మనం ఉన్నామంటే అందుకు కేంద్రప్రభుత్వ వైఖరే నని నేను మనవి చేస్తున్నాను. మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఇప్పటికే ఉన్నటువంటి పిపిఏలను రద్దుచేసుకునేదిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించే విధంగా, గతంలో ఉన్న ఒప్పందాలను కొనసాగించే ప్రక్రియలో ముందుకు వెళుతున్న నేపథ్యంలో మనందరం కూడా వారికి అండగా నిలబడాలని కోరుకుంటున్నాను.

అధ్యక్షా, లాభం పొందిన ప్రాంతం, మనకంటే ఎక్కువగా ఆదాయం, వనరులు పొందిన తెలంగాణ ప్రాంతం వారు ఏం మాట్లాడుతున్నారంటే మీ కార్యాలయాలకు విద్యుత్ తీసివేస్తాం, మీ అసెంబ్లీకి విద్యుత్ తీసివేస్తాం అంటున్న వారి బెదిరింపు ధోరణులు సరైనవి కావు అనిచెప్పి నేను తెలియజేస్తున్నాను. మనదగ్గర మిగులు విద్యుత్ ఉంటే తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం లేదని మన సభా నాయకులు స్పష్టంగా చెబుతుంటే ఈ రోజు వారు విద్వేషాలు రెచ్చగొట్టేవిధంగా మాట్లాడడం వారికి సబబు కాదని ఈ సభద్వారా వారికి తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే నిన్నటి వరకు మనందరం కలిసి ఉన్నాం, తెలుగు జాతి ఒక్కటే మనందరం పరస్పరం అభివృద్ధిపై పోటీపడాలి తప్ప, విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మాట్లాటడం తగదని మనవి చేసుకుంటున్నాను. పోలవరంను జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. ఆనాటి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు కింద ఉన్న ముంపు గ్రామాలకు సంబంధించిన ఆర్డినెన్స్‌ను తీసుకు రాకుండా తాత్సారం చేసిన సంఘటనను మనం చూశాం. అటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజానీకం తెలుగుదేశం పార్టీకి అత్యధిక శాసనసభాస్థానాలిచ్చిన తరువాత, అధికారంలో కూర్చోవటం కంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యంగా భావించి, ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించక మునుపే ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి, ప్రధానమంత్రిని కలిసి పోలవరం ముంపు గ్రామాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపితే తప్ప పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కొనసాగించే అవకాశం లేదు, జూన్ 2వతేదీనుండి రాష్ట్రం విడిపోతుంది కాబట్టి పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఆర్డినెన్స్‌ను ఇవ్వాల్సిందిగా కోరి ఆచరణలోకి తీసుకువచ్చిన ఘనత శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. )

అందుకు సహకరించిన ప్రధానమంత్రి గారికి కూడా నేను హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. కేంద్ర ప్రభుత్వం పోలవరం ముంపు గ్రామాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలపగా, అందుకు తెలంగాణ ప్రభుత్వ శాసనసభలో తీర్మానం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ కె.చంద్రశేఖరరావు గారిని ఒకటే అడుగుతున్నాను, ఆయన మొదటినుండి 1956వ సంవత్సరానికి ముందున్న తెలంగాణ కావాలని అని అడిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఆ మేరకు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఒక తీర్మానం కూడా చేశారు, ఆ విషయాన్ని కూడా మీకు గుర్తుచేస్తున్నాను. మరో అంశాన్ని కూడా వారి దృష్టికి తీసుకు వెళుతున్నాను. ఖమ్మం జిల్లాలో ఉన్న భద్రాచలం రెవెన్యూడివిజన్ గతంలో తూర్పుగోదావరి జిల్లాలో భాగంగా ఉండేది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమైక్యాంధ్రప్రదేశ్‌గా ఏర్పాటైన తరువాత ప్రజావసరాల మేరకు ఆనాటి ప్రభుత్వం జీవో నెం.83,84 ద్వారా ఒక ఆర్డర్‌ను విడుదల చేశారు. దానిలో భాగంగా The Government directed that the Bhadrachalam Revenue Division of East Godavari District be transferred with effect from the afternoon of 30.11.1959 to Khammam District in view of public convenience and geographical continuity of territory.

అధ్యక్షా, గతంలో మనతో ఉన్న ప్రాంతాలు ఆనాడున్న ప్రజల సౌకర్యార్థం ఈ రాష్ట్రం సమైక్యరాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ ప్రాంతాన్ని ఖమ్మం జిల్లాలో కలిపిన విషయాన్ని ఒకసారి గుర్తుచేస్తున్నాను. అటువంటి పరిస్థితుల్లో ఈ రోజున లేనటువంటి అంశాన్ని తీసుకొచ్చి రాద్ధాంత చేస్తున్నారు. విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా చేస్తున్నారు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇది సరైంది కాదని కూడా తెలియజేస్తున్నాను. ఈ రోజున్న పోలవరం ముంపు గ్రామాల ప్రజలు ఎవరోకాదు. వారందరు కూడా సోదరసోదరీమణులేనని సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను. వారి పునరావాసం, వారి అభివృద్ధే మా ధ్యేయం అని తెలయజేస్తున్నాను. ఖచ్చితంగా వారందరిని జన జీవన స్రవంతిలో కొనసాగించే విధంగా గుండెల్లో ఉంచుకొని చూసుకుంటాం. మీరెవరైనా అనవసరంగా ఆవేదన చెందాల్సిన అవసరంలేదని ఈ సందర్భంగా మనవిచేసుకుంటున్నాను. అధ్యక్షా, ఈ విభజనకు సంబంధించి కొన్ని ఇబ్బందుల్ని మనం ఎదుర్కొంటున్నాం. ఈ రాష్ట్రంలో 9 మరియు 10వ షెడ్యూల్‌కు సంబంధించిన కార్పోరేషన్స్ ఏవైతే ఉన్నాయో ఆ కార్పోరేషన్స్‌కు సంబంధించిన విలువైన ఆస్తులన్నీ కూడా హైదరాబాద్‌లోనే కేంద్రీకృతమై ఉన్నాయి. అటువంటి పరిస్థితుల్లో ఈ కార్పోరేషన్స్‌కు సంబంధించిన ఆస్తుల విలువల్ని మధింపు చేసి, విలువ కట్టి ఎందుకు రెండు రాష్ట్రాలకు పంచలేదని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఆ కార్పోరేషన్స్ అన్నీ కూడా సమైక్యాంధ్రప్రదేశ్‌లోనే అభివృద్ధి చెందాయని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే 1956వ సంవత్సరానికి మునుపు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితులు చాలా మందికి తెలుసు. అటువంటి పరిస్థితుల్లో సమైక్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటైన కార్పోరేషన్స్ గానీ, రాష్ట్ర రాజధానిలో ఉన్న ఆస్తుల మధింపు ప్రక్రియ సహేతుకంగా లేదు, ముఖ్యంగా వందల,

వేల కోట్లు రూపాయలు విలువ చేసే ఏపీయస్ఆర్టిసీ డిపోలు హైదరాబాద్‌లోనే ఉన్నాయి. అటువంటి ఆర్టీసీ విభజన ప్రక్రియలో అప్పులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికీ, ఆస్తులు తెలంగాణ ప్రాంతానికి వెళ్లే పరిస్థితి ఉంది. అదే విధంగా ఏపీఐఐసీ గానీ మరే ఇతర సంస్థల్ని తీసుకున్నా సరే వీటికి సంబంధించిన మార్గదర్శకాల్లో ఉన్న లోపాల కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నష్టపోతుంది. కాబట్టి వీటన్నింటిని పునఃపరిశీలన చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి ఈ ప్రాంతానికి న్యాయం జరిగే విధంగా చేయాల్సిందిగా కోరుతున్నాను.

ఇవాళ ఆర్థికపరమైన అంశాల్లో మనమెంత మాట్లాడుకున్నా, హైదరాబాదు నుండి వచ్చే రాబడిని మనం కోలోతున్నామనే విషయం మనకందరికీ తెలుసు. గతంలో శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విజన్ "2020" డాక్యుమెంటును తీసుకొచ్చారు. ఆరోజు ఈ రాష్ట్రానికి రాబోయే రోజుల్లో లక్ష కోట్లకు పైగా ఆదాయం మనకు వస్తుందని, బడ్జెట్లు ఉంటాయని చెబితే ఎగతాళి చేశారు. ఇవాళ ఉమ్మడి రాష్ట్రంలో మన రాష్ట్ర రాజధానిగా బడ్జెట్ రూ.1,80,000 కోట్లకు చేరిన విషయాన్ని మీకు గుర్తుచేస్తున్నాను అధ్యక్షా. ఇవాళ రాష్ట్ర విభజన వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నష్టపోయే పరిస్థితి, ఆదాయం లేని పరిస్థితి వచ్చింది. ఇటువంటి పరిస్థితిలో మనమంతటా మనం నిలదొక్కుకొనేంతవరకు కేంద్రప్రభుత్వం ముందుకు వచ్చి ఆదుకోవలసిన అవసరం ఉంది. కేంద్రప్రభుత్వం ఉదారంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సహకారాన్ని అందించవలసిన అవసరం ఉందనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను.

ఇంకొక అంశం ఏమంటే రాష్ట్ర విభజన వల్ల నష్టపోయేది రైతాంగం. కృష్ణా డెల్టా, నాగార్జునసాగర్ మరియు ఇతర ప్రాంతాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతాంగం రాష్ట్ర విభజన వల్ల నష్టపోతుందన్న విషయాన్ని ఎలుగెత్తి మరీ మాట్లాడాం. దానికేం చెప్పారంటే, మీకెటువంటి ఇబ్బంది ఉండదు, బోర్డులును మేం ఏర్పాటు చేస్తాం, మా పర్యవేక్షణలో ఉంటుంది, ఎట్టి పర్థితిలో మీకు ఇబ్బంది రాకుండా చేస్తామని ఆనాడు కేంద్రప్రభుత్వం మాయమాటలు చెప్పటం జరిగింది అధ్యక్షా. ఈ రాష్ట్రంలో ఒకవైపు వర్షాలు రాని పరిస్థితి, ఇవాళ చివరకు గుక్కెడు తాగునీటికి కూడా రాష్ట్రస్థాయిలో ఉన్న కమిటి అప్రూవల్ చేసినా సరే, 10 టి.ఎం.సి.లు తాగునీటికోసం విడుదలచేయమని తీర్మానం చేసినా కూడా అది అమలుకాని పరిస్థితి అని ఒకసారి గుర్తు చేస్తున్నాను. తాగునీటి విషయంలో, సాగునీటి విషయంలో రాబోయే రోజుల్లో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసిన పరిస్థతులు ఉన్నాయని తెలియజేస్తున్నాను.

ఇటువంటి సందర్భంలో గవర్నరిగారి ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అగ్రికల్చర్, ఇరిగేషన్, ఇండస్ట్రీ మరియు ఇతర ఆర్థికపరమైన అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని వివిధ అంశాల మీద వైట్‌పేపర్స్‌ను రిలీజ్ చేయాలనే ప్రభుత్వ ఆలోచనను కచ్చితంగా మనం స్వాగతించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. బాధ్యత కలిగిన మన శాసన సభ్యులే కాదు, రాష్ట్రం విడిపోయిన తర్వాత ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజానీకం, ప్రతీ ఒక్కరు కూడా

చర్చించవలసిన అవసరం ఉంది. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఈ రాష్ట్రం పరిస్థితి, ఆయా రంగాల స్థితిగతులు, ప్రభుత్వ విధానాలు అసంబద్ధమైనవా, అసగ్రమైన విధానాలు, అనాలోచనా నిర్ణయాలవలన దోపిడీ పాలన వలన రాష్ట్ర ఏవిధంగా నష్టపోయింది, రాష్ట్ర ఆదాయాలకు ఏవిధంగా గండిపడ్డాయి, మనమెక్కడ నిలబడ్డాం అనే విషయాలను మనం చర్చించుకోవలసిన అవసరం ఉంది. ఇవాళ నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న మనం రేపు అడుగులు ముందుకు వేయాలంటే ఏ దిశగా మన అడుగులు పడాలనే విధంగా, ప్రజలకు అవగాహన కల్పించే ప్రక్రియలో ఈ వైట్‌పేపర్స్‌ను తీసుకురావడం చాలా అవసరమని నేను భావిస్తున్నాను. ఎందుకంటే ప్రజానీకం కూడా ఆలోచన చేయాలి. రాష్ట్ర విభజన తర్వాత ఈ రాష్ట్రం పెను సవాళ్లను, ఇబ్బందులను ఎదుర్కొంటోంది. వీటన్నింటినీ అధిగమించాలంటే, రాష్ట్రం అభివృద్ధిపథం వైపు నడవాలంటే ప్రజల భాగస్వామ్యం, సహకారం అవసరం. ఇక్కడున్న సభ్యులతోపాటు, ఇక్కడున్న సభ్యులేకాకుండా ఎవరైతే మేధావి వర్గం ఉన్నారో, వారియొక్క సూచనలు, సలహాలు మన ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి అవసరమనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అందుకనే ఈ వైట్ పేపర్స్‌ను వివిధ రంగాల మీద తీసుకురావలసిన అవసరం ఉందని, దీన్ని కచ్చితంగా ప్రభుత్వం ప్రజల ముందుకు తీసుకొచ్చి, విస్తృతమైన చర్చలు జరిపి, ప్రజల అభిప్రాయాలను క్రోడీకరించి, ఈ రాష్ట్ర నవనిర్మాణానికి ముందుకు కదలాలి. మనం ముందుకు వేయాలని అనుకొంటున్న అడుగులు ఇవాళో, రేపో కాదు అధ్యక్షా, రాబోయే వందల సంవత్సరాల కాలంలో మన భావి తరాల వారసులు ఎవరైతో ఉంటారో, వాళ్లకి అందించాల్సిన ఫలాలకి మనం ముందుకు వెళ్లవలవసిన అవసరం ఉంది. ఈరోజు పునాదులు వెయ్యాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందనే విషయాన్ని నేను సభాముఖంగా ప్రతీ ఒక్కరికి గుర్తు చేస్తున్నాను.

గవర్నరుగారి ప్రసంగంలో ముఖ్యంగా పరిపాలనాపరమైన వ్యవస్థ ఏవిధంగా ఉందనే అంశాన్ని మన దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా అవినీతి అనేది మన ప్రజాస్వామ్య వ్యవస్థను, ప్రభుత్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని మనం ఒకసారి గుర్తుచేసుకోవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఒక మెరుగైన, పారదర్శకమైన పరిపాలనను అందించవలసిన అవసరం ఉంది. ప్రజలయొక్క ఆలోచన, ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలను అందించాల్సిన అవసరం గవర్నరుగారు తమ ప్రసంగంలో స్పష్టం చేసిన విషయాన్ని మీకు ఒకసారి గుర్తు చేస్తున్నాను. మంచి పరిపాలన చేయటానికి, అభివృద్ధి సాధించటానికి ప్రజలు మమ్మల్ని ఎన్నుకోవడం జరిగింది. ప్రజలకు కావలసిన విషయాలన్నింటిని దృష్టిలో పెట్టుకుని, సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలకు అందించి, ఈ రాష్ట్రానికి కావలసిన ఒక దిశా నిర్దేశం చేయటానికి ప్రభుత్వానికి అధికారాలు ఇస్తారు. అటువంటి పరిస్థితిలో ఒకసారి మనం ఆలోచిస్తే గత పది సంవత్సరాల్లో ప్రభుత్వ వ్యవస్థలు, ప్రభుత్వ యంత్రాంగానికి సంబంధించిన వివిధ ఏజెన్సీలు నిర్వీర్యమైన విషయాన్ని ఒక్కసారి గుర్తు చేస్తున్నాను.

ప్రజాస్వామ్యం అంటే ప్రజల కోసం, ప్రజల కొరకు, ప్రజల చేత ఎన్నుకోబడేది ప్రజా స్వామ్యం అని మనం చెబుతాం. అటువంటి ప్రజాస్వామ్య ప్రభుత్వాల్లో ప్రజలకు చోటు లేని పరి స్థితిని మనం చూస్తున్నాం. ప్రజలకు చోటులేని పరిస్థితి ప్రజాస్వామ్యం అంటే అధికారంలో ఉన్న పెద్దలు, వారికోసం, వారిచుట్టూ ఉన్నవారి కోసం, వారి బంధువుల కోసం, హితుల కోసం, ప్రభుత్వ ధనాన్ని, ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించే పరిస్థితిని మనం చూశామనే విష యాన్ని నేను గుర్తు చేస్తున్నాను. పాలకులు అంటే ప్రజా ధనానికి ట్రస్టీలుగా వ్యవహ రించవలసిన వాళ్లు, ప్రజా ధనాన్ని కాపాడవలసిన వాళ్లు, మనం ఖర్చు పెట్టే ప్రతీ రూపాయి ప్రజా సంక్షేమానికి ఏవిధంగా ఉపయోగపడుతుంది, రాష్ట్ర అభివృద్ధికి ఏవిధంగా ఉపయోగపడు తుంది, రాష్ట్ర ప్రగతికి ఏవిధంగా ఉపయోగపడుతుంది అనే ఆలోచన చేయాల్సిన బాధ్యత రాష్ట్ర పాలకుల మీద ఉండాలి.

మనం చూశాం, ప్రభుత్వ పథకాల ముసుగులో ప్రజా ధనం దోపిడి అయ్యింది అనే విష యాన్ని గుర్తు చేస్తున్నాను. నేను కోరేది ఒక్కటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి. ప్రభుత్వాల యొక్క విధానాలు ప్రజలకు మేలు కలిగేలా, రాష్ట్రానికి శ్రేయస్సు కలిగించే విధంగా, రాష్ట్ర సంపదను పెంచే విధంగా ఉండి, ఆ సంపద ప్రజానీకానికి చెందేవిధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండాలి. అటువంటి పరిస్థితిలో నేను గుర్తు చేస్తు న్నాను. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల, రాష్ట్రంలో వివిధ పథకాల్లో చేప ట్టిన అస్తవ్యస్త విధానాల వల్ల, రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలిందని, దోపిడీ జరిగిందనే విషయాన్ని ఒక్కసారి నేను గుర్తు చేస్తున్నాను. గత ఇరవై సంవత్సరాలుగా ఈ శాసనసభలో సభ్యునిగా ఉన్నాను. అధికారపక్షంలో పది సంవత్సరాలు, ప్రతిపక్షంలో పది సంవత్సరాలు ఉన్నాను. ప్రభుత్వ పాలన, కార్యకలాపాల పట్ల అవగాహన ఉన్న సభ్యునిగా కొన్ని అంశాలను ఖచ్చితంగా ఈ సభ ముందు చెప్పాల్సిన అవసరం, ప్రభుత్వం దృష్టికి తీసుకురావల్సిన అవసరం ఉంది. అటువంటి లోపభూయిష్టమైన విధానాల్ని సరిచేయాల్సిన అవసరం ఈ రాష్ట్రంలో ఎంతైనా ఉందనే విషయాన్ని కచ్చితంగా చెప్పగలను. ఇవాళ జలయజ్ఞాన్ని ఒకసారి తీసుకుందాం. జలయజ్ఞం అనేది రైతుల ప్రయోజనాల కోసం, రైతాంగ అవసరాలను తీర్చడం కోసం, రాష్ట్ర సాగునీటి విస్తీర్ణం పెంచడానికి, రైతుల ప్రయోజనాలు కాపాడేవిధంగా ప్రభుత్వ విధానాలు ఉండాలి గాని, రైతుల ప్రయోజనాలకంటే స్వప్రయోజనాలకే పెద్దపీట వేసేవిధంగా ఈ ప్రభుత్వ విధానాలు ఉండటం చాలా బాధాకరం అని నేను తెలియజేస్తున్నాను. 2004-09 సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రిగా ఉన్న స్వర్గీయ డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు జలయజ్ఞం కార్యక్ర మంలో, మీరు తీసుకున్న విధానం సరైంది కాదు అని ఆనాడే మేం సభలో చెప్పాము. ప్రాధా న్యతా క్రమంలో ప్రాజెక్టులు తీసుకోండి. మనకున్న బడ్జెట్‌లోంచి కొన్ని ప్రాజెక్టులను ప్రాధాన్య తావారీగా తీసుకుని, వాటిని పూర్తిచేయండి అంటే ఐదు సంవత్సరాల్లో 48 ప్రాజెక్టులు అప్పుడు రూ.56,000 కోట్లు అనుకుంటే పది సంవత్సరాల కాలంలో అది రూ.1,75,000 కోట్లకు చేరింది. ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వని పరిస్థితి ఉందనే విషయాన్ని చెప్పకతప్పదు.

ఎందుకంటే, ఆరోజు మేము ఒక బాధ్యత గలిగిన ప్రతిపక్షంగా, మా నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఒకమాట చెప్పిన విషయాన్ని మీకు గుర్తుచేస్తున్నాను. ఆనాడు ఒక ప్రతిపక్షంగా మేము చెప్పాం 'రాజశేఖర రెడ్డిగారూ మీరు చేస్తున్న విధానం కరెక్టు కాదు. మీరు కొన్ని ప్రాజెక్టులు పూర్తి చేయండి. మీరు ఆ విధంగా చేస్తే ఈ రాష్ట్రానికి ప్రయోజనం కలుగుతుంది' అని. 'కాదు, మేం చేస్తాం. 5 సంవత్సరాల్లో మీకు పూర్తిచేసి చూపెడతాం' అని చెప్పారు. ఆరోజు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఈ సభలో ఒక మాట చెప్పారు. 5 సంవత్సరాల కాలంలో మీరు గనుక ఈ ప్రాజెక్టులను పూర్తిచేసి చూపించినట్లైతే, రాష్ట్రంలో మీరు చెప్పినట్లుగా కోటి ఎకరాలకు నీళ్ళు ఇస్తే, ఖచ్చితంగా ఇదే శాసనసభలో నేను మీకు ముఖ్యమంత్రిగా సన్మానం చేస్తామన్నారు. ఒక ప్రతిపక్ష పార్టీగా మాకున్న బాధ్యతను నిర్వర్తించేందుకే మేము ప్రభుత్వానికి ఆనాడు సూచనలు చేసే ప్రయత్నం చేశాం. కానీ అనాటి ప్రభుత్వం పట్టించుకునున్న పరిస్థితి లేదని తెలియజేస్తున్నా. పెద్ద, పెద్ద కాంట్రాక్టర్లు, వేలకోట్ల రూపాయలకు వర్క్‌లు తీసుకుని వాటిని చిన్న, చిన్న కాంట్రాక్టర్లకు పర్సెంటేజ్‌లకు అప్పజెప్పి, వాళ్ళు సొమ్ము చేసుకుంటూ ఉన్నారు. ఇవాళ మనం లక్షల కోట్లు ఖర్చుపెట్టినా సరే, ఈ రాష్ట్రంలోకి వచ్చిన ఇరిగేషన్ ప్రాజెక్టులకు నీరు అందించలేని పరిస్థితి వచ్చింది. మనం ఖర్చుపెట్టిన వేలకోట్ల రూపాయలు నిరర్థక ఆస్తులుగా మిగిలిపోయే పరిస్థితి, మొండిగోడలుగా మిగిలిపోయే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందనే విషయాన్ని చెప్పక తప్పదని నేను మీకు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఈనాడు మనం ఆలోచన చేయాల్సిన పరిస్థితి. ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఆనాటి ప్రాజెక్టుల విషయమై మనం ఈనాడు సమీక్ష చేయాల్సిన పరిస్థితి ఉంది. ఆనాడే మేము ఆ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాము. మీరు ఒక్క ప్రాధాన్యతా విధానమే కాదు, ఒక స్పష్టమైన రాష్ట్ర ప్రభుత్వ జల విధానాన్ని ప్రకటించండి అని మేము డిమాండ్ చేశాము. ఎందుకంటే, మీరు ఆరోజు ఎన్నో ప్రాజెక్టులు తీసుకున్నారు. రకరకాల ప్రాజెక్టులను తీసుకుంటున్న నేపథ్యంలో, మీకు ఒక స్పష్టమైన విధానం అవసరం. కాబట్టి, ఆనాడు ఆనాటి ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేశాము... మీరు ఒక జల విధానాన్ని, స్పష్టమైన వాటర్ పాలసీని తీసుకురావాలని కోరాము. కానీ, మా మాటలను పెడచెవిన పెట్టిన విషయాన్ని మీకు ఈరోజు గుర్తుచేస్తున్నాను. అదేవిధంగా ఈరోజు ఈ ప్రభుత్వాన్ని, ఈ ముఖ్యమంత్రిగారిని కోరుతూ ఉన్నాను, ఖచ్చితంగా ఈరోజు ఈరాష్ట్రంలో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులను సమీక్షించాల్సిన అవసరముంది. ప్రాధాన్యతా క్రమంలో ఆర్థికపరమైన వెసులుబాటును మనం ఎంతవరకు పూర్తి చేయగలమో, వాటిని పూర్తిచేసి రాష్ట్రంలోని రైతాంగానికి నీరందించాల్సిన అవసరాన్ని నేను గుర్తుచేస్తున్నాను.

అధ్యక్షా, మరొక ప్రధానమైన అంశం 'కృష్ణాజలాల పంపిణీ'. ఆనాడు ప్రభుత్వం ఎన్నో అఖిలపక్ష సమావేశాలు పెట్టినప్పుడు, మీరు కూడా గతంలో నీటిపారుదలశాఖామంత్రిగా పనిచేసిన అనుభవంతో, రాష్ట్రవ్యాప్తంగా నీటిపారుదల ప్రాజెక్టుల మీద ఉన్న అవగాహనతో

మీరుకూడా అఖిలపక్ష సమావేశానికి హాజరైన విషయం గుర్తుచేస్తున్నాను. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఎదుట కృష్ణాజలాల పంపిణీకి సంబంధించి మన వాదనలను సమర్థవంతంగా వినిపించలేకపోతున్నాం. మన ఇంట్లో లాయర్‌ను పెట్టుకోవడం కాదు. ఈ రాష్ట్రానికి అడ్వకేట్ జనరల్‌గా పనికిరాని ఒక వ్యక్తిని తీసుకువెళ్ళి, కృష్ణా జలాల మీద వాదనకు పెడితే, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతారన్న నమ్మకం లేదు. మంచి లాయర్లని పెట్టండి, సమర్థవంతమైన వాదనలను వినిపించండి, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి మహాప్రభో అని ఆరోజున్న ముఖ్యమంత్రిగారిని కోరాం. ఏమయింది? ఈరోజు బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ వచ్చిన తరువాత మన రాష్ట్ర ప్రయోజనాలు, తెలంగాణ మాత్రమే కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను, మన రైతాంగం ప్రయోజనాలను ఆనాటి ముఖ్యమంత్రిగారు గానీ, పాలకులు గానీ పణంగా పెట్టారని గుర్తుచేస్తున్నాను. నేడు కృష్ణాజలాలకు సంబంధించి, మనకు రావాల్సిన వాటాకంటే, ఎగువ రాష్ట్రాలు ఎక్కువ వాటాను తెచ్చుకోవడంతో, మనకు రావాల్సిన నీటిని మనం కోల్పోయామన్న వాస్తవాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరముందని ని గుర్తుచేస్తున్నాను. మిగులు జలాలమీద ప్రాజక్టులను ఆనాటి ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణ ప్రాంతంలోని కల్వకుర్తి కావచ్చు, నెట్టెంపాడు కావచ్చు, ప్రకాశం జిల్లాలో ఉన్న వెలిగొండ కావచ్చు, గాలేరు నగరి, హంద్రీనీవా కావచ్చు. ఇటువంటి మిగులు జలాల ప్రాజెక్టుల విషయాన్ని తీసుకుంటే, ఆనాటి ప్రభుత్వం చేసిన నిర్ణయం ఎంత దుర్మార్గమంటే... మిగులు జలాలమీద మేము హక్కు కోరమని చెప్పి బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ముందు చెప్పడం మూలానే... మన రైతాంగం మీద అదొక మరణశాసనమైన విషయాన్ని ఒకసారి గుర్తు చేస్తున్నాను. మరి మీరు మిగులు జలాలమీద హక్కును కోరని పరిస్థితుల్లో, వేల కోట్లరూపాయలు ఆయా ప్రాజెక్టులపై ఎందుకు ఖర్చుపెట్టారు? ఆనాడు బచావత్ ట్రిబ్యునల్ ద్వారా మిగులు జలాలపైన మనకున్న హక్కులేవైతే ఉన్నాయో, వాటిని మనకిచ్చినప్పుడు, వాటి ఆధారంగా మనం ప్రాజెక్టులు చేపట్టినప్పుడు, వాటికి మనం నీటి కేటాయింపులు తెచ్చుకునేవిధంగా మనం వాదనలు వినిపించాల్సిన అవసరం ఉందా? లేదా? అని నేను ప్రశ్నిస్తున్నాను. అసలు మిగులు జలాలమీద హక్కు మేము కోరమని రాసిచ్చే అధికారం ఈ రాష్ట్రంలో ఉన్న పెద్దలకు ఎవరిచ్చారు? ఇవాళ నష్టపోయింది రైతాంగం. నష్టపోతూవుంది రైతాంగం. వేలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన ప్రజాధనం ఇవాళ ఎందుకు ఉపయోగపడని పరిస్థితి నేను మీకు గుర్తుచేస్తున్నాను అధ్యక్షా. నేను ప్రభుత్వాన్ని కోరేదొక్కటే. నేను ముఖ్యమంత్రి గారిని కోరేదొక్కటే. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ముందు ఇంకా కోరాల్సిన వెసులుబాటు ఎంతవరకు ఉందో ఆలోచించాల్సిన అవసరముంది. తెలంగాణ రాష్ట్రం వారియొక్క విధానాలు వినిపించే నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా, సమర్థవంతమైన లాయర్లను పెట్టి, ప్రజల ప్రయోజనాలు కాపాడే దిశలో ఖచ్చితంగా మనం పనిచేయాల్సిన అవసరముంది. రాష్ట్ర ప్రయోజనాల్ని ఏ మేరకు మనం కాపాడగలుగుతామో, దానికోసం మనం పోరాడాల్సిన అవసరముంది. మీరు చేసే ఆపోరాటానికి, ప్రతి ఒక్కరం కూడా, ఈ సభలో ఉన్న సభ్యులుగా, ఈ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన వ్యక్తులుగా, మనకున్న రైతాంగం

ప్రయోజనాలను కాపాడాల్సిన వ్యక్తులుగా, నీటి హక్కులు కాపాడాల్సిన వ్యక్తులుగా మనందరం కూడా ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన అవసరం కూడా ఉందని నేను గుర్తుచేస్తున్నాను.

అధ్యక్షా, ఈనాడు ఒక పేదవాడు ఒక సెంటు, రెండు సెంట్లు, మూడు సెంట్ల భూమి కోసం ఏవిధంగా తాపత్రయపడుతున్నాడో మనం చూస్తున్నాం. పేదవాడికి సెంటుభూమి ఇవ్వలేని ప్రభుత్వాలు, వేల ఎకరాల్లో ఈ రాష్ట్రంలో వివిధ మార్గాల్లో, వివిధ సంస్థలకి, వ్యక్తులకి కేటాయించడం మనం చూశాం. ఓకే. మీరు కేటాయింపులు చెయ్యొచ్చు. కానీ దానిద్వారా మీరు సాధించాలనుకున్న లక్ష్యాలేంటి? ఉద్యోగం కోసం ఇచ్చారా? ఉపాధికోసం ఇచ్చారా? పెట్టుబడులకోసం ఇచ్చారా? రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ఇచ్చారా? లేదా ఆ భూములు తనఖా పెట్టుకొని లోన్‌లు తెచ్చుకోమని ఇచ్చారా? ఏది మీ విధానమని నేను ప్రశ్నిస్తున్నాను. ప్రభుత్వం భూకేటాయింపులు చేస్తే, ఆ ప్రాంతంలోనున్న ప్రజలకు మేలు జరిగేవిధంగా చేయాలి. ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలకు ఉపాధి కల్పించేవిధంగా చేయాలి. ఆ ప్రాంతంలో ఇచ్చిన వేల ఎకరాల భూముల వల్ల, ఆ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చేయాలి. కానీ, గత ప్రభుత్వ అడ్డగోలు భూకేటాయింపుల వల్ల ఈ రాష్ట్రం నష్టపోయిందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఒకటి కాదు, రెండు కాదు, లక్ష ఎకరాలకు పైబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అడిగినదానికంటే, అవసరమైనదానికంటే వేల ఎకరాలు ధారాదత్తం చేసిన విషయాన్ని ఒకసారి గుర్తుచేస్తున్నాను. దేశంలో ఎక్కడా లేనివిధంగా, ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 115 ఎస్.ఈ.జడ్.లు అనుమతి పొందారు. అందులో 75 ఎస్.ఈ.జడ్.లకు ఈ రాష్ట్ర ప్రభుత్వం, దాదాపు 75వేల ఎకరాలు కేటాయింపులు చేశారు. 75 వేల ఎకరాలు కేటాయింపులు చేస్తే, మరి ఎంతమందికి ఉపాధి ఇచ్చారు? ఏ పరిశ్రమలు వచ్చాయి? ఎన్నివేల కోట్లు పెట్టుబడి పెట్టారు? ఎంత ఆదాయం రాష్ట్రానికి వచ్చింది? ఆ ప్రాంతం ఏమైనా అభివృద్ధి చెందిందా అని ఆలోచిస్తే, ఎక్కడా కూడా జరగలేదు.... కేవలం ఈ భూముల్ని రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వినియోగించుకున్నారు. వాళ్ళు వందల వేలకోట్ల రూపాయలు సంపాదించుకోవడానికి, కారు చౌకగా కొట్టేసిన భూములను వాళ్ళు కోట్లాదిరూపాయలు సంపాదించుకోవడానికి ఉపయోగించారు. ఈ విషయాన్ని ఒక్కసారి గుర్తుచేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం యొక్క భూముల కేటాయింపులో పారదర్శకత లోపించడం, సవ్యమైన విధానాన్ని ఆచరించకపోవడం, ఇష్టారాజ్యంగా భూకేటాయింపులు చేయడం మూలాన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నష్టపోయింది. రాష్ట్రం విడిపోయిన తరువాత భూముల ధరలు ఏవిధంగా ఉన్నాయో మనకు తెలుసు. మామూలు చిన్న పట్టణాల్లోనే, ఎకరం కోటికో, రెండు కోట్లకో పెరిగిన నేపథ్యంలో, మారుమూల ప్రాంతాల్లో గతంలో రెండు లక్షల రూపాయలు విలువున్న ఎకరా భూమి నాలుగు, ఐదు, పది లక్షలకు పెరిగిన నేపథ్యంలో.... లక్ష ఎకరాలంటే ఎంత అధ్యక్షా? కనీసం రెండు లక్షల కోట్లు.

అంటే, గత ప్రభుత్వం రెండు లక్షల కోట్ల రూపాయల విలువైన భూములను ధారాదత్తం చేసిందనే విషయాన్ని ఇవాళ ఒకసారి గుర్తు చేసుకోవాలని నేను తెలియజేస్తున్నాను.

ఆనాడు సమైక్య రాష్ట్రంలో ఫ్యాబ్‌సిటీ ఏర్పాటుచేస్తామని ఈ సభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఫ్యాబ్‌సిటీ పెట్టడానికి వినోద్ అగర్వాల్‌కు భూకేటాయింపు చేశారు, అతనికి స్తోమత, సామర్థ్యం లేవని ఆనాడు మేము చెప్పాము. కాని ఆనాడు ప్రభుత్వం కేటాయించింది. జురాంగ్ కంపెనీ వారి దేశంలో ఎడారిలో సైన్స్‌సిటీ అభివృద్ధి చేశారని అనంతపురం జిల్లాలో సైన్స్‌సిటీ పెడితే అద్భుతాలు సృష్టిస్తామని చెప్పారు. వారు సృష్టించే అద్భుతాలేమో గాని వాటి భాగస్వాములు మారిపోయారు, భూములు చేతులు మారాయి, ఆ ప్రాంతంలోనున్న రైతాంగం భూములు కోల్పోయారు తప్ప, అక్కడ ఎటువంటి పని మొదలుకాలేదు.

రాష్ట్ర సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు విస్మరించి, ఇష్టారాజ్యంగా అతి తక్కువ ధరలకే భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని 'కాగ్' నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. పరిశ్రమలకు బదులుగా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి భూములు వినియోగించారని కూడా కాగ్ పేర్కొంది. అలాగే మార్కెట్ విలువను జిల్లా యంత్రాంగం, అధికారులు ప్రతిపాదించిన దానికి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం అతి తక్కువ ధరకు భూములు కేటాయించిన మూలాన రాష్ట్రానికి రూ.2,000 కోట్లు నష్టం వాటిల్లింది. కొన్ని ఉదాహరణలు మాత్రమే ఈ సభ దృష్టికి తీసుకొని వస్తాను.

అనంతపురం జిల్లా, లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు 8844 ఎకరాలు కేటాయించారు.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు జి. శ్రీకాంత్ రెడ్డి మైక్ లేకుండా మాట్లాడుతూ, మీరు రాసుకొచ్చింది చదవండి అనగా దానికి శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సమాధానమిస్తూ 'రేపు మీరు, మీ నాయకుడు కూడా ఇదే చేయాలి' అన్నారు.)

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నుంచి అంతరాయం)

దాని లక్ష్యం రూ10,000 కోట్ల పెట్టుబడి పెట్టాలి, 5 సంవత్సరాలలో 1,50,000 మందికి ఉద్యోగాలు కల్పించాలి. ఇప్పటివరకు ఒక్క పరిశ్రమ రాలేదు, ఒక్క ఉద్యోగం రాలేదు. కాని ఎవరికైతే ఆ భూకేటాయింపులు చేశారో వారు ఆ భూమిని తనాఖా పెట్టి రూ.700 కోట్లు తీసుకున్నారంటే ఇంతకంటే దారుణం ఏముంటుందని ప్రశ్నిస్తున్నాను.

బ్రహ్మణి స్టీల్స్‌కు ఎకరం రూ.25,000 లకు దాదాపు 10,000 ఎకరాలు కేటాయించారు. గతంలో దీని మీద సభలో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ వై.ఎస్.రాజశేఖర్

రెడ్డి గారి ఆధ్వర్యంలో చర్చ జరిగింది. అంత తక్కువ ధరకు ఎందుకు కేటాయిస్తున్నారని మేము ఆనాడే ప్రశ్నించాము. దానికి శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు సమాధానమిస్తూ, 'ఆ భూములలో బల్లి కూడా గుడ్లు పెట్టదు, అటువంటి భూమి అది, దాన్ని పరిశ్రమల కోసం ఇచ్చాం' అన్నారు. బల్లి కూడా గుడ్లు పెట్టని ఆ భూమి మీద రూ.300 కోట్ల రుణం తీసుకున్నారు. తీసుకున్న మొత్తం 10,000 ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించింది రూ.20 కోట్లు అయితే, వాటిలో కొంత భూమిని తనఖా పెట్టి తీసుకున్న రుణం రూ.300 కోట్లు. భూములు కేటాయిస్తే, పరిశ్రమలు రాకపోగా పెద్ద పెద్దవారు ఆ భూముల్ని తనఖా పెట్టి రుణాలు తెచ్చుకొనే పరిస్థితి ఉందంటే ఇంతకంటే దారుణం ఇంకేముంటుందని మేము అడుగుతున్నాం. పేద రైతుల నుంచి, దళితుల నుంచి తీసుకున్న భూములను అభివృద్ధి చేస్తామని 'అరచేతిలో వైకుంఠం' చూపించి వేల ఎకరాలు ఆ కంపెలకు కేటాయిస్తే, ఆ కంపెనీలు ఆ భూములను కుదువ పెట్టి రుణాలు తెచ్చుకుంటున్నారంటే, అటువంటి సంస్థలపై, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

సెజ్ మీద వేల ఎకరాలు భూములు తీసుకున్న నయా జమీందార్ల మీద భూపోరాటాన్ని తెలుగుదేశం పార్టీ చేపట్టింది. అటువంటి భూపోటారాలకు మీరు, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కూడా వచ్చారు అధ్యక్షా. అందుకు ఒక ఉదాహరణ కాకినాడ సెజ్. ఆనాడు అధికారంలోనున్న ప్రభుత్వం పోలీసు యంత్రంగాన్ని పెట్టి, పచ్చని పంటపొలాలు, వరిచేన్లను సెజ్‌లకు కట్టపెడితే, అక్కడున్న ప్రజలు ఉద్యమిస్తే, ప్రజలు గ్రామాల్లోకి వెళ్ళకుండా, చుట్టూ కంచె వేసి, మహిళలని, పిల్లలను చూడకుండా పోలీసులను పెట్టి దమనకాండ ఏ విధంగా సాగించారో గుర్తుచేసుకోవాలని మనవిచేస్తున్నాను. మీరు, నేను మన నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అక్కడకు వెళ్ళి రైతులను అడిగితే, మా భూములన్నీ లాక్కున్నారు, మాది బ్రతకలేని పరిస్థితి ఉంది. మా భూములు మాకుంటే వాటి మీద సంవత్సరానికి రూ.30,000 లేదా రూ.40,000 ఆదాయం వచ్చేది. మా భూములు లాక్కున్నారు, మేము నిలువ నీడలేని వారమయ్యామన్నారు. అలాగే తీర ప్రాంతం 20,000 ఎకరాలు సెజ్‌కు ఇచ్చారంటే దాన్ని కూడా ఆలోచన చేయాలని తెలియజేస్తున్నాను.

1994, 1999లో కూడా మేము శాసనసభ్యులుగా ఉన్నాం. పేరు చెప్పడం బాగోదు కాని నా సహచరుడు వారి అవసరాల కోసం కాకినాడ దగ్గరనున్న ప్రభుత్వ భూమి కావాలంటే అప్పటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్పందిస్తూ, ఇది ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించిన భూమి, పారిశ్రామికంగా అభివృద్ధి చేయాల్సిన ప్రాంతం కాబట్టి ఆ భూములు ఇతరత్రావసరాలకు కేటాయించడం తగదని నా సహచరుడికి చెప్పారు. వేల ఎకరాల ప్రభుత్వ భూమి కాకినాడలో ఉంటే 2004 సంవత్సరం తరువాత ఒక అంగుళం కూడా ఖాళీ లేకుండా అడ్డగోలు కేటాయింపులు చేశారని మా సహచరుడు చెప్పాడు.

(ఆ సహచరుడి పేరు చెప్పాలని ప్రతిపక్షసభ్యులు (మైక్ లేకుండా) అడగగా అవసరమైనపుడు ఆ శాసనసభ్యుని పేరు, ఎవరెవరికి కేటాయించారో కూడా చెపుతానని శ్రీ దూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు)

(వైఎస్సార్‌సీపీ సభ్యులు జి. శ్రీకాంత్ రెడ్డి, శ్రీ జ్యోతుల నెహ్రూ గార్ల నుంచి సభకు అంతరాయం)

మిస్టర్ డెప్యూటి స్పీకర్: జి. శ్రీకాంత్ రెడ్డి గారు కూర్చోండి ప్లీజ్. వారిని మాట్లాడనీయండి. మీకు అవకాశం వచ్చినపుడు మీరు మాట్లాడండి. No intervention please. Please be seated.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు జి. శ్రీకాంత్ రెడ్డి (మైక్ లేకుండా) చట్టసభలో ఒక సీనియర్ సభ్యులు వాస్తవాలు తెలియకుండా మాట్లాడడం సమంజసం కాదు.)

శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, సభను తప్పు దోవ పట్టించడం కొరకు ఒక టాపిక్‌ను ఏ స్థాయిలోకైనా తీసుకుపోయి అబద్దాలు చెప్పడం సబబు కాదు. శ్రీ కాంత్ రెడ్డి గారు ఒక ఛాంలెజ్ విసిరారు. దానిని తీసుకుంటారేమో నరేంద్ర కుమార్ గారిని అడుగుదాము. బ్రహ్మణి స్టీల్స్ సంస్థ భూములు తీసుకొని వాటిని బ్యాంకులో తాకట్టు పెట్టుకొని రు. 300 కోట్ల రుణాలు తెచ్చుకున్నారని వారు అంటున్నారు. శ్రీ కాంత్ రెడ్డి గారు కొద్దిసేపటి కిందట మాట్లాడుతూ అది నిజమైతే తాను రాజీనామా చేయడానికి సిద్ధమని, నిజం కాకపోతే మీరు రాజీనామా చేయడానికి సిద్దమా అని నరేంద్ర కుమార్ గారికి ఛాలెంజ్ చేశారు. మీరు నిజం చెప్పండి. దీనిపైన ఎంక్వయిరీ చేయిద్దాము.

MR.SPEAKER: Jagan Mohan Reddy garu kindly, listen to me. You are going to get your opportunity. Please make note of it.

SRI Y.S. JAGAN MOHAN REDDY: One minute Sir, I will close this topic.

MR. SPEAKER: Mr. Jagan Mohan Reddy garu, you are the Hon'ble Leader of the Opposition. మీకు అవకాశం వచ్చినపుడు మీరు మాట్లాడుదురు గాని వారు ఏం మాట్లాడినా మీరు నోట్ చేసుకొని వారు మాట్లాడడం పూర్తి చేసిన తరువాత మీకు మాట్లాడడానికి అకాశమిచ్చినప్పుడు వాటిపై మీరు సమాధానం చెప్పండి.

శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డిః ఒకే ఒక నిమిషం అధ్యక్షా. ఐ విల్ జస్ట్ క్లోజ్ దిస్ టాపిక్. అధ్యక్షా, ఎలాగూ బ్రహ్మణి టాపిక్ వచ్చింది కాబట్టి శ్రీ కాంత్ రెడ్డి గారు బ్రహ్మణి టాపిక్ మీద ఇంకో సవాలు కూడా చేశారు. చంద్ర బాబు నాయుడు గారి పాస్‌పోర్టు, జనార్ధన రెడ్డి గారి పాస్‌పోర్టు ఇదే సభలో వున్న కాల్వ శ్రీనివాసులు గారి పాస్ పోర్టు చెక్ చేయండి. వాళ్లు సింగ పూర్ వెళ్లినట్లు వీసాలుంటాయి. ఎన్నికలయిపోయినతరువాత ఇదే కాల్వ శ్రీనివాసులు గారు సింగపూర్‌లో వున్న చంద్ర బాబు నాయుడు గారితో భేటీ కావడానికి జనార్ధన రెడ్డి గారిని సింగపూర్ తీసుకుపోయారా లేదా అన్న విషయాన్ని ఎంత దాకా అయినా తీసుకుపోవడానికి శ్రీకాంత్ రెడ్డి గారు సిద్ధంగా వున్నారు.

MR. SPEAKER: Mr. Jagan Mohan Reddy garu, you are the Hon'ble Leader of the Opposition.

శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఎందుకు ఈ విషయాలు చెప్పవలసి వస్తుందంటే ఇవ్వాళ టాపిక్ కాంగ్రెస్ పార్టీ పరిపాలన మీద. మీరు(అధికార పార్టీ ) కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలన మీద గొడవ చేస్తే బాగుంటుంది. కాని మీరు అంతకన్నా ముందుకెళ్లి ఏకంగా రాజశేఖర రెడ్డి గారు చనిపోయి దాదాపు ఐదు సంవత్సరాలు కావస్తున్నది. రాజశేఖర రెడ్డి గారు లేరు కాబట్టి ఆయన అది చేశారు, ఇది చేశారు అని నోటికొచ్చినట్లల్లా చెబుతుంటే ఇది ఎంత దాకా పోతుందని అడుగుతున్నాను.

(అధికార పక్షం వైపు నుంచి అభ్యంతరాలు )

మిస్టర్ స్పీకర్ః జగన్మోహనర్డ్డి గారూ వారు మాట్లాడినప్పుడల్లా మీరు స్పందించాల్సిన అవసరం లేదు. మీకు మాట్లాడడానికి అవకాశం వస్తుంది. అప్పుడు మీరు మాట్లాడవలసినదేమున్నా అన్నీ మాట్లాడవచ్చు. When you get an opportunity, you can make your statement. Before you mention an Hon'ble Member's name.There is no point in mentioning their name. On the other hand, you are going to get your opportunity.

శ్రీ కాల్వ శ్రీనివాసులుః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు మొట్టమొదటి సమావేశంలోనే పాపం తమ సహచరుడు శ్రీకాంత్ రెడ్డి గారు చెప్పిన అబద్దాలు విని తను కూడా ఈ విధంగా అభాండాలు వేయడం సమంజసం కాదు. ఆయన ఈ సభలో సవాల్ చేశారు. నేను అంతకన్నా గట్టిగా సవాల్ చేస్తున్నా. నేను నా జీవితంలో ఏనాడు కూడా సింగపూర్ వెళ్లలేదు. నేను జనార్ధన్ రెడ్డి గారిని చంద్ర బాబు గారితో కలపలేదు. జనార్ధన రెడ్డి గారు జగన్మోహన్ రెడ్డి గారిని సొంత తమ్ముడిగా సంబోధించారు. పది ఛార్జ్‌షీట్లలో A1 ముద్దాయిగా వున్న జగన్మోహన్ రెడ్డి గారు ఈ సభలో నా మీద అభాండాలు వేయడం సరి కాదు. సలహా ఇచ్చే సహచరుడు శ్రీకాంత్ రెడ్డి గారు తమ నాయకుడిని ఏ రూట్లో

నడిపిస్తున్నారో తెలుసుకోవాలి. ఇంత జరిగినా వాస్తవాలు జీర్ణించుకోలేకపోతున్నారు. తొలి సమావేశాల్లోనే శ్రీకాంత్ రెడ్డి గారితో రాజీనామా చేయించాలని చూస్తుంటే వారిద్దరి మధ్య వ్యక్తిగత ద్వేషాలేమైనా వున్నాయేమో దానితో మాకు సంబంధం లేదు కాని ఈ విధంగా ఆయనతోరాజీనామా చేయించి వాళ్లకుండే సభ్యుల సంఖ్యను కూడా తగ్గించుకుంటే మనమేం చేస్తాం అధ్యక్షా? ఇవన్నీ కూడా మంచి సంప్రదాయాలు కాదు. కాబట్టి ఒక సభ్యుని మీద ఆరోపణలు చేసేటప్పుడు తగిన సమాచారం, ఆధారాలుండాలి. నేను వైఎస్ఆర్సీపీ ప్రతిపక్ష నాయకులకు విజ్ఞప్తి చేసేదేమంటే దయచేసి ఇప్పటికైనా మీరు వాస్తవాలలోకి వచ్చి బతకండి. ఎన్ని రోజులు మీరు అబద్దాలు చెప్పి ప్రజలను మభ్య పెడతారు? ఎన్ని రోజులని మీరు చనిపోయిన రాజశేఖర రెడ్డి గారి పేరు చెప్పుకొని బతకాలనుకుంటారు? ఎన్ని రోజులు మీ అవినీతి కార్యక్రమాలను, అక్రమాలను ప్రజలు సహించాలనుకుంటారు?అనవసరమైన ఆరోపణలతో గౌరవప్రదమైన సభను తప్పుదోవ పట్టించడం సమంజసమా అని అడుగుతున్నాను. శ్రీకాంత్ రెడ్డి గారికి రాజీనామా చేయాలన్న ఉబలాటం వుంటే చేయమనండి. కాని అనవసరమైన ఆరోపణలతో సభ్యులను అగౌరవపరచడమనేది సభా సాంప్రదాయం కాదని గౌరవ ప్రతిపక్షనాయకులు మరియు వారి సహచర సభ్యులు శ్రీకాంత్ రెడ్డి గారు తెలుసుకుంటే మంచిదని ఈ సందర్భంగా నేను విజ్ఞప్తిచేస్తున్నాను.

(వైఎస్ఆర్సిపి సభ్యులు తమ స్థానాల వద్ద లేచి నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు. )

MR.SPEAKER: Kindly, listen to me. దయచేసి కోఆపరేట్చేయండి. Please sit down. లీడర్ ఆఫ్ ది అపోజిషన్... Please co-operate.

(వై.ఎస్ఆర్సిపి సభ్యులచే అంతరాయం )

MR. SPEAKER: Kindly, ask your Members to Sir. I request all the Members to resume their seats. . దయచేసి కూర్చోండి.

You will get your opportunity. I request the Leader of the Opposition to advice their Members to sit. మీకు మాట్లాడడానికి అవకాశమిచ్చినప్పుడు మాట్లాడండి. నరేంద్ర కుమార్ గారూ, కంటిన్యూ చేయండి....

( వైఎస్ఆర్సిపి సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి గారిచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్: శ్రీ కాంత్ రెడ్డి గారూ, వారి ప్రసంగాన్ని పూర్తి చేయనివ్వండి. మీకు అవకాశమిచ్చి ప్పుడు మీరుమాట్లాడదలచుకున్నది మాట్లాడొచ్చు. దయచేసి సహకరించండి.

శ్రీ డి.నరేంద్ర కుమార్ః చాలా వున్నాయి చెప్పడానికి. కాస్త ఓపికతో వినండి.. ఒక ఐదు నిమిషాలు ఓపిక పట్టండి దయచేసి.....

( వైఎస్ఆర్‌సిపి సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి గారిచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః అంతకుముందు మీరు సవాలు చేశారు దానిని గుర్తు పెట్టుకోండి. కాబట్టి దాని గురించి వారు మాట్లాడుతున్నారు మీకు ఆపర్చునిటీ వచ్చినప్పుడు మీరు మాట్లాడుదురు కాని దయచేసి కూర్చోండి.... ప్లీజ్ కో ఆపరేట్........ ప్లీజ్ కో ఆపరేట్.......
(వైఎస్ఆర్‌సిపి సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి గారిచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః ఇట్లా అయితే గవర్నర్ గారి అడ్రస్ మీద చర్చ జరగడం కష్టం . మీకు అవకాశమొచ్చినప్పుడు మీరు మాట్లాడుదురు గాని దయచేసి సహకరించండి..

శ్రీ డి.నరేంద్ర కుమార్ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు ఇందాక మాట్లాడారు. వినే ధైర్యం వారికుంటే, నిలబడే సత్తా వారికుంటే నేను చెప్పేది పూర్తయిన తరువాత వారిని మాట్లాడమనండి. నాకు గౌరవ ప్రతిపక్ష నాయకులు ఒక సవాలు విసిరారు. కచ్చితంగా నేను మాట్లాడతాను. ఏదైతే నేను నిజమని నమ్మానో, వాస్తవమని నమ్మానో అదే ఈ సభలో మాట్లాడతాను. కచ్చితంగా మీరు లేవనెత్తిన అన్ని అంశాలకు సమాధానం చెబుతాను. ఇంకా అనేక వాస్తవాలు చెప్పాల్సి వుంది. ఒక ఐదు నిమిషాలు మీరు కూర్చోండి. మీ ఛాలెంజ్‌కు కూడా సమాధానం చెబుతాను. వెనకడుగు వేసేది లేదు. మా అడుగులు ముందుకే. కచ్చితంగా మీ సవాలుకు మేం ప్రతిస్పందిస్తాం ఐదు నిమిషాలు కూర్చోండి.

అధ్యక్షా, కాకినాడ ఎస్ఈజడ్ ఏదైతే వుందో ఆ సంస్థ రు. 650 కోట్ల రుణం తీసుకుంది. ఖర్చు చేసింది మాత్రం రు. 200 కోట్లు మాత్రమే. అట్లాగే ఉమ్మడి రాష్ట్రంలోని రంగా రెడ్డి జిల్లా ఏర్‌పోర్టు దగ్గరలో ఐటి సెజ్‌లైన బ్రాహ్మణి ఇన్ఫ్రాటెక్, ఇందూ ఇన్ఫ్రాటెక్, స్టార్ గేట్ సంస్థలకు ఏ విధంగా భూకేటాయింపులు చేశారో వాటి గురించి ఇదే ప్రతిపక్ష నాయకుడిని నేను అడుగుతున్నాను. బ్రాహ్మణి ఇన్‌ఫోటెక్ ఏదైతే వుందో ఆ ఒరిజినల్ డెవలపర్స్‌ను తీసేసి మంత్రి డెవలపర్స్‌ను ఏ విధంగా నియమించారు?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, ప్రస్తుత చర్చ గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరుగుతున్నది. నిజంగా చర్చ అందుకే పరిమితమైతే బాగుంటుంది. కారణమేమంటే, రాజశేఖర్ రెడ్డిగారు చనిపోయి దాదాపు అయిదు సంవత్సరాలైనది. అయినా ఇపుడు కూడా రాజశేఖర్‌రెడ్డిగారు అప్పుడు అది చేశారు, అప్పుడు ఇది చేశారని మరలా మరలా చెబుతూ చరిత్రకు వెళ్లడమన్నది నిజంగా నాకైతే అర్థం కావడం లేదు.

MR.SPEAKER: I appeal to the members of the opposition... మీ నాయకుడు మాట్లాడుతున్నప్పుడు ఈ విధంగా చేస్తే ఎలా?

(అంతరాయం)

నేనొకటే చెబుతున్నాను.

(అంతరాయం)

MR.SPEAKER: Kindly allow him to speak.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, నేనొక విషయం చెబుతున్నాను. రాజశేఖర్‌రెడ్డిగారు చనిపోయి అయిదు సంవత్సరాలు దాటిపోయింది కాబట్టి ఆ తరవాత వేరే ప్రభుత్వం, వేరే ముఖ్యమంత్రులు అయిదు సంవత్సరాలు పరిపాలన చేశారు. మీరు నిజంగా మాట్లాడాలనుకొంటే చనిపోయిన వ్యక్తి సభలో ఉండరు కాబట్టి, సభకు రాలేరు కాబట్టి అటువంటి పరిస్థితుల్లో సభకు రాలేని వ్యక్తి గురించి అభాండాలు వేయడం కన్నా గవర్నర్ గారి ప్రసంగానికి పరిమితమైతే బాగుంటుంది. మీరు మేనిఫెస్టోలో పొందుపరచిన హామీలు అమలు చేసేందుకు పరిమితం కండి. ఏ విధంగా చేస్తారో చెప్పండి. రుణాలు చెల్లించమని రైతులు నోటీసులు వస్తున్నాయి, ఆ సమస్యను ఎలా పరిష్కరిస్తారో, రైతుల భయాలను ఎలా పోగొడతారో చెప్పండి. అటువంటివాటి మీద ప్రోయాక్టివ్, కన్‌స్ట్రక్టివ్‌గా మాట్లాడండి. మేం కూడా సలహాలు ఇస్తాం. మేం ఇక్కడ ప్రతిపక్షంలో ఉన్నది మిమ్మల్ని కేవలం ప్రశ్నించడానికే కాదు, మేం మీరు మంచి పనులు చేస్తే మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. మంచి పనులకు మా మద్దతు తీసుకోండి. సభలో మనకున్న సమయాన్ని సభలో లేని వ్యక్తి, గతంలో ఎపుడో అయిదు సంవత్సరాల క్రితం చనిపోయిన వ్యక్తి గురించి మాట్లాడడం ఎందుకు?

మిస్టర్ స్పీకర్ః మీకు సమయం ఇచ్చినపుడు మీరు అన్ని విషయాలు మాట్లాడండి.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులకు ఒకటే చెబుతున్నాను. నేను కేవలం గత ప్రభుత్వ విధానాల గురించి మాట్లాడుతున్నాను. ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రుల గురించి ఇందాక చెప్పాను. రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జరిగిన కేటాయింపుల గురించి మాట్లాడుతున్నాను. నేను వారి వ్యక్తిగత ఆస్తుల గురించి మాట్లాడడంలేదు. ఆ రోజు ముఖ్యమంత్రిగా వారున్నపుడు ఆ ప్రభుత్వం అనుసరించిన విధానాలవల్ల ఈ రాష్ట్రానికి జరిగిన నష్టం గురించి చెబుతున్నాను. అది నా బాధ్యత.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ పెద్దిరెడ్డి గారి రామచంద్రా రెడ్డిగారు తరవాత అయిదు సంవత్సరాల గురించి చెప్పాలి అని అన్నారు)

ఆ తరవాత అయిదు సంవత్సరాలలో కేటాయింపుల గురించి కూడా చెప్పడం నా బాధ్యత. మా పార్టీకి ప్రజలు అధికారం అప్పగించారు కాబట్టి గత ప్రభుత్వం అనుసరించిన లోపభూయిష్టమైన విధానాలు, అడ్డగోలు కేటాయింపులు ఏ విధంగా చేశారో, వాటి విషయంలో తదుపరి చర్యలు తీసుకోవలసిన బాధ్యత మా మీద ఉంది. గత ప్రభుత్వాల విధానాలు ఎంత అసంబద్ధంగా ఉన్నాయో చెప్పాల్సిన అవసరముంది కాబట్టి చెబుతున్నాను. వ్యక్తిగతంగా పేరుపెట్టి చెప్పాలంటూ వారొక చాలెంజ్ విసిరారు. కాకినాడ సెజ్ కోసం భూములిచ్చారు, ఆ భూమిని తనఖా పెట్టి ఆ సంస్థ రూ.650కోట్లు రుణం తీసుకున్నది.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మైక్ తీసుకుని మాట్లాడు. మీకు అడిగినవాటికి అన్నింటికీ సమాధానం చెబుతాం. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి బ్రహ్మాణి ఇన్ఫోటెక్, ఇందూటెక్, స్టార్‌గేర్ సంస్థలకు హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు పక్కనే భూమినిచ్చారు. బ్రహ్మాణి ఇన్ఫోటెక్ వాస్తవంగా భూమిని పొందితే ఆ సంస్థ భూమిని మంత్రి డెవలపర్స్ సంస్థ తీసుకొని బ్రహ్మాణి ఇన్ఫోటెక్‌కు కట్టబెట్టి బెంగళూరులో భవంతులు తీసుకొన్న గొప్ప వ్యక్తులున్నారు. వారి గురించి చెప్పమంటారా? పేర్లు చెప్పమంటే చెబుతాను. ఎందుకంటే గౌరవ ప్రతిపక్ష నాయకులు ఛాలెంజ్ అంటారో, మరేమంటారో నాకు తెలియదు. బ్రహ్మాణి ఇన్ఫోటెక్ ఒక్కటే కాదు, నేను చెప్పిన సంస్థలలో అన్నింటికీ అవసరానికి మించి భూకేటాయింపులకు సంబంధించి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో, ఆ తరవాత ప్రభుత్వాలు చేసిన కేటాయింపులు, ఇచ్చిన మినహాయింపుల మూలంగా రాష్ట్రం నష్టపోయిందనే వాస్తవాని నేను చెప్పాను, దానికి కట్టుబడి ఉన్నాను. ఈ అంశాలన్నింటి మీద విచారణకు మీరు సిద్ధమైతే నేనూ సిద్ధం. కచ్చితంగా మీరు చేసిన ఛాలెంజ్‌ను నేను స్వీకరిస్తాను. భూకేటాయింపులకు సంబంధించి అక్రమాలన్నింటి మీద మీరు కోరుకుంటే ప్రభుత్వం విచారణ చేయించి ఎవరు ఆ భూములను అడ్డగోలుగా అమ్ముకున్నారు, తాకట్టుపెట్టారు, రుణం పొదారు, ఆ భూములను ఎవరి పరిపాలనలో, ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు కేటాయింపులు చేశారో, మినహాయింపులు చేశారో విచారణ చేసి సభ ముందు పెట్టండి. విచారణ పూర్తయిన తరవాత నేను చెప్పిన దాంట్లో తప్పు ఉంటే నేను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాను.

(అధికారపక్ష సభ్యుల నుంచి చప్పట్లు)

అధ్యక్షా, సహజ వనరులను ప్రకృతి మనకు ప్రసాదించినది. భూకేటాయింపులలో అక్రమాలకు పాల్పడ్డారు. అదే విధంగా భగవంతుడు మనకు ప్రసాదించిన సహజసంపద ఈ రాష్ట్ర ప్రజలందరికీ చెందినది. అటువంటి సహజ సంపదను, ప్రకృతివనరులను అడ్డగోలుగా దోపిడీ చేసిన విషయం గుర్తుచేస్తున్నాను. ఆ విధంగా ప్రకృతివనరులను దోపిడీ చేయడం మూలంగా ఈ రాష్ట్రం నష్టపోయింది, ప్రజలు నష్టపోయారు. సహజవనరులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ప్రకృతి ప్రసాదించిన సహజవనరులను వినియోగించుకొని రాష్ట్ర సంపద పెంచుకోవాలి. రాష్ట్రం ఆస్తులు పెరగాలని, పెరిగిన సంపద ప్రజలకు పంచాల్సిన అవసరముంది. అటువంటి పరిస్థితుల్లో గత పది సంవత్సరాల కాలంలో మైనింగ్ మాఫియా ఈ రాష్ట్రంలో రాజ్యమేలింది. తెలుగుదేశం పార్టీ పరంగా ఆ రోజు మేం ప్రతిపక్షంలో ఉండి ఓబులాపురంలో అక్రమ మైనింగ్ గురించి చెప్పాం. అప్పటి ప్రధాన ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు చాలా సార్లు ఈ అంశాన్ని సభలో ప్రస్తావించారు. ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డిగారు, సబితా ఇంద్రారెడ్డిగారు గనుల శాఖ మంత్రిగా ఉన్నారు. ఓబులాపురం మైనింగ్‌కు సంబంధించి ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాలలో లోపాలున్నాయి, ఒప్పందాలు లోపభూయిష్టంగా ఉన్నాయి, ఫైలులో ఉన్న అంశాలు కూడా జీవోలో లేవని, ఇది దోపిడీకి ఆలవాలంగా మారే పరిస్థితి ఉందని కాబట్టి దయచేసి మీరు నిర్ణయం మార్చుకోండని, ప్రభుత్వ సంపదను కాపాడండని నేను అడిగాను.

SRI Y.S.JAGANMOHAN REDDY: Speaker Sir, I am on a Point of Order.

MR.SPEAKER: Yes, Jaganmohan Reddy garu..

SRI Y.S.JAGANMOHAN REDDY: Speaker Sir, మాటిమాటికీ సభలో లేని వ్యక్తుల గురించి ప్రస్తావిస్తూ మాట్లాడడం బాగాలేదు. I am mentioning about the procedure to be followed while making allegations against a person. Sir, kindly refer to the Rule No.320 of the Rules of Procedure and Conduct of Business of AP Legislative Assembly. దయచేసి చూడవలసిందిగా సవినయంగా కోరుతున్నాను. Sir, the Rules says that

**"No allegation of a defamatory or incriminatory nature shall be made by a Member against any person unless the Member has given intimation to the Speaker and also to the Minister concerned"**.

Sir, why exactly are you approving this subject? I do not understand.

**(Interruptions from both Treasury and Opposition Benches )**

MR.SPEAKER: Please kindly be seated. Let him speak.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారు చనిపోయి దాదాపు అయిదు సంవత్సరాలైనది. ప్రతి రోజూ, ప్రతి నిమిషం రాజశేఖరరెడ్డిగారి పేరు ప్రస్తావిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ః పేరు మెన్షన్ చేయలేదు కదా!

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలపడానికి మనం ఇక్కడ ఉన్నాం. గవర్నర్‌గారి ప్రసంగంపై మాట్లాడితే సరే గాని మనం ఈ రకంగా ఎక్కడికి పోతున్నాం.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ జలీల్ ఖాన్‌చే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః జలీల్‌ఖాన్ గారూ, మీరు కూర్చోండి.

SRI Y.S.JAGANMOHAN REDDY: Sir, I can only quote the Rule Position. Beyond this, there is nothing I can do. I will leave it to your wisdom.

(INTERRUPTIONS)

MR.SPEAKER: Kindly be seated. Let him speak.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, మాటిమాటికీ రాజశేఖరరెడ్డిగారి పేరు చెబుతున్నారు.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (మైక్ లేకుండా)ః వారు అధికారంలో ఉన్నారు కాబట్టి ఎంక్వైరీ చేసుకోమనండి.

మిస్టర్ స్పీకర్ః మీ లీడర్ నిలుచుని ఉన్నారు ఆయనను మాట్లాడనివ్వండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఆయన చనిపోయి అయిదు సంవత్సరాలైనది. ఆయన ఇపుడు లేరు, తరవాత ముగ్గురు ముఖ్యమంత్రులు మారారు. ఆయన వచ్చి జస్టిఫికేషన్ చేసుకోలేరు, సమాధానం చెప్పుకోలేరు. అటువంటి వ్యక్తి మీద ఏమేమో మాట్లాడుతుంటే అది భావ్యమా అని అడుగుతున్నాను. These are the rules I am

quoting Sir. మీరు దానికి యాక్సెప్ట్ చేస్తారంటే దానికి నేను చేయగలిగింది ఏమీ లేదు కాబట్టి I leave it to your wisdom.

మిస్టర్ స్పీకర్ః మీరు మాట్లాడవచ్చు కదా!

SRI Y.S.JAGANMOHAN REDDY: : This is the rule position which I am quoting. I will leave it to your wisdom అయిదేళ్ల కిందట చనిపోయిన వ్యక్తి గురించి, తరవాత ముగ్గురు ముఖ్యమంత్రులు మారారు. చనిపోయిన వ్యక్తి గురించి మనం మాట్లాడుతున్నామంటే నిజంగా సిగ్గుపడాల్సిన పరిస్థితి.There is dignity to this House. People are watching this House. We have been watched by lakhs of people on television.

మిస్టర్ స్పీకర్ః చనిపోయిన వ్యక్తికన్నా గత ప్రభుత్వాల గురించి మాట్లాడుతున్నారని నేను అనుకుంటున్నాను. What is the wrong with it?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, గత ప్రభుత్వం కూడా వాళ్లది కాదు. 5 సంవత్సరాల క్రితం చనిపోయిన వ్యక్తి పేరుతో సహా వాళ్లు చెబుతున్నారు. అలాంటప్పుడు ఈ రూల్స్ ఎందుకు?

మిస్టర్ స్పీకర్ః వ్యక్తిని గురించి విమర్శ కన్నా గత ప్రభుత్వాల గురించి మాట్లాడుతున్నారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెబుతున్నాను. రూల్స్ గురించి చెబుతున్నాను. I leave it to your wisdom.

MR.SPEAKER: Jagan garu, you are going to get your opportunity. మీకు అవకాశం ఇచ్చినప్పుడు మీరు మాట్లాడండి. సమయం వృధా అయితే మనకే నష్టం.

(శ్రీ జలీల్‌ఖాన్ మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

జలీల్ గారూ మీరు దయచేసి కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభను ఉద్దేశించి నేను ఒక విన్నపం చేయదలచుకున్నాను. దయవుంచి గవర్నర్ గారి స్పీచ్‌కు పరిమితమవుదాం. ఇవాళ రాష్ట్రానికి మన అవసరం ఉంది. కన్‌స్ట్రక్టివ్‌గా ముందడుగు వేద్దాం. గతంలో చనిపోయిన వ్యక్తి గురించి

మాట్లాడటం కన్నా రాష్ట్రానికి ఏమి చేయాలి, రాష్ట్రానికి జరగవలసింది ఏమిటన్న మాటలు మాట్లాడదాం. మేము కూడా మీకు కన్‌స్ట్రక్టివ్‌గా సలహాలిస్తాము. అవి కూడా తీసుకోండి. రాష్ట్రాన్ని ముందుకు నడిపించండని మీకు సవినయంగా కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడుః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు గారు మాట్లాడుతూ మాట మాటకి రాజశేఖర్‌రెడ్డి గారు చనిపోయి 5 సంవత్సరాలైతే ఇంకా ఆయన పేరు ఎందుకు తీస్తున్నారని ప్రస్తావిస్తున్నారు. ఇక్కడ రాజశేఖర్ రెడ్డి గారా, రోశయ్య గారా, లేకపోతే కిరణ్ కుమార్‌రెడ్డి గారా అనేది మాకు సందర్భం కాదు. సుదీర్ఘమైన పది సంవత్సరాల తరువాత మేము అధికారంలోకి రావడం జరిగింది. ఈ పది సంవత్సరాల్లో ఏ ప్రభుత్వంలో ఏ ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి మంచి చేసారా, చెడ్డ చేసారా; ఏదైనా చేస్తే అందులో లోటుపాట్లున్నాయా, ఒకవేళ ఉంటే వాటిని సరిచేసుకుని సరియైన పరిపాలనను ఈ రాష్ట్రానికి అందించాలని ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. ఈరోజు గౌరవ ప్రతిపక్ష నాయకులకు తెలియచేస్తున్నాను. కొత్తగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత మొట్ట మొదటి సభ ఇది. అధికార పక్షం నుంచి మొట్ట మొదటి వ్యక్తి మాట్లాడుతున్నారు. పది సంవత్సరాల తరువాత మాకు అధికారం వచ్చింది. ఈ రాష్ట్రంలో గత ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి గారి మీదో, రోశయ్య గారి మీదో, కిరణ్ కుమార్ రెడ్డి గారి మీదో మాకు ఎలాంటి కక్ష లేదు. మీరు కన్‌స్ట్రక్టివ్‌గా సలహాలు ఇస్తాము, మంచి పరిపాలన చేయండని చెప్పారు. అందుకు మేము చాలా సంతోషిస్తున్నాం. మీరు కూడా ఐదారు మాసాలు మాట్లాడకుండా మాకు సహకరిస్తారనుకున్నాం. ఇందులో తప్పేమీ లేదు. రాజశేఖర్‌రెడ్డి గారు చనిపోయినా, బ్రతికున్నా సరే వాస్తవాలు రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేయాలి. ఒకవేళ పొరపాట్లు జరగకుండా వుండి ఉంటే రాజశేఖర్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయాలు మంచి నిర్ణయాలు అయివుంటే మేము కూడా అవే తీసుకుని పరిపాలన చేస్తాము తప్ప మాకు వ్యక్తిగతంగా ఎవరి మీదా ద్వేషం లేదు. పది సంవత్సరాలు సుదీర్ఘమైన కాంగ్రెస్ పార్టీ అధికారం తరువాత మాకు అధికారం ఇచ్చారు కాబట్టి మేము వాస్తవాలన్నీ ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేయవలసిన అవసరం ఉంది కాబట్టి తెలియచేస్తున్నాం. మీరు దయవుంచి సహకరించండి. ఎవరి మీదా కక్ష సాధింపు చర్యలనేవి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు చేయరు. ఎవరు తప్పు చేసినా, అధికారంలో వున్న మేము తప్పు చేసినా, ప్రతిపక్షంలో వున్న మీరు తప్పు చేసినా, ఈ రాష్ట్రంలో ఎవరు తప్పు చేసినా సరే ప్రజలు అచంచలమైన విశ్వాసంతో అధికారం ఇచ్చారు కాబట్టి గతంలో జరిగిన పొరపాట్లన్నీ సరిచేసుకుని సక్రమంగా పరిపాలన చేయడం జరుగుతుంది. కాబట్టి మీరు దయవుంచి సహకరించండి. ఇందులో ఎవరి మీదా కక్ష సాధింపు వుండదు. మాటిమాటికీ చనిపోయిన రాజశేఖర్ రెడ్డి గారి గురించి మాట్లాడుతున్నామంటున్నారు. వాస్తవాలు చెబుతున్నారు తప్ప ఇంకొకటి కాదు.

(శ్రీ జలీల్‌ఖాన్ మరియు శ్రీ జ్యోతుల నెహ్రూ మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ః నెహ్రూ గారూ దయచేసి కూర్చోండి. మీకు అవకాశం ఇచ్చినప్పుడు మాట్లాడండి. Please cooperate. జలీల్ గారూ దయచేసి కూర్చోండి.

శ్రీ డి.నరేంద్ర కుమార్ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు మాట్లాడేది చాలా విచిత్రంగా ఉంది. నేను వారిని ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారూ అని సంభోదించాను. వారు 2004 – 09 సంవత్సరాల మధ్య ముఖ్యమంత్రి ఎవరంటే నేనే కాదు ఈ రాష్ట్రంలో వున్న ప్రజలు కూడా చెప్పేది రాజశేఖర్ రెడ్డి గారి పేరే. మీ పేరో, నాపేరో చెప్పరు. కాబట్టి ఆ ప్రభుత్వ హయాంలో జరిగిన విధాన ప్రక్రియ గురించి నేను మాట్లాడుతున్నాను. మీరేమో జరుగుతున్న స్కీములకు వారసులమంటారు. మరి జరిగిన స్కాములకు వారసులు ఎవరు? కాంగ్రెస్ పార్టీ స్కీములన్నీ మీ ఎజెండాలో వుంటాయి. కాంగ్రెస్ పాలనలో వున్న స్కాములకు మాత్రం మీరు వారసులు కారు.

మిస్టర్ స్పీకర్ః నరేంద్ర గారూ సబ్జెక్ట్‌లోకి వెళ్లండి.

శ్రీ డి.నరేంద్ర కుమార్ః నేను సబ్జెక్ట్‌లోకి వెళతాను. అధ్యక్షా, అనంతపూర్ జిల్లా కరువు జిల్లా, వెనుకబడిన జిల్లా. అక్కడ విలువైన ఖనిజ సంపదేమో తవ్వుకుని వ్యక్తులు గొప్పవాళ్లయ్యారు. ఆ జిల్లాకు ఏమి ప్రయోజనం కలిగింది? అధ్యక్షా, ఈ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటి సారి ఈ రాష్ట్రంలో వున్న ఐఏఎస్ ఆఫీసర్లు..... శ్రీలక్ష్మి గారు మాకు కూడా తెలుసు. 1994 – 2004 సంవత్సరాల మధ్య మేము అధికారంలో ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో సమర్థవంతమైన అధికారులు ఎవరైనా ఉన్నారంటే వారిలో శ్రీలక్ష్మి గారి పేరుంటుంది. కానీ 2004వ సంవత్సరం తరువాత ఆ ప్రభుత్వం యొక్క స్వార్థానికి బలైన మహిళా అధికారిణి ఆమె. ఈ రాష్ట్ర ఐఏఎస్ అధికారిణి జైలుకెళ్లిందంటే.... పాపం ఆమె జైలులో మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. జైలులో ఉండి ఆరోగ్యం పోగొట్టుకున్న పరిస్థితి. చలాకీగా నడిచే ఆమె అనారోగ్యం పాలై ఇవాళ ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవం కాదా, దీనికి ఎవరు బాధ్యులు, వాళ్లు కాదా? ఆనాటి పాలకుల యొక్క స్వార్థం కాదా? మీ స్వార్థం కోసం, మీ స్వప్రయోజనాల కోసం అటువంటి ఆఫీసర్‌ని బలిచేసిన మాట వాస్తవం కాదా, ఈ పాపం ఎవరిది? మీది కాదా అని అడుగుతున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, బ్రాహ్మణి మీద మైనింగ్ లీజులు ఎవరిచ్చారనే అంశంలోకి పోతే అది గత ప్రభుత్వాలలోకి కూడా పోతుంది. రాజశేఖర్ రెడ్డి గారి కన్నా ముందు రెన్యువల్ చేసిన చంద్రబాబు నాయుడు గారి దగ్గరకి కూడా పోతుంది. నిజంగా అంత దూరం పోయి దాని మీద ప్రత్యేకంగా చర్చించాలనుకుంటే ప్రత్యేకంగా ఒక మోషన్‌లో వద్దాం. దాని మీద సుదీర్ఘంగా చర్చించాలని నరేంద్ర గారనుకుంటే చర్చిద్దాం. కానీ ఎందుకు ఈ చర్చ

జరుగుతుందో నాకైతే అర్థం కావడం లేదు. గవర్నర్ గారి ప్రసంగానికి కృతజ్ఞతలు చెప్పాల్సిన అంశం మీద మనం చెప్పాల్సింది ఏమిటి, రాష్ట్రానికి ఏమి కావాలి అన్న అంశాల మీద మాట్లాడకుండా ఏమేమో మాట్లాడి ఏమేమో చేసే కార్యక్రమాలు చేస్తున్నారు, ఏమి సాధించాలని చేస్తున్నారో నాకైతే అర్థం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ, if I remember, in Governor's Address there was a mention about the corruption free rule we will give… అని మెన్షన్ చేసిన అంశం మీద వారు మాట్లాడుతుండి వుండవచ్చు. నా రిక్వెస్ట్ ఏమిటంటే మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడండి. Let him continue.

శ్రీ డి.నరేంద్ర కుమార్ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులకు నేను విజ్ఞప్తి చేసేదేమంటే నేను విధానాల మీద మాట్లాడుతున్నాను. ఖచ్చితంగా ఆనాటి ప్రభుత్వ కేటాయింపుల విధానం ఖనిజ సంపద దోచుకునే విధంగా ఉంది. ప్రభుత్వం ఏ విధంగా బడావ్యక్తులకు ధారాదత్తం చేసింది, ప్రభుత్వ యంత్రాంగం ఏ విధంగా సాగిలపడింది, అందులో భాగంగా ఏ విధంగా ఒక ఐఏఎస్ అధికారిణి బలైందనే విషయాన్ని చెబితే తప్పా?

ఈరోజు ప్రతిపక్ష నాయకులు కూడా తెలుసుకోవాలి. ఓబులాపురం మైనింగ్‌కి సంబంధించిన కేటాయింపులు.. వీటన్నింటి మీద అసెంబ్లీ రికార్డులను తీయండి. ఇవన్నీ కూడా గతంలో చర్చించిన అంశాలేనని తెలియజేస్తున్నాను. అదే విధంగా గెలాక్సీ గ్రైనైటు చీమకుర్తిలో విలువైన ఖనిజ సంపద. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారు ప్రభుత్వ పరంగా ఆక్షన్ పిలిస్తే ప్రపంచ వ్యాప్తంగా క్యూబిక్ మీటర్ రూ.44 వేలకు ఆక్షన్‌లో పోయింది. తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం దానిని కేవలం నామమాత్రంగా రూ.4 వేలకు ధారదత్తం చేసినందు వల్ల వేల కోట్ల రూపాయలు లబ్ధిపొందింది ఎవరు? ఏ మీడియ సంస్థల్లోకి ఆ డబ్బులు పోయాయి? ఎవరు కేటాయింపులు ఇచ్చారు? ఏ మీడియ సంస్థలకు అవి పెట్టుబడులుగా మారాయి? ఇవన్నీ గమనించాల్సిన అవసరం ఉంది.

అలాగే బీచ్ శాండ్‌కి సంబంధించి శ్రీకాకుళం నుండి వైజాగ్ వరకు వేల ఎకరాల తీరప్రాంతాన్ని ధారాదత్తం చేశారు. అర్హతలేని కంపెనీలను తీసుకొచ్చి ప్రభుత్వంలో ఉన్న పెద్దల భాగస్వామ్యాన్ని కలిపి విలువైన బీచ్ శాండ్‌ని తీరప్రాంతాన్ని ఒక కంపెనీకి కట్టబెట్టిన విషయం వాస్తవం కాదా? అంతేకాదు కలిసున్న రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలో దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఏ ప్రభుత్వ ఏజన్సీకి, వ్యక్తులకు, సంస్థలకు ఇవ్వని విధంగా 1,36,000 ఎకరాల విలువైన ఖనిజ సంపదను ఎవరికి కట్టబెట్టారు? రక్షణ స్టీల్స్ ఎవరిది? దాని వెనుక ఉన్న వ్యక్తులు ఎవరు? కాబట్టి నేను ఒక్కటే ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఖనిజ సంపద గురించి రాష్ట్రానికి ఆదాయాన్ని చేకూర్చే ప్రక్రియలో ప్రభుత్వ విధానాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని నేను గుర్తు

చేస్తున్నాను. అదే విధంగా వీటన్నింటి మీద క్యాబినెట్ సబ్–కమిటీని వేశారు. కేబినెట్ సబ్–కమిటీని నేను కోరుతున్నాను. ఈ విధానాలన్నింటినీ, కేటాయింపులను, ఖచ్చితంగా సమీక్షించాల్సిన అవసరం ఉంది. పారదర్శకమైన విధానాలను ఈ రాష్ట్రంలో తీసుకురావాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ఆదాయాన్ని పెంచే విధంగా నిర్ణయాలను తీసుకోవాల్సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మనం ఒక్కసారి ఆలోచన చేయాలి. ప్రజలు మనల్ని శాసనసభ్యులుగా ఎందుకు ఎన్నుకుంటారంటే వారికి సేవ చేస్తామని ఎన్నుకుంటారు. ప్రభుత్వాలను ఎందుకు ఎన్నుకుంటారటే ప్రజలకు మంచి జరుగుతుందని ఎన్నుకుంటారు. ప్రభుత్వం చేసే నిర్ణయాలు కావచ్చు, ప్రభుత్వం రూపొందించే పథకాలు కావచ్చు వాటన్నింటి ద్వారా ప్రజలకు మేలు కలుగుతుందనే దృక్పదంతో ప్రజలు మనకు అధికారాన్ని ఇస్తారు. అధికారాన్ని ఇచ్చేది – ముఖ్యమంత్రులుగా ఉన్న వ్యక్తుల కోసమో, వారి కుటుంబంలో ఉన్న సభ్యుల కోసమో, వారి చుట్టూ ఉన్న హితులు శ్రేయోభిలాషుల కోసమో కాదు. ప్రజలు అధికారాన్ని అప్పజెప్పేది ఎందుకంటే – ప్రజలకు మేలు చేయడానికి వారు మనకు అధికారాన్ని అప్పజెబుతారు. మనల్ని ట్రస్టీలుగా ఉండమంటారు. కానీ ఈ రాష్ట్రంలో ఏమి జరిగింది? కేంద్ర ప్రభుత్వ నిరోధక ఏజన్సీలే ఈ రాష్ట్రంలో గతంలో ముఖ్యమంత్రులుగా ఉన్న వ్యక్తులు వారి కుటుంబంలో ఉన్న వ్యక్తులు ఒకటి కాదు రెండు మూడు కాదు రూ.43,500 కోట్ల క్విడ్ ప్రోకో జరిగి రాష్ట్ర ఆదాయానికి, రాష్ట్రానికి నష్టం జరిగిందని కేంద్రప్రభుత్వ నిరోధక ఏజన్సీలు రిపోర్ట్‌ను ఇచ్చాయంటే మనం ఆలోచించుకోవాలి. మనం ఆత్మ విమర్శ చేసుకోవాలి. మనం మాట్లాడే ముందు మనం ఏమిటనేది ఆలోచన చేసుకోవాలి. ఈరోజున ప్రజలిచ్చిన అధికారాన్ని తమ ఇష్టారాజ్యాంగా ఉపయోగించుకొని మనకు మనం కోటీశ్వరులం అయ్యాము గానీ, పేదప్రజల్లో ఎంత మందిని మీరు లక్షాధికారులను చేశారు?

మీరు చెప్పిన నినాదాలు ఏమయ్యాయి? మీరు చెప్పిన మాటలు ఏమయ్యాయి? ఆనాటి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలను టాటా బిర్లాలను చేస్తామన్నారు. వాళ్లు టాటా బిర్లాలు కాలేదు గానీ వారు వాళ్ల కుటుంబంలోని వ్యక్తులు, వారి చుట్టూ ఉన్న బంధువులు, స్నేహితులు, హితులు శ్రేయోభిలాషులు ప్రభుత్వంలో ఉన్న అధికారాన్ని అడ్డు పెట్టుకొని కోటీశ్వరులైన మాట వాస్తవమో కాదో చెప్పాల్సిన అవసరం ఉందని నేను తెలియజేస్తున్నాను.

ప్రభుత్వం కూడా ఒక్కసారి ఆలోచన చేయాలి. ఎక్కడైతే ఇటువంటి దోపిడీ విధానాలు, దోపిడీ వల్ల రాష్ట్రానికి నష్టం జరిగిందో వాటిని సవరించే ప్రక్రియలో అవసరమైతే చట్టాలను సవరించైనా సరే ఆ దోపిడీ సొమ్ముని ప్రభుత్వ ఖజానాకు జమ చేసే విధంగా ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను. అదే విధంగా తెలుగుదేశం పార్టీది ఒక చరిత్ర, ఎన్.టి.రామారావు గారు ఆరోజు తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పుడు ఆ రోజున ఉన్న సుదీర్ఘ

కాలం పాటు పాలించిన పాలకులు ప్రజాసంక్షేమాన్ని ప్రజాశ్రేయస్సును విస్మరించినప్పుడు, ఎన్.టి.రామారావు గారు ఆరోజున తెలుగుదేశం పార్టీని స్థాపించారు.

ప్రజలు ఆరోజున తెలుగుదేశం పార్టీని ఆదర్శించిన విషయాన్ని నేను గుర్తు చేస్తున్నాను. సుదీర్ఘ కాలం అధికారంలో ఉన్నాము. గత 10 సంవత్సరాలుగా మేము పోరాటం చేశాము. వివిధ సందర్భాల్లో మేము ప్రజల ముందుకు వెళ్లినప్పుడు, ప్రజలు వారి సమస్యలను మా దృష్టికి తీసుకొచ్చిన సందర్భంలో ఎన్నికల ముందు వివిధ హామీలను వివిధ వర్గాల ప్రజలకు ఇవ్వడం జరిగింది. ఆ హామీలను నిలబెట్టుకునే దిశగా గవర్నర్ ప్రసంగంలో వివిధ అంశాలను పొందుపరచడం జరిగిందని గుర్తు చేస్తున్నాను.

ఈ రాష్ట్రంలో అట్టడుగు ప్రజానీకం ఎవరైతే 50 శాతంగా ఉన్నారో, ఆ బలహీన వర్గాలకు సంబంధించిన ప్రజానీకం 10 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అణగద్రొక్కబడి, వారి కుల వృత్తులను చేసుకోకుండా మనుగడ సాగించలేని పరిస్థితిని కల్పించారో అటువంటి బలహీన వర్గాలను ఆదుకొనే విధంగా ప్రత్యేక బడ్జెట్‌ను తెచ్చే ఆలోచన చేసిన ప్రభుత్వాన్ని నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

అలాగే కాపు వర్గానికి సంబంధించిన ప్రజానీకం ఎవరైతే ఉన్నారో వారికి సంబంధించిన రిజర్వేషన్ల గురించి సంవత్సరాల తరబడి అడుగుతున్నారో, వాటన్నింటినీ పరిశీలించే విధంగా ఇతర వర్గాలకు నష్టం కలుగకుండా ఒక కమీషన్‌ని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన ప్రభుత్వాన్ని నేను మనస్పూర్తిగా అభినందిస్తున్నాను.

అలాగే వ్యవసాయానికి సంబంధించి ఎన్నో అంశాలు గవర్నర్ గారి ప్రసంగంలో పొందుపరచబడ్డాయి. నష్టాల్లో కష్టాల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకునే విధంగా 9 గంటల విద్యుత్ సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకునే దిశగా ప్రభుత్వం ముందుకు రావడం, అదే విధంగా వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌ని కేటాయించడం, గ్రామీణ ప్రాంతంలో అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉన్న నేపథ్యంలో ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగుతులు వేయడాన్ని మనమందరం ఆహ్వానించాల్సిన అవసరం ఉంది.

అలాగే మనం ఎన్నో సందర్భాలో చూశాము. రైతులు గిట్టుబాటుధర లేక పండిన పంటను అమ్ముకోలేని పరిస్థితుల్లో చాలా సందర్భాల్లో తెగనమ్ముకునే పరిస్థితి ఉంది. అటువంటి పరిస్థితుల్లో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి మార్కెట్ ఇంటర్వేన్షన్ ఫండ్ అనే దానిని ప్రభుత్వం ఏర్పాటు చేయడాన్ని మనస్పూర్తిగా మనందరం స్వాగతించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆరు గాలం కష్టపడిన రైతాంగం గిట్టుబాటు ధర లేకపోతే మనుగడ సాగించలేక గతంలో ఈ రాష్ట్రంలో ఆత్మ హత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. అటువంటి పరిస్థితుల్లో

రైతాంగాన్ని రక్షించడానికి ఈరోజు ప్రభుత్వం ముందుకు రావడం ముదావహం అని తెలియజేస్తున్నాను. వాళ్లే కాదు, ఈరోజు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల వల్ల సామాన్యుడు బ్రతకలేని పరిస్థితి ఉంది. రోజురోజుకు పెరుగుతున్న ధరల నేపథ్యంలో వినియోగదారులను రక్షించే దిశగా రాష్ట్ర స్థాయిలో ఒక కమిటీని ఏర్పాటు చేయడం, దాని కోసం ప్రత్యేకమైన నిధిని ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం చాలా సంతోషమని నేను తెలియజేస్తున్నాను.

ఈనాడు రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో అభివృద్ధి వికేంద్రీకరణ జరగాల్సిన అవసరం ఉంది. అన్ని జిల్లాల్లో సమాన అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉంది. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టడానికి ప్రభుత్వం ముందుకు రావడం, దానికి ప్రతి ఒక్కరం సహకరించాల్సిన అవసరం ఉంది. తెలుగుదేశం ప్రభుత్వం మీద ప్రజలు అపారమైన అభిమానాన్ని చూపించారు. వారి ఆకాంక్షలను నెరవేరుస్తామనే నమ్మకం ప్రజల్లో ఉంది. దానిని నిరుపించే విధంగానే ప్రజల సాక్షిగా మా నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజల సాక్షిగా ప్రమాణం చేశారు. ప్రజల సాక్షిగా అయిదు సంతకాలను పెట్టడం జరిగింది. ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించే విధంగా, ప్రజలకు నమ్మకాన్ని కలిగించే విధంగా, ఈ ప్రభుత్వం మీ కోసం ఉంది, ఈ పరిపాలన మీ కోసం, ఈ అధికారం మీ కోసం ఉందని తెలియజేయడం జరిగింది. ఈ రాష్ట్రం యొక్క స్థితిగతుల్ని ఈ రాష్ట్రం ఉన్న పరిస్థితుల్ని కేంద్రంలో ఉన్న అధికారులకు చూపించే విధంగా, ప్రజాప్రతినిధులకు చూపించే విధంగా, కేంద్రంలో ఉన్న ప్రజాప్రతినిధులను మంత్రులను కూడా ఆహ్వానించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఉన్న ముఖ్యమంత్రులను ఆహ్వానించడం జరిగింది. దీని లక్ష్యం ఒక్కటే. ఈ రాష్ట్ర ప్రయోజనాలను సాధించే దిశలో ప్రతి ఒక్కరి సహకారాన్ని తీసుకోవాలి, ఈ రాష్ట్రం యొక్క పురోగతికి ప్రత్యేక నిధులు అవసరం కాబట్టి, అందరి సహకారంతో ముందుకు వెళ్లాలనే దృక్పథంతో ఈ యొక్క ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

ఆ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పెన్షన్ల గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. గతంలో ఉన్న వితంతు పెన్షన్‌ను, వృద్ధాప్య పెన్షన్‌ను వెయ్యి రూపాయలకు పెంచడం జరిగింది. అదే విధంగా వికలాంగుల పెన్షన్‌ను రూ.1,500/- లకు పెంచడం జరిగింది. గ్రామాల్లో బెల్ట్ షాపులను మూసేయండి, మద్యం మహమ్మారికి మేం తట్టుకోలేకపోతున్నాం, మా బ్రతుకులు బుగ్గౌతున్నాయనే నేపథ్యంలో ప్రజలు ఉన్నతరుణంలో రాష్ట్ర వ్యాప్తంగా బెల్ట్ షాపులను తీసివేయాలనే నిర్ణయాన్ని నూతన ప్రభుత్వం తీసుకుని ప్రమాణస్వీకారం రోజునే సంతకం చేయడం జరిగింది. రాష్ట్రం ఉన్న ప్రస్తుత తరుణంలో ఉద్యోగుల అవసరముందని భావించి, సహకారం అవసరముందని భావించి 58 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలకు ఉద్యోగ పదవి విరమణ వయస్సును పెంచేందుకు నూతన ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. గ్రామీణ ప్రాంతంలో 70 శాతానికి పైగా తాగునీటికి ఇబ్బందులున్నాయి. రాష్ట్ర

వ్యాప్తంగా ప్రతి గ్రామానికి రక్షిత మంచినీటిని అందించాలనే దృక్పథంతో ఎన్.టి.ఆర్. సుజల స్రవంతి పేరుతో గ్రామాల్లో మంచినీటిని అందించే కార్యక్రమాన్ని అమలుచేయాలని నూతన ప్రభుత్వం సంకల్పించింది. అదే విధంగా రైతు రుణమాఫీ. రుణ మాఫీ గురించి అందరం ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరముంది. అనంతపురం జిల్లా నుంచి మా నాయకుడు "మన కోసం" పాదయాత్ర చేసిన సందర్భంలో రైతులు వచ్చి వారి స్థితిగతుల గురించి చెప్పినప్పుడు, రాష్ట్ర వ్యాప్తంగా 85 శాతం మంది రైతులు ఋణాలు చేసి, వ్యవసాయం వల్ల అప్పుల ఊబిలో కూరుకుపోయినప్పుడు రుణ మాఫీని ఆనాడు ప్రకటించడం జరిగింది. తద్వారా మా పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చడం జరిగింది. రాష్ట్ర విభజన నేపథ్యంలో ఆర్థికపరమైన పరిస్థితులు కావచ్చు, ఆర్థిక సవరణలు కావచ్చు, అన్నింటిని పరిశీలించి కచ్చితంగా కార్యక్రమాలు తీసుకుంటే అవి అమలయ్యే విధంగా ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి, తద్వారా కమిటీ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకుని విధానపరమైన నిర్ణయాలను తీసుకోవాలని ప్రభుత్వం భావించి ముందుకుపోతోంది. ఆ దిశలో భాగంగా ఎటువంటి ఆంక్షలు రుణమాఫీ పైన విధించవద్దనే ఆదేశాన్ని ప్రభుత్వం బ్యాంకర్ల సమావేశంలో ఇవ్వడం జరిగిందనే విషయాన్ని గుర్తు చేయడం జరుగుతోంది. ఎందుకంటే మనం చేసే పనుల్లో కొన్ని ఇబ్బందులుండొచ్చు. కానీ ఇవాళ మనం చేయాలనుకునే సంకల్పం మాత్రం మనకుంది కాబట్టి అన్నింటినీ అధిగమించి విధానపరమైన నిర్ణయాన్ని అమలుచేయడం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకుని కార్యక్రమాల సత్వర అమలుకు శ్రీకారం చుట్టడం జరుగుతోంది.

అధ్యక్షా, ప్రజలకు ఎన్నికల సందర్భంగా ఏమైతే చెప్పామో ఆమాట నిలబెట్టుకోవడానికే మా ప్రభుత్వం కార్యక్రమాలను నిర్దేశించుకుందనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను. రాష్ట్ర పరిస్థితిని అందరం ఆలోచన చేయాల్సిన అవసరముంది. రాష్ట్ర విభజన ఒకవైపు, రాష్ట్ర పరిస్థితులు మరోవైపుకు జరిగిన దోపిడి తోడవడంతో మనకీ పరిస్థితులు ఎదురౌనాయి. గత ప్రభుత్వ విధానాల వల్ల, అవలంభించిన తీరుతెన్నుల వల్ల మనకీ దుస్థితి ఏర్పడింది. కాబట్టి ప్రతి వ్యవస్థను మనం పునర్‌నిర్మాణం చేసుకోవాలి. ఇటుక పైన ఇటుకను మనం పేర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతి ఒకరూ ఆలోచనచేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఎవరిపైనో ఆరోపణలు చేయాలనే ఉద్దేశంతో నేను మాట్లాడటం లేదు. కచ్చితంగా గత ప్రభుత్వం అవలంభించిన విధానాలేవైతే ఉన్నాయో, లోపభూయిష్టమైన విధానాల్ని కచ్చితంగా నూతన ప్రభుత్వం పరిశీలించాల్సిన అవసరముంది. వాటిని సరిచేయాల్సిన అవసరముంది. రాష్ట్ర సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర సంపదను కాపాడాల్సిన అవసరముంది కాబట్టే కచ్చితంగా నేను ఆ అంశాలను సభలో ప్రస్తావించడం జరిగిందనే విషయాన్ని సభాముఖంగా గుర్తుచేస్తున్నాను. అదే విధంగా ఈరోజు మనందరి మీద గురుతరమైన బాధ్యత ఉందనే విషయాన్ని కూడా గుర్తుచేస్తున్నాను. ఈ రాష్ట్ర పునర్‌నిర్మాణంలో భాగస్వామ్యులు కావల్సిన ఆవశ్యకత ఉందనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. భావితరాల వారికి బాటలు వేయాల్సిన గురుతర బాధ్యత ఈ సభలో ఉన్న ప్రతి ఒకరి మీద ఉందనే విషయాన్ని

గుర్తు చేస్తున్నాను. అభివృద్ధిలో సౌలభ్యం, అన్ని వర్గాల సంక్షేమం కొరకు మనం పనిచేయాల్సిన అవసరముంది. ప్రజలను అభివృద్ధిలో భాగస్వామ్యులను చేసినప్పుడే నిజమైన ప్రగతిని మనం సాధించినామని చెప్పుకోవాల్సిన అవసరముంది. ఈ సందర్భంగా నేను ఒక విషయాన్ని గుర్తుచేయదలిచాను. 1994వ సంవత్సరంలో ఈ రాష్ట్రం పెద్ద సంక్షోభంలో కూరుకుపోయింది. ఆనాటి ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు బాధ్యతలు చేపట్టినప్పుడు, ఆనాడు సమర్థవంతమైన నాయకత్వాన్ని అదించి ఆర్థిక సంక్షోభం నుండి రాష్ట్రాన్ని కాపాడి తద్వారా ప్రగతి పథంలో నడిపించిన విషయాన్ని గుర్తుచేస్తున్నాను. రాష్ట్రం ఈనాడున్న పరిస్థితుల్లో కచ్చితంగా ఒక విజన్ ఉన్న నాయకుడిగా ప్రతి ఒకరూ గౌరవ ముఖ్యమంత్రి గారితో నడవాల్సిన అవసరముంది. గౌరవ ముఖ్యమంత్రి గారు గౌరవ ప్రతిపక్షనాయకుడికి ఒక విషయం చెప్పారు. మీ విలువైన సూచనలు, సలహాలివ్వండి, కచ్చితంగా మనమందరం ఈ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వామ్యులు కావల్సిన అవసరముందని చెప్పడం జరిగింది.

అధ్యక్షా, తెలుగు జాతి మనుగడ కోసం అందరం కృషి చేయాలి. ఈనాడు తెలుగు జాతి మనుగడ కొరవడిన నేపథ్యంలో, ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో, రాష్ట్ర విభజన నేపథ్యంలో తెలుగు జాతి యొక్క వాణి, బాణి వినిపించాల్సిన నేపథ్యంలో మనం కలిసి కట్టుగా ముందుకు నడవాల్సిన అవసరముంది. అందుకే ప్రతి ఒకరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఏమిటంటే రాజకీయాలను, భేదాభిప్రాయాలను ప్రక్కన పెడదాం, ప్రతిపక్షపార్టీ తన వంతు సూచనలు ఇవ్వడానికి, బాధ్యతను నిర్వర్తించడానికి సిద్ధంగా ఉండాలని నేను కోరుతున్నాను. కాబట్టి మనమందరం కలిసి ముందుకు నడుద్దాం, చేయి చేయి కలుపుదాం, రాష్ట్ర పునర్నిర్మాణంలో ఒక నవశకానికి నాంది పలుకుదాం, ఒక నమ్మకంతో, విశ్వాసంతో సమర్థవంతమైన నాయకత్వం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఉందని ప్రజలు వారి చేతిల్లో అధికారాన్ని కట్టబెట్టారు. కాబట్టి నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణాన్ని మనం పునర్నిర్మించుకుందాం. సంపూర్ణమైన సహకారాన్నివ్వాలని అందరినీ మనస్ఫూర్తిగా కోరుతూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కూన రవికుమార్: అధ్యక్షా, ఈనాటి పద్నాల్గవ శాసనసభ తొలి సమావేశంలో మాట్లాడే అవకాశం లభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నాతో పాటు శాసనసభ్యులుగా ఎన్నికైన అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర విభజన జరిగిన తరువాత నూతనంగా ఏర్పడిన రాష్ట్ర శాసనసభకు తొలి శాసనసభ సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మీకు హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాను. మీ నాయకత్వంలోఈ శాసనసభ దేశంలోనే ఒక ఉదాత్తమైనదిగా, ఉత్తమమైనటువంటి సభగా నిలిచే విధంగా, అదే విధంగా ఈ శాసనసభ రాష్ట్రంలో ఉండే ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలవాలని నేను మనసారా కోరుకుంటున్నాను. ఈ సందర్భంగా నేను ఒక విషయాన్ని సభ దృష్టికి తీసుకరాదలిచాను. మీ నాయకత్వంలో కొత్తగా ఎన్నికైనా శాసనసభ్యులందరికీ మార్గదర్శకత్వం లభిస్తుందని నేను

భావిస్తున్నాను. ఈ రోజున రాష్ట్ర ప్రథమ పౌరులు, గవర్నర్ గారు ఉభయ సభలనుద్దేశించి చేసిన ప్రసంగం పైన ధన్యవాదాలు తెలియజేసే తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టిన సభ్యులు శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గారిని నేను సమర్థిస్తూ, సభలో మాట్లాడే అవకాశం వచ్చినందుకు సంతోషిస్తున్నాను.

అధ్యక్షా, గవర్నర్ గారు వారి ప్రసంగంలో చాలా స్పష్టంగా అన్ని అంశాలను ప్రస్తావించారు. ప్రభుత్వ విధానాలు, లక్ష్యాలు, గతంలో జరిగిన పరిపాలనా తీరు తదితర అంశాలను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. గత పది సంవత్సరాలుగా ఈ రాష్ట్ర ప్రజానీకం చీకట్లో ఉన్నటువంటి పరిస్థితులను వక్కానిస్తూ, పగటి వెలుగులోకి ప్రజానీకాన్ని తీసుకువచ్చేందుకు గాను, వారిలో ఎన్నో ఆశలు కల్పించే విధంగా ఈనాటి గవర్నర్ ప్రసంగ సారాంశం ఉందని ఈ సభకు తెలియజేస్తున్నాను.

ఇటీవల జరిగిన ఈ రాష్ట్ర ఎన్నికల్లో 5 కోట్లు మంది ప్రజానీకానికి నీతి, నిజాయితీ, సామర్థ్యానికి, సమర్థతకు ప్రతీక అయినటువంటి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో విడిపోయిన మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది నారా చంద్రబాబునాయుడు గారితోనే అనేటువంటి నమ్మకం పూర్తి విశ్వాసం తోనే ఈ నాటి ప్రభుత్వం ఏర్పడిందని సభాముఖంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. మన రాష్ట్ర గవర్నర్ గారు సభను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ఈ రాష్ట్రంలో నెలకొని ఉన్న పరిస్థితులు, ఈ రాష్ట్రంలో గతంలో జరిగినటువంటి అవినీతి, అక్రమాలు, అన్యాయాలు, రాష్ట్ర ప్రజానీకం అనుభవించినటువంటి బాధలు ప్రతిబింభించే విధంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంతేకాకుండా భవిష్యత్తులో ఈ రాష్ట్రం ఏమి చేస్తుంది, ఈ రాష్ట్ర ప్రజలకు ఏయే కార్యక్రమాలు చేపట్టబోతుందనేటువంటి లక్ష్యాలను కూడా సభదృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రాష్ట్రం విడిపోయిన నేపథ్యంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అశాస్రీయంగా విడదీశారనీ, సమతుల్యత పాటించలేదని 5కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకం ఎంతో బాధతో ఉన్నారనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంపై నమ్మకంతో అనేక కార్యక్రమాలను రూపొందించాము. ఈనాడు విడిపోయిన రాష్ట్రానికి అనేక సమస్యలున్నాయి. రాజధాని లేదు. రాజధాని లేని ఈ రాష్ట్రంలొ మనం ఇక్కడ ఈ సభలో ఉన్నాం. రాష్ట్రాన్ని విభజించిన తీరు బాగాలేదు. మనకు అప్పులు ఇచ్చారు. ఆస్తులను జనాభా ప్రాతిపతికపై పంచారు. ఫారెస్ట్‌ను యాక్టివిటీ బేస్‌మీద పంచారు. విద్యుత్‌ను, జలాలను వినిమయ బేసిస్‌మీద పంచారు. సమతుల్యత లేని విధంగా చేసిన ఈ విభజన ద్వారా ఈ రాష్ట్రం అన్నీ విధాలుగా నష్టపోయింది. ఈ విషయాలన్నీ కూడా విభజన అనంతరం మనం తెలుసుకుంటుంటే చాలా బాధగా ఉంది. అందుకనే ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి. చాలా సమస్యలు, సవాళ్లున్నాయి.

సవాళ్లను అధికమించేటువంటి సత్తా, సమర్థత, దైర్యం శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి ఉంది. అందుకనే ఈనాడు వారు ప్రభుత్వం ఏర్పాటు చేయక మునుపే 2014 రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 3లో పొందుపరచబడినటువంటి 276 గ్రామాల్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలపాలి అనే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆర్డినెన్స్ ద్వారా కార్యరూపం చేయించినటువంటి ఘనత మన నారా చంద్రబాబునాయుడు గారిదని తెలియజేస్తున్నాను. అటువంటి విషయాలపై ఎవరూ మాట్లాడటం లేదు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ వత్తిడికి తలొగ్గి పోలవరం ముంపు గ్రామాల్ని ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. అని వారంటున్న మాటల్ని ఇక్కడున్న ప్రతిపక్షంగానీ, జాతీయ పార్టీగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ కానీ, ఖండించలేదు. చూస్తున్నారే తప్ప ఏమి మాట్లాడంటం లేదు. ఇది విభజన చట్టంలో పొందుపరచినదే తప్ప కొత్తగా ఆర్డినెన్స్ తీసుకువచ్చింది కాదని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

గతంలో 1956వ సంవత్సరంకు ముందు తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న ప్రస్తుత పోలవరం ముంపు గ్రామాలు పరిపాలనా సౌలభ్యం కోసం ఖమ్మం జిలాలో కలిపారు. ఆ ముంపు గ్రామాలన్నింటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలోకి తీసుకువస్తే తద్వారా గోదావరి నదీ జలాలను రైతాంగం వినియాగించుకుంటారనీ, ఆ క్రమంలో ఆప్రాంత రైతాంగం, ప్రజల ప్రయోజనాలను కాపాడాలని శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు చొరవ చూపించారు. అందుకు మనందరం వారికి అభినందనలు తెలియజేయవల్సిన అవసరం ఉంది. విడిపోయిన ఈ రాష్ట్రంలో కృష్ణానదీ జలాల వినియోగానికి నియమించిన కమిటీ సూచన మేరకు దిగువున ఉన్న మన రాష్ట్రానికి 10 టిఎంసీల నీటిని విడుదల చేయాలని సూచించినప్పటికీ ఎగువునున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందుకు అంగీకరించే పరిస్థితి కనిపించలేదు. ఆ విధంగా జరిగితే మన రైతాంగం ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వస్తుంది.

అదే విధంగా విద్యుత్ పంపిణీ ఒప్పందాలకు సంబంధించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే విద్యుత్ నుండి తెలంగాణ రాష్ట్రానికి పంపిణీ చేయాల్సిన ఒప్పందాల్ని మన ప్రభుత్వం రద్దు చేసినట్లు పత్రికల్లో వస్తోంది. అందుకు ప్రతీకగా వారు మన కార్యాలయాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామంటున్నారు. ఆనాడు సమైక్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ ఒప్పందాలు జరిగాయి. విడిపోయిన తరువాత విద్యుత్‌పై అంత రాద్ధంతం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు. తెలంగాణలో యూనిట్ విద్యుదుత్పత్తి రేటు రూ.4/- కాగా, మన ఆంధ్రప్రదేశ్‌లో ఆరేటు రూ.7/-గా ఉంది. విద్యుత్ పంపిణీ ఒప్పందాల్ని రద్దు చేసుకొని కొత్త విద్యుత్ పంపిణీలకు వెళ్లినప్పుడు తప్పనిసరిగా ఆ ప్రభుత్వానికి కొన్ని వేల కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే పరిస్థితి ఉంది. అటువంటి సందర్భంలో మన రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు దెబ్బతినే విధంగా ఉన్నందున మనందరం సమన్వయంతో ఎదుర్కోవల్సిన అవసరం ఉంది. ఇంతకు మునుపు ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మిగులు విద్యుత్ ఉండగా ఈ నాడు ఆ పరిస్థితి లేదు. మన రాష్ట్రంలోగృహావసరాలకు రోజుకు కనీసం 10గంటలు

అయినా సరఫరా చేయలేని పరిస్థితి నెలకొని ఉంది. ఈ విధంగా గత పది సంవత్సరాలపాటు పరిపాలన చేసిన ప్రభుత్వాలు మన రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా గత ఎన్నికల సందర్భంగా ప్రజలకు అనేక హామీలు ఇచ్చాం. ఆ మేరకు ఈ నాటి గవర్నర్ గారి ప్రసంగంలో చాలా స్పష్టంగా తెలియపరచాం. ఆ క్రమంలోనే మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రైతు రుణమాఫీలపై మొదటి సంతకం చేశారు. అనంతరం విధివిధానాల రూపకల్పలన కోసం కమిటీని ఏర్పాటు చేశారు. కానీ ఈ విషయంపై ప్రతిపక్షానికి ఓర్పు, సహనం లేదు. ప్రభుత్వం ఏర్పాటు కాక మునుపే రుణమాఫీపై మీ వైఖరేంటని ప్రశ్నిస్తూ పత్రికతో సమావేశాలునిర్వహించారు.

## ANNOUNCEMENT.

MR. SPEAKER: I am to announce to the House that up to 5-00 p.m. on 20th June, 2014, the time and date fixed for receiving the nominations for election to the office of the Deputy Speaker, the following nominations have been received.

| Sl.no. | Name of the candidate | Name of the Proposer |
|---|---|---|
| 1. | Sri Mandali Buddha Prasad | Sri .N. Chandrababu Naidu |
| 2. | Sri Mandali Buddha Prasad | Sri Devineni Uma Maheswara Rao |
| 3. | Sri Mndali Buddha Prasad | Sri Nimmakayala China Rajappa |
| 4. | Sri Mandali Buddaha Prasad | Sri Talari Aditya |
| 5. | Sri Mandali Buddha Prasad | Sri B. Prasad |
| 6. | Sri Mandali Buddha Prasad | Dr. Kamineni Srinivas |
| 7. | Sri Mandali Buddha Prasad | Sri Tenali Sravana Kumar |
| 8. | Sri Mandali Buddha Prasad | Sri Sreeram Rajagopal |
| 9. | Sri Mandali Buddha Prasad | Sri Gollapalli Surya Rao |

**I am further to announce to the House that Sri Mandali Buddha Prasad has been elected unanimously to the Office of the Deputy Speaker, since Sri Mandali Buddha Prasad is the only one candidate duly nominated. I congratulate Sri Mandali Buddha Prasad heartily. .**

**Now, I I invite him to adorn the chair**

(At this juncture, Sri Mandali Buddha Prasad who has been declared elected unanimously as Deputy Speaker was greeted by the Hon'ble Chief Minister, Hon'ble Leader of the Opposition, Hon'ble Ministers and Hon'ble Members. Later, the Hon'ble Deputy Speaker took the Chair.)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్‌: గౌరవ సభా నాయకులు, ముఖ్యమంత్రి, శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు (గౌరవ ముఖ్యమంత్రి): అధ్యక్షా, ఈరోజు మీరు డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన సందర్భంగా మీకు మనఃస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. మీకంటూ ఒక ప్రత్యేకత ఉంది. మీరు కృష్ణాజిల్లా, నాగాయలంకలో శ్రీ మండలి వెంకట కృష్ణారావు, శ్రీమతి విజయలక్ష్మిలకు జన్మించారు. మీ కుటుంబం మొదటి నుంచీ రాజకీయ కుటుంబం. ఈరోజు శ్రీ మండలి వెంకట కృష్ణారావుగారు అంటే రాష్ట్రంలో తెలియనివాళ్లు అంటూ ఎవరూ ఉండరు. మీరు విలువలు కలిగిన ఒక రాజకీయ వేత్త, గాంధీయవాది, భాషాభిమాని. ఎప్పుడూ కూడా మీలో ఏదో ఒకవిధంగా సమాజాన్ని ముందుకు తీసుకురావాలని, చరిత్రను పరిశోధిస్తూ, అనేక విషయాల్లో మీరు చొరవ చూపిస్తూ ఉంటారు. మీరు సంపాదకులుగా కూడా పనిచేయడం జరిగింది. ఒక నిబద్ధత కలిగిన వ్యక్తి. ఎప్పుడూ కూడా మీరు ప్లెజెంట్‌గా మృదు స్వభావం కలిగి ఉంటారు. ఎక్కడా కూడా వివాదాలకు మీరు చాలా దూరంగా ఉండడం, సమకాలీన రాజకీయాల్లో ఒక విలక్షణ నేతగా మీకు గుర్తింపు ఉంది. ఇది ఒక అరుదైన అనుభవం. ఈరోజు మనం చూస్తే మీ తండ్రిగారు కూడా విద్యా శాఖా మంత్రిగా పనిచేశారు. మొట్ట మొదటి ప్రపంచ తెలుగు మహాసభలు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. దివిసీమ ఉప్పెన అనగానే తెలియనివాళ్లు ఎవరూ లేరు. అలాంటి దివిసీమ ఉప్పెన వచ్చిన తర్వాత, దివిసీమ పునర్నిర్మాణానికి మీ తండ్రిగారు ఎనలేని కృషి చేయడం, ఆరోజుల్లోనే మీ తండ్రిగారికి చేదోడు వాదోడుగా మీరు కూడా సహాయకార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం జరిగింది. 1999, 2004, 2014 సంవత్సరాల మూడు ఎన్నికల్లో మీరు ఎంపిక కావడం, గత ప్రభుత్వంలో పశు సంవర్ధక, మత్స్యశాఖా మంత్రిగా కూడా పనిచేశారు. 2004వ సంవత్సరంలో అసెంబ్లీలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా, 2005వ సంవత్సరంలో De-Limitation Committee సభ్యునిగా పనిచే

యడం జరిగింది. మీరెప్పుడూ రైతుల కోసం పోరాడుతూ వచ్చారు. అనేక ఉద్యమాలు చేశారు. సాగునీటి ఉద్యమాలలో మరియు ప్రజా సమస్యలపైన రాజీలేని పోరాటాలు చేస్తూ ముందుకుపోయారు. రాష్ట్ర అధికార భాషా సంఘం ఛైర్మన్‌గా ఎనలేని సేవలు అందించారు. తెలుగు భాష కోసం, సంస్కృతి వికాసం కోసం మీరు ఎనలేని సేవలు చేయడం జరిగింది. లలితకళలు, సంస్కృతి సంప్రదాయాలు, తెలుగు భాషా విస్తరణ కోసం విశేషంగా మీరు కృషి చేస్తూ, మీకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకున్నారు. 2012 డిసెంబరులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో మీరు కీలకపాత్ర పోషించడం జరిగింది. ఒక సీనియర్ రాజకీయనేతగా, ఒక భాషాభిమానిగా, గాంధేయవాదిగా మీరు ఈ స్థానంలో కూర్చోవడం మాకందరికీ గర్వకారణం. తెలుగు మాధ్యమంగా పాఠశాలలో విద్య కోసం జీ.ఓ.లు ఇవ్వడం కొరకు ఎనలేని కృషి చేయడం జరిగింది. మీరు సామాజిక సేవలో అందరికంటే ముందు ఉన్నారు. గాంధీయ సమాజ సేవా సంస్థ కార్యదర్శిగా పనిచేశారు. ప్రాచీన భాష హోదా వచ్చినపుడు, అదంతా సరిగా చేయకపోతే రాజీలేని పోరాటం చేసి మళ్లీ ఆంధ్రప్రదేశ్‌ని సెంటర్ పెట్టాలనే పోరాటం కూడా చేయడం జరిగింది. దక్షిణ భారత హిందీ ప్రచార సభకు కూడా ఎనలేని సేవలు అందించారు. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే, సాహిత్య సేవల్లో కూడా మీకు చాలా చొరవ ఉంది. అరవై ఏళ్ల స్వతంత్ర్య భారతదేశంలో వివిధ రంగాల్లో తెలుగువారి ప్రగతి సమీక్షగా, 216 వ్యాసాల అనుశీలన గ్రంథం "వజ్ర భారతికి" మీరు సంపాదకత్వం వహించారు. ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉన్నాయి. "పసిడి" పేరుతో ఆంధ్రప్రదేశ్ స్వర్ణోత్సవాల నేపథ్యంలో యాభై ఏళ్ల తెలుగు భాషా సంస్కృతి, సాహిత్య వికాస పరిణామాల సమీక్షగా 112 వ్యాసాల సంకలనానికి సంపాదకులుగా మీరు వ్యవహరించడం జరిగింది. ఇవన్నీ కూడా మీకు ఎనలేని అనుభవం. ఒక శాసనసభ్యునిగా అనుభవం ఉంది, మంత్రిగా కూడా పని చేశారు. తెలుగు భాషోద్యమ నేతగా, అధికార భాషా సంఘం ఛైర్మన్‌గా, సామాజిక సేవకునిగా ఎనలేని సేవలు అందించారు. మీది కూడా ఒక రాజకీయ కుటుంబం, రాజకీయాలంటే చిన్నప్పట్నుంచి కూడా మీకు అవగాహన ఉంది. అలాంటి ఒక ఉన్నతమైన వ్యక్తి ఇవాళ డిప్యూటి స్పీకర్ కావడం మా అందరికీ చాలా సంతోషం, గర్వకారణం. మనఃస్ఫూర్తిగా మీకు అభినందనలు తెలియజేసుకుంటూ మీరు ఆ ఛైర్‌కు వన్నె తెస్తారు. మీ వల్ల ఆ ఛైర్‌కు వన్నె వస్తుందన్నది నా అభిప్రాయం. ఆవిధంగా భగవంతుడు మీకు అన్నివిధాలా సహకరించాలని కోరుకుంటూ మరొక్కసారి మీకు అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసకొంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః గౌరవ ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారు.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః రాష్ట్ర డిప్యూటీ స్పీకర్‌గా శ్రీ మండలి బుద్ధ ప్రసాద్‌గారు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ శాసనసభాపక్షం తరపున మనఃస్ఫూర్తిగా అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఎల్లప్పుడూ చిరునవ్వుతో హుందాగా

వ్యవహరించే మీరు, డిప్యూటి స్పీకర్‌గా మీ భాధ్యతలను నిష్పక్షపాతంగా నిర్వర్తించి, ఈ శాసన సభ గౌరవాన్ని పెంచుతారని, సభ్యుల హక్కుల్ని కాపాడతారని ఆశిస్తూ, మరొక్కసారి మీకు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ః శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు గారు.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావుః అధ్యక్షా, ఉప సభాపతిగా ఈరోజు మీరు ఎన్నికైనందుకు మా అందరికీ గర్వకారణంగా, ఆనందంగా ఉంది. కృష్ణా జిల్లా వాస్తవ్యులుగా, అవనిగడ్డ నియోజకవర్గం నుంచి మూడుసార్లు శాసనసభ సభ్యునిగా ఎన్నికై, మొదటిసారి శాస నసభ్యునిగా, 2004వ సంవత్సరంలో మంత్రివర్యులుగా, 2014వ సంవత్సరంలో ఉప సభాప తిగా, రెండు దశాబ్దాల రాజకీయ చరిత్రలో ఒక రాజకీయ కుటుంబం పెద్దలు మండలి వెంకట కృష్ణారావు గారి కుటుబం నుంచి మీరు ఈరోజు ఉపసభాపతి కావడమనేది మా అంద రికీ గర్వకారణంగా ఉంది.

'ఈ రాష్ట్రాన్ని కాపాడగలిగే శక్తి, ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళే నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు. ఆయన నాయకత్వంలోనే ఈ రాష్ట్రం కాపాడబడుతుంది. ఈ కష్ట కాలంలో, క్లిష్ట పరిస్థితుల్లో సమర్థులైన నాయకులు ఉండాలి' అని నిర్ణయాన్ని తీసుకుని, తెలుగుదేశం పార్టీలో చేరి, కేవలం 18 రోజుల్లోనే అవనిగడ్డ ప్రాంతం నుంచి శాసనసభ్యులుగా మీరు ఎన్నిక కావడం జరిగింది. అదేవిధంగా, ఉపసభాపతి ఎన్నిక వచ్చినప్పుడు, సమర్థులైన నాయకులు ఉండాలి, సభాపతికి తోడు సమర్థులైన ఉపసభాపతి ఉండాలి అని శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు తీసుకున్న నిర్ణయాన్ని, మేమందరం కూడా అభినందిస్తున్నాం. గర్వపడుతున్నాం. ఇవ్వాళున్న పరిస్థితుల్లో, అందరూ కలసి రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళాల్సిన పరిస్థితిలో చక్కగా సభను ముందుకు తీసుకువెళ్ళడమే కాకుండా..., తెలుగుభాష పట్ల మీకు మక్కువ ఉన్నందున, సభ నిర్వహణలోగానీ, సభలో ఇచ్చే బులెటిన్స్‌లో గానీ, తెలుగుని తప్పనిసరిగా ఉపయోగిస్తారనీ... ఎందుకంటే, భాషా సంఘం అధ్యక్షుడిగా మీరు తెలుగు భాష పట్ల, తెలుగు సంస్కృతి పట్ల, కూచిపూడి నాట్యం పట్ల, సంపాదకునిగా మీరు ఎనలేని సేవ చేశారు. కృష్ణా జిల్లాలో చిట్టచివరి నియోజకవర్గం మీదే కాబట్టి, ఆ కృష్ణాజిల్లా రైతాంగానికి నీరందించే విషయంలో గానీ, పులిచింతల ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తవ్వాలనే తాపత్రయం గానీ మీకున్నదని మాకందరికీ తెలుసు. మీ నాయకత్వంలో సభనిర్వహణలో అన్ని విధాలా మీకు అండగా ఉంటామని, భగవంతుడు మీకు అన్నివిధాలా శక్తి, సామర్థాలను అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : శ్రీ జ్యోతుల నెహ్రూ గారు...

శ్రీ జ్యోతుల నెహ్రూః అధ్యక్షా, ఈ నూతన శాసనసభకు మీరు ఉపసభాపతిగా ఎన్నికైనందుకు ప్రత్యేకంగా మీకు నా తరపున, మా పార్టీ తరపున అభినందనలు తెలియజేసుకుంటూ, ముఖ్యంగా మీలాంటి వ్యక్తి ఆ స్థానంలో కూర్చుంటే, ఆ స్థానానికే ఒక విశిష్టత వస్తుందనే పరిపూర్ణ నమ్మకం నాకు ఉంది. ఎందుకంటే, మీది రాజకీయ నేపథ్య కుటుంబం అనేదానికంటే, సేవాసాంప్రదాయాలు నేపథ్యంగా వచ్చిన కుటుంబంగా చెప్పవచ్చు. మీ కుటుంబాన్ని నేను చాలా దగ్గరగా చూశాను. ఆంధ్రభాషను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలనే తపనతో మీరు వ్యవహరించే తీరు ఈ సభకు పూర్తిగా సహకరిస్తుందని నేను మనస్ఫూర్తిగా భావిస్తున్నాను. ఎందుకంటే సభ ప్రొసీడింగ్స్‌గానీ, మనం మాట్లాడే విధానంగానీ, బిల్లులుగానీ, మీ ఉవాచకు అనుగుణంగా తెలుగు భాషలో ఉండేవిధంగా, ఈ సభాసాంప్రదాయాలను నిర్వర్తించాలని ప్రత్యేకంగా మిమ్మల్ని కోరుకుంటూ, మీ ఆశయం కూడా అదేనని నేను భావిస్తూ, మరొక్కసారి మీకు మా శుభాభినందనలు తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః శ్రీ అప్పారావు గారు....

శ్రీ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ః డిప్యూటీ స్పీకర్‌గా ఇప్పుడే ఎలక్ట్ అయిన శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గారు మాకు చాలా కాలంగా స్నేహితులు. మేమిద్దరం 2004 నుండి 2009 వరకు ఎమ్మెల్యేలుగా ఉన్నాం. మరి ఆ రోజుల్లో వారు నాకు ఎన్నో సూచనలూ, సలహాలు ఇచ్చేవారు. కృష్ణాజిల్లాలో ఆయనకు ఎవరూ శత్రువులు లేరు. అటువంటి మహానుభావుడ్ని డిప్యూటీ స్పీకర్‌గా సెలక్ట్ చేసినందుకు, నేను నా తరపునా, మాపార్టీ తరపునా ధన్యవాదాలు తెలుపుతున్నాను. రాబోయే రోజుల్లో మాకూ, మావాళ్ళకూ మాట్లాడడానికి అవకాశం ఇస్తూ, సహకరించాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః శ్రీ రక్షణ నిధి గారు....

శ్రీ కె. రక్షణ నిధి ః అధ్యక్షా, ఈరోజు ఉపసభాపతిగా ఎన్నికైనందుకు ముందుగా మనస్ఫూర్తిగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మాపార్టీ అధ్యక్షులు శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారు పోటీ పెట్టకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించినందుకు, మరొక్క సారి వైఎస్సార్‌సీపీ పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను కృష్ణాజిల్లా తిరువూరు ఎమ్మెల్యేగా ఉన్నాను. మా కృష్ణాజిల్లాకు ఈ ఉపసభాపతి పదవి ఇచ్చినందుకు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, గతంలో శ్రీ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారి సమయంలో, మనము కాంగ్రెస్

పార్టీలో కలిసి పనిచేశాం. పెద్దలుగా  మీరంటే మాకు చాలా గౌరవం ఉంది. మీ మనస్సాక్షి తెలిసిన వ్యక్తిగా, మీరు తప్పకుండా కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులకు, మా అందరికీ కూడా మా నియోజకవర్గ సమస్యల గురించి మాట్లాడడానికి అవకాశం కల్పిస్తారని ఆశిస్తూ, మరొక్కసారి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్  డిప్యూటీ స్పీకర్ : గౌరవనీయులు శ్రీ యనమల రామకృష్ణుడు గారు....

శ్రీ యనమల రామకృష్ణుడు : గౌరవనీయులు ఉపసభాపతి గారికి, ఈరోజున మీరు ఉపసభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు మనస్ఫూర్తిగా మిమ్మల్ని అభినందిస్తున్నాను.  మీరు బాగా అనుభవం ఉన్నటువంటి వ్యక్తులు. మీరు అనేక ఉద్యమాల్లో పాల్గొని ప్రజల మనసులు తెలుసుకున్న మనిషి, ఒక శాసనసభ్యుడిగా, ఒక మంత్రిగా అన్నింటికంటే ముఖ్యంగా, రీసెంట్‌గా జరిగిన సమైక్యాంధ్ర ఉద్యమంలో తెలుగువాళ్ళందరు కలిసి ఉండాలని, మీరు కూడా ఒక ఉద్యమం నడిపించారు. ఆ ఉద్యమంలో భాగంగా నేను కూడా మిమ్మల్ని కలుసుకోవడం జరిగింది.  అదేవిధంగా తెలుగు భాషను పునరుద్ధరించాలన్న ఉద్దేశంతో అన్ని సందర్భాల్లో కూడా తెలుగు భాషకు, తెలుగు సంస్కృతికి ప్రాముఖ్యత ఉండాలని మొదటినుంచి వాదించిన వారిలో మీరు కూడా ఒకరు. అందుచేత తెలుగు భాషకు గానీ, తెలుగు ప్రజలకు గానీ మీరు సన్నిహితులు.  ఈరోజు ఉపసభాపతిగా మీరు ఎన్నికైన తరువాత సభకే ఒక ఆదర్శంగా ఉందనేది అందరి భావన. డీసెన్సీ, డెకొరమ్, డిగ్నిటీ ఈ మూడింటినీ ఖచ్చితంగా మెయిన్‌టెయిన్ చేస్తారని భావిస్తున్నాను. అదేవిధంగా సభ్యులందరూ కూడా సమాన అవకాశాలు అడుగుతారు. ఇది సహజంగా జరిగే విషయమే. మనకున్న పరిస్థితుల్లో ఉపసభాపతిగా రూల్స్‌కు, రెగ్యులేషన్స్‌కు, సభా సాంప్రదాయాలకు అనుగుణంగా పనిచేస్తారని ఆశిస్తున్నాను. మీకున్న అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని మా పార్టీ అధ్యక్షులు మిమ్మల్ని ఉపసభాపతిగా ఎంపిక చేశారు. ఆ అనుభవంతో మీరు సక్సెస్‌ఫుల్ ఉపసభాపతిగా పేరుగాంచగలరని మిమ్మల్ని ఎంపిక చేయడం జరిగింది. అదేవిధంగా ఈనాడు మన శాసనసభ సమావేశాల్లో, సభాపతి కంటేకూడా ఉపసభాపతికే ఎక్కువ పని ఉంటుంది. అందుచేత దానిని మీ అనుభవంతో ఒక ప్రత్యేకతను చూపిస్తూ, ఈ శాసనసభను ఒక ప్రత్యేక శాసనసభగా నడుపుతారని అశిస్తూ, నా తరఫున శుభాకాంక్షలు తెలియపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: గౌరవ ముఖ్యమంత్రి సభానాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు, గౌరవ శాసనసభ్యులందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు. ఈ రోజు అత్యున్నతమైన ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

ఈ మహత్తర అవకాశాన్ని నేను ఊహించకుండా ప్రతిపాదించి ఈ నవ్యాంధ్రప్రదేశ్‌లో తొలి ఉపసభాపతిగా నన్ను ఎంపిక చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి సభానాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, ఏకగ్రీవంగా ఎన్నిక జరగడానికి సహకరించిన ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

ఈ శాసనసభలో పెద్దలు నా గురించి కొన్ని విషయాలు చెప్పడం జరిగింది. సభాపతి డా.కోడెల శివప్రసాద్ గారి సహకారంతో వారి అభిప్రాయాలు తీసుకుంటూ, వారికి సహకరించి ఈ సభను ముందుకు తీసుకొనివెళతానని మనవి చేస్తూ, నాకున్న అవకాశంలో సభ్యులందిరికీ ఏ విధమైన అపోహలు రాకుండా నా విధులను నిర్వహిస్తానని హామీ ఇస్తున్నాను. సభ్యులు ఏ పక్షం వారైనా అందరినీ సమాన దృష్టితో చూస్తూ న్యాయం కలిగేటట్లు అన్ని విధాల ప్రయత్నం చేస్తాను. సభలో నేను నిష్పక్షపాతంగా వ్యవహరిస్తాను. సభ్యులందరూ సహకరించి ఈ సభ హుందాతనాన్ని, గౌరవాన్ని కాపాడటంలో తోడ్పడుతారని ఆశిస్తున్నాను. సభ్యులందరూ ఒకరికొకరు సహకరించుకుంటూ ఈ సభ హుందాగా, రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడేట్లు కొనసాగించడంలో మరియు విజయం సాధించడంలో మీ అందరి ఆశీస్సులు, సహకారం ఉండాలని కోరుకుంటున్నాను.

రేపటి నుంచి, 'కూర్చోండి, నిశ్శబ్దంగా ఉండండి, మాట్లాడండి' అనే మూడు, నాలుగు పదాలు మాత్రమే ఇక్కడి నుంచి పలికే అవకాశముంది. శాసనసభ్యుడిగా గతంలో రెండు పర్యాయాలు పనిచేయడం జరిగింది. ఈ రోజు కొత్త శాసనసభ్యులు ఇక్కడకు వచ్చారు. కొద్ది నిమిషాలు నా అనుభవాన్ని మీకు తెలియజేయాలని అనుకుంటున్నాను.

1972వ సంవత్సరంలో మా నాన్న గారు శ్రీ మండలి కృష్ణారావు గారు సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రిగా ఇదే సభలో ప్రవేశించారు. ఆ తరువాత వారు విద్యామంత్రిగా పని చేశారు. అప్పుడు గ్యాలరీ నుంచి ఈ సభా కార్యక్రమాలు చూస్తూ ఉండేవాడిని. ప్రశ్నోత్తరాలు శాసనసభకు ఆయువు. ప్రశ్నోత్తరాల ద్వారా ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొనిరావడం, అలాగే ప్రభుత్వ ఆలోచనలను ప్రజలకు చేరవేయడానికి ఎంతో ఉపకరించే అంశం. ఆ రోజుల్లో మా నాన్న గారు రాత్రి 11, 12 గంటల వరకు ప్రశ్నలపై అధికారులతో కలిసి చాలా కసరత్తు చేస్తుండేవారు. ఇవన్నీ నేను గమనించే వాడిని. ఆనాడు ప్రతిపక్షం సంఖ్యాపరంగా చాలా బలహీనంగా ఉండేది. కాని ఉద్ధండులైన నాయకులుండేవారు. పుచ్చలపల్లి సుందరయ్య, గౌతు లచ్చన్న, వావిలాల గోపాలకృష్ణయ్య లాంటివారు, వారికున్న అపారమైన అనుభవంతో ప్రశ్నలను సంధిస్తుంటే మంత్రులు ఉక్కిరిబిక్కిరి అవుతుండే వారు. వారికి తగిన విధంగా సమాధానం చెప్పాలని మంత్రులు పరిశ్రమిస్తూండేవారు. నేను మంత్రి అయిన తరువాత మా ప్రశ్న ఉందని అధికారులు నా దగ్గరకి వచ్చేవారు. వాయిదా తీర్మానాలను చూసి ఈరోజు సభ

జరగదు, మీరు వెళ్ళవచ్చని చెప్పేవాడిని. ఒకవేళ సభ జరిగి, నేను సమాధానం ఇస్తే, సభ్యులకు ఉపశమనం ఉండేది కాదు. అంటే రాను రాను సభ ఎలా దిగజారిపోయిందో అనటానికి నేను ఈ విషయాన్ని ప్రస్తావిస్తున్నాను.

నవ్యాంధ్రప్రదేశ్‌లో ఈ ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఒక ప్రతిష్ఠాత్మక సభగా చరిత్రలో నిలిచే విధంగా నిలబడాలని నేను మనసారా కోరుకుంటున్నాను. ఆ విధంగా అందరూ ఆదర్శప్రాయమైన శాసనసభ్యులుగా మెలిగి ఈ శాసనసభ గౌరవాన్ని మరింతగా పెంపొందించాలని మీకందరకు నేను మనవిచేసుకుంటున్నాను. పదమూడవ శాసనసభ ఒక విషాద అధ్యయనం. ఆ శాసనసభలో ఉన్న శాసనసభ్యులందరూ ఎంత ఆవేదన చెందారో చెప్పడానికి వీలులేదు. మేము అలాంటి శాసనసభలో ఉన్నాం. మీకందరకూ నేను మనవిచేసేదేమిటంటే, మన పదవీకాలం ముగిసేటప్పటికీ ఈ శాసనసభలో మేము సభ్యులుగా ఉన్నామని సగర్వంగా చెప్పుకొనే విధంగా మనం వ్యవహరించాలని మీకందరకూ నేను విన్నవించుకుంటున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

మనం ప్రశ్నోత్తరాల కార్యక్రమానికి అడ్డుతగలకుండా సద్వినియోగం చేసుకొని ప్రజల సమస్యలను పరిష్కారం చేయడానికి ప్రయత్నించాలి.

రాష్ట్ర విభజన చాలా బాధాకరమైనది, జీర్ణించుకోలేకపోతున్నాను. ఈ రాష్ట్ర విభజన వల్ల ఎన్ని సమస్యలు తలెత్తాయో చెప్పడానికి వీలులేదు. ఆ సమస్యలన్నీ కూడా సభ సజావుగా సాగి, చర్చలు అద్భుతంగా జరిగి ఉంటే వెలుగులోకి వచ్చేవి. వాటిని ఏ విధంగా మనం పరిష్కరించుకోవాలని అటు పాలకపక్షం, ఇటు ప్రతిపక్షం కూర్చొని ఉంటే బాగుండేది. రాజకీయ వైరాలు ప్రక్కకు పెట్టి, అటు పాలకపక్షం, ఇటు ప్రతిపక్షం ఒక సమన్వయ దృక్పథంతో వ్యవహరిస్తూ, ఉన్నతమైన విలువల్ని ఈ సభ ద్వారా అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన పదవులు శాశ్వతం కాదు. మనం పదవులలో ఉన్నప్పుడు మనం సంతృప్తిగా ప్రజాసేవ చేశామా, ప్రజలకు మనం ఏ విధంగా ఉపకరించాం, మమ్ములను ప్రజలు గుర్తుపెట్టుకుంటూన్నారా, లేదా అనేది మాత్రం మనం గమనించాల్సి ఉంది. ఇది చాలా సంక్లిష్టమైన సమయం. 'ఇది ముళ్లకిరీటం' అని గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. భారతదేశంలో అత్యున్నత రాష్ట్రంగా తీర్చుదిద్దుకోవాల్సి ఉంది. దానికి ప్రతిపక్షనేత శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారి సహకారం కూడా కావాలి. తెలుగువారు శక్తి సంపన్నులు, శ్రమజీవులు, ఎక్కడికైనా వెళ్ళి బంగారం పండించగల శక్తివంతులు మన వాళ్లు. వారి శక్తిని మనం సద్వినియోగం చేసుకొని, వారికి తోడ్పాటు ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంది. శాసనసభ్యులు జాతి ప్రయోజనాలకు సంరక్షకులు.

నేను చిన్నప్పుడు కరుణశ్రీ గారి ఒక పద్యం చదివాను 'కాకి చేసుకున్న కర్మమేంటి, కోయిల చేసుకున్న పుణ్యమేంటి, మధుర బాష వలన మర్యాద ప్రాప్తించు' అని వారు వివరించారు. గత శాసనసభ ఎన్నికల తరువాత శాసనసభలోనూ, లోక్‌సభలోనూ ఎవరైతే వాచాలత్వాన్ని ప్రదర్శించి, ప్రసారమాధ్యమాల ముందు ఇష్టారాజ్యంగా మాట్లాడారో వారందరినీ ప్రజలు ఓడించారని కొంతమంది రాజకీయ విశ్లేషకులు చెప్పారు. ఇది గుర్తించవలసిన గొప్ప అంశం.

(సభ్యులు బల్లలు చరిచారు)

అంటే నిర్మాణాత్మకమైన దృక్పథంతో ఆలోచించే వారికే ప్రజలు పట్టం కడతారు. నిర్మాణాత్మక దృష్టితో, మంచి భావనలతో చెబితే ప్రభుత్వం కూడా స్వీకరిస్తుందని నాకు తెలుసు. నా బయోడేటా చూస్తే ముఖ్యమంత్రి గారు బహుశా ఈ పదవి ప్రతిపక్షం వారికిచ్చారా! అని చాలా మంది అనుకుంటారు. ఎందుకంటే నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నా పోరాటమంతా తెలుగుదేశం పార్టీతోనే జరిగింది. నేను వ్యక్తిగతంగా ఎప్పుడూ మాట్లాడలేదు. కేవలం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి మాత్రమే ప్రయత్నం చేశాను.

రెండవది ఏమిటంటే ఒక్కొక్క ప్రభుత్వం వారి వారి ప్రాధాన్యతలను బట్టి కొన్ని కొన్ని అంశాలకు ప్రాధాన్యమిస్తుంది. శాసనసభ్యులుగా మనం వాటిని అందిపుచ్చుకోవాలి. ఉదాహరణకు చెప్పాలంటే చంద్ర బాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు సంపూర్ణ అక్షరాస్యతా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. దానికి గాను ఒక్కొక్క నియోజకవర్గంలో ఆయా శాసనసభ్యులను అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఆ సమయంలో రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలోనూ జరగని విధంగా మా అవనిగడ్డ నియోజకవర్గంలో ఆ కార్యక్రమాన్ని ఒక ఉద్యమ రూపంగా మేము అమలు చేయడం జరిగింది. ఒక రోజు సంపూర్ణ అక్షారాస్యతా కార్యక్రమం అమలు గురించి సభలో చర్చ జరుగుతున్నది. ప్రతిపక్షంలో వున్న సభ్యులందరూ ఆ సమయంలో వెళ్లిపోయారు. కాని నాకున్న ఆసక్తి మేరకు ప్రతిపక్ష పార్టీలలో నేను ఒక్కడినే సభలో వున్నాను. ఆ రోజున మా నియోజకవర్గంలో అమలు చేసిన అక్షరాస్యతా కార్యక్రమం గురించి, ఇంకా ఆ కార్యమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి నేను ప్రసంగిస్తే, అప్పటి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు గారు సమాధానమిస్తూ బుద్ధ ప్రసాద్ గారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని చెప్పడం, పైగాప్రతిపక్ష శాసనసభ్యుడిని ఆదర్శంగా తీసుకోమని ఆయన చెప్పడం వారి పార్టీ సభ్యులతో పాటుగా ఆ రోజున సభలో ప్రకంపనలకు దారితీసింది. బుద్ధ ప్రసాద్ గారు చంద్రబాబు గారితో లాలూచీ పడినట్లుగానూ, పార్టీ మారుతున్నట్లుగా కూడాఒక పత్రికలో వచ్చింది కూడా. ఇది నేను ఎందుకు చెబుతున్నానంటే

ప్రభుత్వం చేపట్టిన పథకాలను మనం సక్రమంగా అమలు చేస్తే పాలకపక్షం, ప్రతిపక్షం అన్న తేడాలేకుండా ప్రజలు మనలను ఆదరిస్తారని ప్రభుత్వాలు కూడా హర్షిస్తాయని, అలాంటి నాయకత్వాలు మనకున్నాయని హృదయపూర్వకంగా మనవి చేసుకుంటూ నా శాయశక్తులా ఈ సభా గౌరవాన్ని పెంపొందించడానికి ప్రయత్నం చేస్తాను.

మహామహులు ఉప సభాపతులుగా ఈ సభలో పని చేశారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు పసల సూర్య చంద్ర రావు గారు ఉప సభాపతిగా పని చేశారు. విశేషమేమంటే ఉప సభాపతిగా ప్రతిపక్షాలు బలపరచిన ఆయన ఎన్నికయారు ఆ రోజుల్లో. 1956లో ఉప సభాపతిగా రాజకీయ భీష్ముడు కల్లూరి సుబ్బారావు గారు పని చేశారు. అలాంటి మహామహులతో పోల్చుకోవడానికి తగిన రాజకీయ అనుభవం లేని వాణ్ణి. అలాంటి అవకాశం నాకు ఈ రోజున చంద్ర బాబు నాయుడు గారు కల్పించారు. వారందరినీ దృష్టిలో పెట్టుకొని నేను కూడా ఈ శాసనసభా సాంప్రదాయాలను పెంపొందించడానికి నా శాయశక్తులా కృషి చేస్తాను. ఆ విషయంలో ప్రధాన ప్రతిపక్షం కూడా నాకు సహకరిస్తుందన్నవిశ్వాసం నాకుంది. నా ఏకగ్రీవ ఎన్నికకు వారు కూడా తోడ్పడ్డారు కాబట్టి ప్రత్యేకించి వారికి కూడా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

(మీరు మా వైపు కూడా చూడాలి సార్ అంటు ప్రధానప్రతిపక్షం వైపు నుంచి వ్యాఖ్యానాలు వినిపించాయి.)

రేపట్నుంచి తప్పకుండా చూస్తాను.

మీ అందరి సహకారాన్ని నేను కోరుకుంటూ ప్రతిష్టాత్మకమైన సభగా మన సభను తీర్చిదిద్దుకోవటంలో మనందరం కూడా పాలు పంచుకొని, ఈ సభ పదవీ కాలంలో మనం ఈ సభలో వున్నామని సగర్వంగా చెప్పుకునే రీతిలో ఈ సభను మనం నడుపుకోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Now let us take up the Government Bill.

I request the Chief Minister to move the motion for introduction of the Andhra Pradesh Public Employment (Regulation of age of superannuation) (Amendment) Bill, 2014.

SRI NARA CHANDRABABU NAIDU (Chief Minister): Speaker Sir, I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Public Employment (Regulation of age of superannuation) (Amendment) Bill, 2014.”

MR.SPEAKER: Motion moved. The question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Public Employment (Regulation of age of superannuation) (Amendment) Bill, 2014.”

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR.SPEAKER: Now, I request the Minister for Finance & Legislative Affairs to move the motion for suspension of rules.

SRI YANAMALA RAMAKRISHNUDU (Minister for Finance & Legislative Affairs): I beg to move:

“That under Rule 358 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly that Rules 97 & 98 under second proviso may be suspended in their application to the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2014.

MR.SPEAKER: Motion moved. The question is:

“That under Rule 358 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly that Rules 97 & 98 under second proviso may be suspended in their application to the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2014.”

(Pause)

The motion was adopted and Rules 97 & 98 under second proviso were suspended.

MR.SPEAKER: I request the Chief Minister to move the motion for taking into consideration the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation ) (Amendment) Bill, 2014.

SRI NARA CHANDRABABU NAIDU (CHIEF MINISTER): Sir, I beg to move:

"That the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation ) (Amendment) Bill, 2014 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now discussion on the Bill.

శ్రీ ఎన్.చంద్ర బాబు నాయుడుః అధ్యక్షా, ప్రభుత్వోద్యోగుల రిటైర్‌మెంట్ వయసును పెంచుతూ ఈ బిల్లును తీసుకురావడం జరిగింది.అధ్యక్షా, లాస్ట్ గ్రేడ్ సర్వెంట్స్‌కు, వర్క్‌మెన్‌కు రిటైర్‌మెంట్ వయసు 60 సంవత్సరాలుండగా గెజి టెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు మాత్రం 58 సంవత్సరాలే వుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు1998లో అన్ని విషయాలు ఎగ్జామిన్ చేసిన తరువాత ఆల్ ఇండియా సర్వీస్ వాళ్లకు కూడా 60 సంవత్సరాలకు పెంచారు. మన దగ్గర మాత్రం గెజిటెడ్, నాన్ గెజిటెడ్ సర్వీస్ వారికి 58 సవత్సరాలే వుంది. ప్రపంచం మొత్తం మీద ఇటీవల లైఫ్ ఎక్స్‌పెక్టెన్సీ కూడా బాగా పెరిగింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ యావరేజ్ చూస్తే ఒక వ్యక్తికి 65 సంవత్సరాల లైఫ్ ఎక్స్‌పెక్టెన్సీ వుందని 2009లో నివేదికలిచ్చింది. మన దగ్గర కూడా ఇండియాలో యావరేజ్ లైఫ్ ఎక్స్‌పెక్టెన్సీ 58 సంవత్సరాలుందని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఎస్టిమేట్ వేయడంజరిగింది. ఇటీవలి కాలంలో ఇవన్నీ రెవ్యూ చేసినప్పుడు భవిష్యత్తులో ఇంకా వయసు పెరుగుతుందని ఒక ఎక్స్‌పెక్టేషన్ ఇచ్చారు. 2011 వ సంవత్సరానికి మగవారైతే 65.8 సంవత్సరాలు, ఆడవారైతే65.1 సంవత్సరాలు, 2021 ఎక్స్‌పెక్టేషన్స్ చూస్తే మగవారికైతే 69.8 సంవత్సరాలు, ఆడవారికైతే 72.3 సంవత్సరాలు. ఇవన్నీ చూసినట్లయితే ఈ రోజున లైఫ్ ఎక్స్‌పెక్టెన్సీ పెరుగుతూ వుంది. ఇలా పెరగడం వల్ల వారి అనుభవాలు కూడా పెరుగుతుంటాయి. అలాంటి వారి అనుభవాలను కూడా మనం ఉపయోగించుకోవాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం చేయడం జరిగింది. ప్రపంచంలో చాలా దేశాలు ఇలాంటి నిర్ణయాలు చేస్తూ ముందుకు పోయారు. కొంతమందికి గవర్నమెంటు సర్వీసుల్లో చాలా అనుభవముంది. అలాంటి వారికి బాగా పని చేసే శక్తి తెలివితేటలు, సామర్థ్యాలున్నాయి. అవన్నీ ఉపయోగించుకుంటే బాగుంటుందన్నది ఒకటి. రెండవదేమంటే అందరికీ చేశారు కాబట్టి వీరిని కూడా ఆ కోవలోకి తీసుకుంటే బాగుంటుందన్నది. ఇప్పుడు కొంతమంది అనుభవజ్ఞులున్నారు. కొంతమంది ప్రొఫెషనల్స్ వున్నారు. ఉదాహరణకు డాక్టర్స్ అయితే దాదాపు పది సంవత్సరాల పాటు చదువుతున్నారు. చదివిన తరువాత డిఫరెంట్ ఆసుపత్రుల్లో వారు పని చేస్తున్నారు. అలాటి అనుభవజ్ఞులైన వారి సర్వీసులను మనం 58 సంవత్సరాల తరువాత కోల్పోతున్నాము. వారు ఇక్కడ రిటైర్ అయిన తరువాత ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరి దాదాపు ఐదు పది సంవత్సరాలు బ్రహ్మాండంగా పని చేసి వారి సేవలు అక్కడ అందించే పరిస్థితి వుంది. ఒకసారి అనుభవం

వచ్చిన తరువాత కింది వారికి లీడర్‌షిప్ అందించడంలోనూ నాలెడ్జ్‌ను అందించడంలోనూ తోడ్పడుతుంది. ఈ రోజు రాష్ట్రంలో విభజన జరిగింది. విభజన తరువాత రాష్ట్రంలో అనేక ట్రిబ్యునల్స్, హైకోర్ట్స్‌లో అనుభవజ్ఞులైన వారుంటే కరెక్ట్‌గా అన్నీ ప్రొజెక్ట్ చేసే పరిస్థితి వుంటుంది. రాష్ట్ర హక్కుల్ని కూడా కాపాడే పరిస్థితి వస్తుంది. ఇంకొకపక్క చూస్తే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు హేమానంద్ బిస్వాల్ గారితో ఒక కమిటీని వేశారు. వారు ఒక అసెస్మెంట్ చేశారు. సీనియర్ సిటిజెన్స్ ఎవరైతే వున్నారో వారు 2001లో 7.5 శాతముంటే 2026 నాటికి వారి శాతం 12.4కు పెరుగుతుందనిఅసెస్ చేశారు. అదేవిధంగా 2050 నాటికి 60 సంవత్సరాల వారి శాతం 326కు పెరుగుతుందని, అదేవిధంగా80 సంవత్సరాల వారి శాతం 700కు పెరుగుతుందని పేర్కొంటూ రిటైర్‌మెంట్ వయసును 60 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలకు పెంచమని కూడా ఆ కమిటీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారికి ఒక రెకమెండేషన్ కూడా చేయడం జరిగింది. ఇవన్నీ కూడా మనకు కొన్ని ఉదాహరణలు. అందుకనే ఇవన్నీ ఆలోచించిన తరువాత ప్రభుత్వోద్యోగుల రిటైర్‌మెంట్ వయసును మనం కూడా 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలకు పెంచుతున్నాము. అంతే కాకుండా ఈ రోజున ఉద్యోగస్తులనే వారు గవర్నమెంటుతో కలిసిపని చేయాల్సిన అవసరముంది. అటు ప్రభుత్వం, ఇటు ఉద్యోగస్తులు ఇరువురూ కలిసి పని చేస్తే తప్ప మనం అనుకున్న ఫలితాలు రావు. ఇద్దరి మధ్యా ఆ సమన్వయం వుండాల్సిన అవసరముంది. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఉద్యోగస్తులను పూర్తిగా కలుపుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవలసిన అవసరముంది. ఇటీవల రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఉద్యోగుల పాత్ర ఎక్కువగా ఉంటుంది. అందుకే అందరం కలిసి సమిష్టిగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి.

ఆ విధంగా వారి సహాయం పూర్తిగా ప్రభుత్వానికి కావలసిన అవసరమున్నది. ఈ నిర్ణయం చేసేముందు ఇంకా కొన్ని డిమాండ్లు ఉన్నాయి. రాష్ట్ర విభజన జరిగిన సందర్భంలో చాలా రోజులు న్యాయం చేయాలని ఉద్యోగులు అనేక రకాలుగా పోరాడారు. నేను వారిని మనస్పూర్తిగా అభినందిస్తున్నాను. వారు విధులు బహిష్కరించి పోరాటం చేసిన రోజులను సెలవు దినాలుగా ప్రకటించలేదు కాబట్టి ఆ రోజులను వారియొక్క సెలవు దినాలుగా డిక్లేర్ చేయడంతోబాటు వారి సర్వీసులను కూడా రెగ్యులరైజ్ చేస్తానని ఈ సభ ద్వారా హామీ ఇస్తున్నాను.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు ఆరోగ్య సమస్యల గురించి చాలా ఇబ్బందులు పడుతున్నారు. వీరికి హెల్త్ ఇన్సూరెన్స్‌ను వీలైన తొందరగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

అదే విధంగా కంటింజెన్సీ ఉద్యోగులను టెంపరరీగా నియమిస్తున్నారు. వీరిని కూడా రెగ్యులరైజ్ చేయాలనే ఉమాండ్ ఉన్నది. ఈ డిమాండ్ కూడా చాలా అర్థవంతమైనది కాబట్టి

రెగ్యులరైజేషన్ అంశం ప్రభుత్వం పరిశీలనలో ఉన్నది, మానవతా కోణంలో ఆలోచించాల్సిన అవసరమున్నది. అన్నీ ఒకేసారి చేయలేం. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విభజన జరిగింది కాబట్టి ఆర్థిక ఇబ్బందులున్నాయి. రెగ్యులరైజేషన్‌కు సంబంధించి ఒక పద్ధతి ప్రకారం ప్లాన్ చేసి మా ప్రభుత్వం ఏమేం అమలు చేయగల్గుతుందో అవి అమలు చేయడం కోసం తప్పనిసరిగా కృషి చేస్తుంది.

అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు పదవీ విరమణ చేసేనాటికి కూడా వారికి సొంత ఇండ్లు లేక చాలా బాధ పడుతున్నారు. అందువల్ల పదవీ విరమణ చేసిన ప్రతి ఉద్యోగి సొంత ఇంట్లో ఉండే విధంగా ప్రభుత్వం ప్లాన్ చేస్తుందని తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 58 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలకు పెంచడం జరిగింది. దీని గురించి ఈ సభలో ఎవ్వరికీ అభ్యంతరం ఉండదని నేను భావిస్తున్నాను. ఈ సభలోని ప్రతి ఒక్కరూ దీనిని సపోర్ట్ చేయాలని కోరుకుంటూ, తెలుగుదేశం ప్రభుత్వం ఉద్యోగులతో ఫ్రెండ్లీగా ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగులను కలుపుకుంటూ ఈ రాష్ట్ర ప్రగతిని సాధించాల్సిన అవసరముంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొత్తగా ఏర్పడింది కాబట్టి రాజధాని నగరం నిర్మించాలి. అంతే కాకుండా ఎడ్యుకేషన్‌లో, ఎంప్లాయ్‌మెంటులో కూడా చాలా వెనుకబడి ఉన్నాం. మన రాష్ట్రానికి వనరులున్నాయి కానీ ఆర్థిక సంక్షోభం ఉన్నది. ఇవే కాకుండా ఇంకా అనేక రకాల సమస్యలున్న సందర్భంలో ప్రభుత్వ ఉద్యోగులందరినీ సహకరించమని కోరుకుంటూ, వారికి పూర్తిగా అండగా ఉండటానికి మొదటి దశలోనే ఉద్యోగుల పదవీ విరమణ వయసును పెంచడం జరిగింది.

అదే విధంగా నిరుద్యోగులు మా ప్రభుత్వం మీద చాలా ఆశలు పెట్టుకొని వారు కూడా సహకరించారు. నేను వారికి కూడా ఈ సభ నుంచి తెలియజేసేదేమిటంటే ఇంటికొక ఉద్యోగం ఇస్తామని ఇదివరకే చెప్పాను. ఉద్యోగాలు ప్రభుత్వంలోనూ, ప్రైవేటు రంగంలోనూ ఉన్నాయి. ప్రతి ఒక్కరూ పని చేసుకోవలసిన అవసరమున్నది. కొంతమందికి తెలియకపోతే నేను చెప్పలేను. అందరికీ ఉద్యోగాలంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగాలే కాదు ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు జరిగితే అందిరికీ ఉద్యోగావకాశాలు వస్తాయి. గతంలో నా హయాంలోనే ఎక్కువ శాతం ఉద్యోగావకాశాలు వచ్చిన సంగతి మీరందరూ గుర్తు పెట్టుకోవాలి. నేను మళ్లీ మీకు హామీ ఇస్తున్నాను. ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న వివిధ రకాల పోస్టులన్నింటిని త్వరగా భర్తీ చేస్తాను. భవిష్యత్తులో నిరుద్యోగులకు ఉపాధి కల్పించే శక్తి నూరు శాతం తెలుగుదేశం ప్రభుత్వానికున్నది. రాష్ట్రాన్ని పెద్దఎత్తున అభివృద్ధి చేసి ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తెలుగుదేశం పార్టీ విధానం. అదే విధంగా నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగభృతి నెలకు రూ.2000/-లు ఇవ్వడానికి తెలుగుదేశం ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. ఈ నిరుద్యోగ భృతిని వీలైనంత త్వరగా అమలుచేస్తానని తెలియజేస్తూ, ప్రస్తుతం సభలో ప్రవేశపెట్టిన ఉద్యోగుల

పదవీ విరమణ వయసు పెంపు గురించి సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: జ్యోతుల నెహ్రూ గారు.

శ్రీ జ్యోతుల నెహ్రూ: అధ్యక్షా, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.2000/- ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు, చాలా సంతోషం. అయితే ఎప్పటి నుంచి అమలు చేస్తారనేది క్లారిటీగా లేదు కాబట్టి నిరుద్యోగ భృతిని ఈరోజు నుంచే అమలుచేస్తానని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటిస్తే చాలా సంతోషిస్తాం.

MR.SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2014 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote.

There are no amendments to Clauses 2 and 3, Clause 1 - Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is:

"That Clauses 2 & 3, Clause 1 - Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 and 3, Clause 1 - Enacting Formula and Long Title were added to the Bill."

MR.SPEAKER: Now, I request the Chief Minister to move the motion for passing the Bill.

SRI NARA CHANDRABABU NAIDU: I beg to move:

"That the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2014 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2014 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

MR. SPEAKER: Now, tea- break for ten minutes.

**(The House then adjourned at 11.47 AM for Tea Break for ten minutes)**

**స్వల్ప విరామానంతరం సభ తిరిగి మ.12.03 గం.లకు ప్రారంభమైంది**
**గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు**

**----**

MR.SPEAKER: The discussion on motion of thanks continues.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగే ఈ చర్చలో నాకు మాట్లాడటానికి అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు. మొన్ననే ఎన్నికలు జరిగాయి. కొత్త రాష్ట్రమేర్పడింది. కొత్త శాసనసభ సమావేశమైంది. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన శ్రీ నారా చంద్రబాబునాయుడి గారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నాను. గెలుపుకు, ఓటమికి చాలా కారణాలుంటాయి. మొన్న ఎన్నికలు ప్రత్యేకమైన పరిస్థితుల్లో జరిగాయి. బహుశా ఇటువంటి ప్రత్యేక పరిస్థితి ఎన్నడూ జరిగి ఉండదు. సాధారణంగా అధికారంలోనున్న పార్టీ, ప్రతిపక్షంలోనున్న పార్టీలు ఎన్నికలకు పోతాయి. కాని మొన్న జరిగిన ఎన్నికల్లో మాత్రం ఇద్దరూ ప్రతిపక్షంలోనే ఉండి ఎన్నికలకు పోవడం జరిగింది. ప్రభుత్వ వ్యతిరేకత, ప్రజా వ్యతిరేకత మూటకట్టుకున్న కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా ఎగిరిపోయింది. శ్రీ నారా చంద్రబాబు నాయుడి గారికి కొన్ని అంశాలు కలిసొచ్చాయి. మ్యానిఫెస్టోలో తాను బేషరతుగా రైతు రుణాలన్నీ కూడా మాఫీ చేస్తానన్న అంశం, శ్రీ నరేంద్ర మోడీ గారి గాలి, ఇంకా ఇతరత్రా కారణాల వల్ల వారు ప్రతిపక్షం

నుంచి అధికారంలోకి రావడం జరిగింది. మాలో మితిమీరిన విశ్వాసం ఉన్నందున మాకు దెబ్బ తగిలి ఉండవచ్చు. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తమ పార్టీని విజయవంతంగా అధికారంలోకి తీసుకురాగలిగినందుకు ఆయనకు, ఆయన మంత్రివర్గ సహచరులకు మరోసారి అభినందనలు తెలుపుతున్నాను.

ప్రతిపక్షమంటే ప్రతిదీ వ్యతిరేకించేది అన్న సాంప్రదాయం నుంచి మేము బయటికి రాదలచుకున్నాం. మా సహాయసహకారాలు పూర్తిగా అధికారపక్షానికి ఉంటాయి. ఎన్నికల్లో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చండి. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళ్ళండి. అన్ని రకాల సహాయసహకారాలు మేమందిస్తాం. దివంగతనేత మా ప్రియతమ నాయకుడు శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ఎప్పుడూ ఒక మాట అంటూ ఉండే వారు. ఆ మాట నుంచి తనకు స్ఫూర్తి వచ్చిందని, తనెప్పుడు "Tryst with destiny" అని తన ప్రసంగాన్ని ఒక ఉదాహరణగా ఎప్పుడూ చెబుతుండేవారు. స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ గారు "On the eve of independence" మొట్టమొదటగా పార్లమెంటునుద్దేశించి తాను ప్రసంగించిన ఉపన్యాసం గురించి, అది ఎందుకు స్ఫూర్తిని ఇచ్చిందో మా దివంగతనేత ఎప్పుడూ చెబుతూ ఉండేవారు. ఆ ప్రసంగంలో జవహర్‌లాల్ నెహ్రూ గారు మహాత్మాగాంధీ గారిని ఉద్దేశించి కొన్ని వాక్యాలు చెప్పారు. The ambition of the greatest man of our generation is to wipe out every tear from every eye. That may be beyond this, but as long as there are tears and suffering so long as our work unfinished.

నిజంగా తాను బ్రతికినంత కాలం, అధికారం చేపట్టిన తరువాత ఆ దిశగానే తాను అడుగులు వేశారు. ప్రతి పేద వాడికి కూడా అవకాశం ఎక్కడైతే ఉంటుందో, ప్రతి పేదవాడికి ఆ అవకాశం రావాలి. అర్హుడైన, అవకాశమున్న ప్రతి పేదవాడికి మేలు జరగాలి. కులాలు, మతాలు, రాజకీయాలు, పార్టీలు అడ్డు రాకూడదు. ప్రతి పేదవాడికి మంచి జరగాలని సాచురేషన్ పద్ధతిలో మేలు చేయడానికి ఆ దివంగతనేత నడుం బిగించారు.

నిజంగా తన పరిపాలనంతా శాచురేషన్ పద్ధతిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ మంచి చేయగలిగాడు. 17 లక్షలు ఉన్న పెన్షన్లను ఆ దివంగత నేత రాజశేఖరరెడ్డి గారి హయాంలో 71 లక్షలకు తీసుకెళ్లగలిగారు. అంతవరకు సంవత్సరానికి రెండున్నర లక్షల గృహాలను కూడా నిర్మించలేని స్థితిలో ఉన్న పరిస్థితి నుండి సంవత్సరానికి 10 లక్షల గృహాలను నిర్మించే పరిస్థితిలోనికి తీసుకుపోగలిగారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని ఆ దివంగతనేత తాపత్రయపడ్డారు. రేషన్ కార్డు దొరకని స్థితిలో ఉన్న పరిస్థితి నుండి ఆ దివంగతనేత వచ్చిన తర్వాత దాదాపుగా కోటి 20 లక్షలు ఉన్న రేషన్ కార్డులను 2 కోట్ల 35 లక్షలకు తీసుకుపోగలిగారు. ఇలా ప్రతి విషయంలోనూ ఆ దివంగత నేత అర్హత ఉన్న అవసరమైన ప్రతి పేదవాడికి శాచురేషన్ పద్ధతిలో మేలు చేయడానికి నడుంబిగించాడు. ప్రస్తుతం ఉన్న అధికారపక్షం కూడా అదే స్ఫూర్తిని చూపిస్తుందని, అదే మంచిని ప్రతి పేద వాడికి చేస్తుందని,

మ్యానిఫెస్టోలో మీరు చెప్పిన ప్రతి హామీని నెరవేరుస్తారని మనస్ఫూర్తిగా నమ్ముతూ మరొక్కసారి మీ అందరినీ  అభినందిస్తూన్నాను.

గవర్నర్ గారి ప్రసంగంలో కొన్ని మాటలను మనమంతా విన్నాము. విభజన విషయంగా జరిగిన నష్టాన్ని అన్యాయాన్ని గవర్నర్ గారు తన స్పీచ్‌లో ప్రస్తావించారు. కనీసం ఇప్పటికైనా ఆ నష్టాన్ని గుర్తించారు, సంతోషం. కారణమేమంటే విభజన జరుగుతున్నప్పుడు మేమంతా మొత్తుకున్నాం.  ఓటు వేయొద్దండీ.. ఇచ్చిన లేఖను వెనక్కుతీసుకోండి అని చాలా ప్రాధేయపడ్డాం. కానీ బాధ ఎక్కడనిపిస్తుందంటే అన్యాయం జరుగుతోందని తెలిసినా కూడా అదే బిల్లుకు ఓటేసి మరీ బిల్లు పాసయ్యే విధంగా చేసిన వైనాన్ని చూసినప్పుడు బాధనిపిస్తుంది. మళ్లీ అదే పరిస్థితి  గవర్నర్ గారి ప్రసంగంలో కూడా అన్యాయం జరిగిందని చెబుతున్నప్పుడు, కనీసం ఇప్పటికైనా గుర్తించారన్నది తెలుసుకొని సంతోషిస్తున్నాము.

గవర్నర్ గారి ప్రసంగంలోని పేజీ నెం.4 ను గమనించినట్లయితే.. "Sadly the last decade had also witnessed several lost opportunities on the fiscal front for the State,  particularly in the domain of allocation of natural resources and failure in optimizing the public finances as well as arresting leakages of public revenue..

"In order to make people understand the severity of the financial and opportunity loss during  last decade, my Government has decided to bring out white papers on key sectors."

దీని సారాంశం ఏమంటే చంద్రబాబు నాయుడు గారు అధికారం నుండి తప్పుకున్న తర్వాత గత 10 సంవత్సరాల కాలంలో పరిస్థితి చాలా ధారుణంగా తయారైయ్యింది. ఆంధ్ర రాష్ట్రం పరిస్థితి చాలా అన్యాయంగా తయారైపోయిందని చెప్పుకొచ్చారు. దీనిని చూపించడానికి వైట్ పేపర్స్‌ని కూడా రిలీజ్ చేస్తామని చెబుతున్నారు.  మామూలుగా గవర్నమెంటు బాగా పని చేసిందా, లేదా Health of the economy of the State ఎలా ఉంది అని ఏదైనా అసెస్ చేయాలంటే మామూలుగా కొన్ని పెరామీటర్స్ ఉంటాయి. ఆ పెరామీటర్స్‌లో.. గ్రోత్ రేటు అంటారు, పర్ క్యాపిటా ఇన్‌కం అంటారు, రెవెన్యూ  సర్‌ప్లస్ అంటారు, అసెట్స్ లైబులిటీస్ రేషియో అంటారు, జీడీపీ అంటారు, Total Outstanding Liability  in the percentage of GDP అంటారు, Human Development Index అంటారు. ఇలా రకరకాల పెరామీటర్స్‌ని కన్సిడర్ చేసి, ఆ 10 సంవత్సరాల కాలంలో నిజంగా ఎలా జరిగింది, అధికార పార్టీ సభ్యులు ఇంతకు ముందు ప్రస్తావించినట్లుగా చాలా అన్యాయమైన పరిస్థితుల్లోకి రాష్ట్రం వెళ్లిపోయిందా, దానికంటే ముందు చంద్రబాబు నాయుడు గారు పరిపాలించినప్పుడు చాలా గొప్పగా పరిపాలించారా అని అసెస్ చేయడం కూడా చేస్తారు.

నేను చెబుతున్న పెరా మీటర్స్‌ని ఒక్కసారి గమనిస్తే, మొట్టమొదటగా గ్రోత్ రేటు గురించి కాస్త సమయం తీసుకొని చెప్పదల్చుకున్నాను. 1984 నుండి 1994 వరకు అంటే చంద్రబాబు నాయుడు గారి పరిపాలన కన్నా 10 సంవత్సరాల ముందు, ఆ తర్వాత 1994 నుండి 2004 వరకు చంద్రబాబు నాయుడు గారు పరిపాలించారు. ఆ తర్వాత 10 సంవత్సరాలు అంటే 2004 నుండి 2014 వరకు ఈ మూడు దశాబ్దాలను గురించి ఒక్కసారి పరిశీలించినట్లయితే.. మామూలుగా Gross value of Domestic Products జీడీపీ అంటారు. అది క్యాలుక్యులేట్ చేయడానికి గ్రాస్ వాల్యు ఆఫ్ వ్యవసాయ ఉత్పాదనలు, గ్రాస్ వాల్యూ ఆఫ్ ఇండస్ట్రీ, గ్రాస్ వాల్యూ ఆఫ్ సర్వీసెస్ ఈ మూడింటిని కూడా కలిపితే జీడీపీ అంటారు. ఈ జీడీపీ పెరిగిందా తగ్గిందా అని లెక్కించి ఆ 10 సంవత్సరాల్లో వెనక్కు పోయిందా ముందుకు పోయామా అనేది అసెస్ చేస్తారు.

1984 నుంచి 1994 వరకు 10 సంవత్సరాలు అంటే చంద్రబాబు నాయుడు గారి పరిపాలన కన్నా ముందు సగటు వార్షిక అభివృద్ధిరేటు భారత దేశంలో మొత్తం 5 శాతం ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో 5.38 శాతంగా రిజిస్టర్ అయ్యింది. అదే విధంగా చంద్రబాబు నాయుడు గారి హయాంలో 1994 నుండి 2004 వరకు చూస్తే దేశంలో 6.21 శాతం ఉంటే చంద్రబాబు నాయుడు గారి హయాంలో 5.72 శాతంగా రిజిస్టర్ అయ్యింది. అంటే అంతకు ముందు 1984-94 మధ్య కాలంలో 5.38 శాతమైతే చంద్రబాబు నాయుడు గారి హయాంలో అది 5.72 శాతానికి పెరిగింది. అంటే అర్థమయ్యే భాషలో చెప్పాలంటే 1984-94 మధ్య కాలంలో 53 మార్కులు వస్తే 1994-2004 చంద్రబాబు నాయుడు గారి హయాంలో 57 మార్కులు వచ్చాయని చెప్పొచ్చు. అదే 2004 నుండి 2014 వరకు దేశ సగటు వార్షిక అభివృద్ధి రేటు 7.56 శాతం ఉంటే 2004 నుండి 2014 వరకు ఆంధ్రరాష్ట్ర స్టేట్ జీడీపీ గ్రోత్ రేటు 8.23 శాతంగా రిజిస్టర్ అయ్యింది.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి: అంటే మామూలుగా అర్థమయ్యే భాషలో చెప్పాలంటే శ్రీ చంద్రబాబు నాయుడు గారి కంటే ముందు పందేళ్లు 53 మార్కులొస్తే, అదే చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో 57 మార్కులొస్తే, తరువాత పదేళ్ల కాంగ్రెస్ పరిపాలనలో 82 మార్కులొచ్చాయి.

(ప్రతిపక్షం వైపు సభలో చప్పట్లు)

నేను ప్రస్తావించే అంకెలు అధికారికమైనవే. వివరాలనన్నింటినీ సభ్యులందరికీ ప్రసంగం అనంతరం పంపిస్తాను. అందరూ తెలుసుకుంటే మంచిదని నేను భావిస్తున్నాను. నేను ప్రస్తావించేవన్నీ అధికారిక డాక్యుమెంట్లే. అందులో భాగంగానే నేను కాగ్ రిపోర్ట్స్‌ను, సి.యస్.ఒ. (సెంట్రల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్) రిపోర్ట్స్‌ను, సెస్ రిపోర్ట్స్‌ను, ఆర్.బి.ఐ. రిపోర్ట్స్‌ను, సోషియో ఎకనామిక్ సర్వే ఆఫ్ ఎ.పి. రిపోర్ట్స్‌ను కోట్ చేస్తున్నాను. అన్ని విషయాలు తెలియడం సభ్యులకు

మంచిదని నేను భావిస్తున్నాను. నేను ఇందాక చెప్పిన అంశం సి.యస్.ఒ. రిపోర్ట్‌కు సంబంధించినది. పర్ క్యాపిటా ఇన్‌కం అనేది ఒక పారా మీటర్‌గా భావించి ఒక రాష్ట్రం, ఒక దేశం అభివృద్ధి సాధించిందా, లేదా అని చెప్పేటప్పుడు పారా మీటర్‌ను కొలబద్ధగా మనం పరిగణనలోకి తీసుకుంటాం. పర్ క్యాపిటా ఇన్‌కం అనే సోర్స్ కూడా సి.యస్.ఒ. రిపోర్ట్స్ నందు పేర్కొనబడింది. శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఏ సంవత్సరంలోనైతే అంటే 2004-05వ సంవత్సరంలో పరిపాలనను విడిచిపెట్టారో ఆనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్ క్యాపిటా ఇన్‌కం ఎంతో మనం చూడాల్సిన అవసరముంది. పర్ క్యాపిటా ఇన్‌కం అంటే తలసరి ఆదాయం. అదే విధంగా జి.డి.పి., మైనస్ డిప్రిషియేషన్, నెట్ జి.డి.పి. డివైడెడ్ బై పాపులేషన్ ఈజ్ పర్ క్యాపిటా ఇన్‌కం. 2004-05వ సంవత్సరంలో ఆంధ్ర రాష్ట్రంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పరిపాలన నుండి వైదొలిగి నప్పుడు తలసరి ఆదాయం రూ. 25,321.00 కోట్లు ఉండగా, తరువాత పది సంవత్సరాల కాలంలో అంటే 2004-05 నుంచి 2013-14వ సంవత్సరం వరకు ఉన్న తలసరి ఆదాయం రూ.89,214.00 కోట్లు. అంటే రూ. 25,321.00 కోట్లు ఎక్కడ? పది సంవత్సరాల కాలంలోని తలసరి ఆదాయం రూ.89,214.00 కోట్లు ఎక్కడ? ఆ విషయాన్ని ఒకసారి అధికార పక్షం వైపు ఉన్నవాళ్లు కూడా ఆలోచన చేయాలి. తద్వారా రాష్ట్రం ప్రగతిలో ముందుకుపోయిందా, వెనక్కుపోయిందా అనే విషయం తెలుస్తుంది.

(అంతరాయం)

అధ్యక్షా, ఇందాక అధికార పక్షం వైపు చెప్పిన అన్ని విషయాలను రెండున్నర గంటల పాటు ఓపిగ్గా మేం విన్నాం. అదే మేం మాట్లాడుతున్నప్పుడు మీరు వినడానికి కూడా ఓపికె లేకపోతే ఎట్లా? మా గోడు ఎవరికి చెప్పుకోవాలి? నేను ఎవరినీ కించపర్చే విధంగా మాట్లాడటం లేదు.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, మేం కూడా ఎవరినీ విమర్శిచడం లేదు. ఎందుకంటే కావల్సినటువంటి అంకెలను బేరీజు వేసుకుని హౌస్‌లో ప్రస్తావించడమనేది కరెక్టు కాదు. ప్రతిపక్షనాయకులు జి.యస్.డి.పి. గురించి చెప్పారు. జి.యస్.డి.పి. రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో ఎంతుందో కూడా చెబితే బాగుంటుంది. 2007-08 నుంచి ఆయన మరణించే వరకు ఎంత జి.యస్.డి.పి. ఉంది, అంతకు ముందు ఏ విధంగా ఉంది, పర్ క్యాపిటా ఇన్‌కం ఎంత అనే విషయాన్ని చెబితే బాగుంటుంది. పర్ క్యాపిటా ఇన్‌కం అనేది ఎప్పుడూ పెరుగుతూ ఉంటుంది. కానీ గ్రోత్ రేటు ఎప్పుడూ పడిపోతుంటుంది.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, మేం మాట్లాడిన తరువాత వారిని మాట్లాడమని చెప్పండి.

శ్రీ యనమల రామకృష్ణుడు: ఎప్పటికప్పుడూ సందేహాలను నివృత్తి చేసే హక్కు శాసనసభా వ్యవహారాల మంత్రిగా నాకుంది. గౌరవ ప్రతిపక్ష నాయకులు 2013-14 సంవత్సరపు

అంకెలను కోట్ చేశారు. వై.ఎస్.ఆర్. పార్టీ కూడా ప్రతిపక్షంలోనే ఉన్నట్టుగా వారు చెబుతున్నారు. అంటే శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వాన్ని బలపరుస్తున్నారా, లేక వ్యతిరేకిస్తున్నారా? ప్రతిపక్షనాయకులు ముందు ఒక మాట, తరువాత ఒక మాట మాట్లాడుతున్నారు. ఎన్నికల్లో మేం కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకమని చెప్పి, ఇప్పుడు అంకెల విషయానికొచ్చేసరికి రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో, కిరణ్ కుమార్ రెడ్డి గారి హయాంలోని అంకెలను గురించి చెబుతున్నారు. అంటే కిరణ్ కుమార్ రెడ్డి గారు, మీరు ఒకటేనని మీ మాటలను బట్టి అర్థమౌతోంది.

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారు మీ కామెంట్స్‌లో 2014 నాటి ఎన్నికల్లో మేం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పోటీ చేశామని చెబుతూనే గత పది సంవత్సరాల కాలం నాటి అంకెలను కోట్ చేస్తూ వివరణ ఇస్తున్నారు. నేను అధికార పక్షం వైపు గానీ, ప్రతిపక్షం వైపు గానీ మాట్లాడటం లేదు. మీరు చేసిన ప్రస్తావన గురించే చెబుతున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, మీ మాటలను బట్టి నాకు ఒక అనుమానం వచ్చింది. మీరు స్పీకర్ చైర్‌లో ఉన్నారా, లేక అధికార పక్షం వైపు ఉన్నారా అనే అనుమానం నాకు కల్గింది.

మిస్టర్ స్పీకర్: నేను చైర్ వైపే ఉండి మాట్లాడుతున్నాను.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, పది సంవత్సరాలకు సంబంధించిన అంశాలను, అంకెలను ఎందుకు ప్రస్తావిస్తున్నానంటే అందుకు ప్రధాన కారణం కూడా ఉంది. ప్రభుత్వం వ్రాసిచ్చిన అంశాలనే గవర్నర్ గారు ఉభయసభలనుద్దేశించి చదివి వినిపిస్తారు. అదే సాంప్రదాయం. ఆ గవర్నర్ ప్రసంగంలో ప్రభుత్వం ఏం వ్రాసిందంటే, అంటే గవర్నర్ గారు చదివి వినిపిందేమిటంటే, గవర్నర్ గారు ప్రతి సారి "last decade" అనే పదాన్ని వాడారు. అందుకే నేను వివరించాల్సి వస్తోంది. ప్రతి సందర్భంలోనూ "last decade" అని ప్రతి సారి చెబుతున్నారు కాబట్టే పది సంవత్సరాల నుంచి జరిగిన అంశాలను నేను ప్రస్తావిస్తున్నాను.

అధ్యక్షా, హెల్త్ ఆఫ్ ఎకానమి క్రింద మరో ఫ్యాక్టర్ గురించి చెప్పాలంటే, ఇంతకు నేను చెప్పినట్టుగా గ్రోత్ రేట్, పర్ క్యాపిటా ఇన్‌కం వంటివి కాకుండా జి.యస్.డి.పి.ని కూడా కన్సిడర్ చేస్తాం. మామూలుగా జి.డి.పి.లో, జి.యస్.డి.పి.ని లోతుగా చూసినట్లైతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విషయానికొస్తే 2004-05వ సంవత్సరంలో అంటే చంద్రబాబు నాయుడు గారు ఎప్పుడైతే పరిపాలన నుంచి తప్పుకున్నారో ఆ మొట్టమొదటి సంవత్సరం రూ. 2,24,713.00 కోట్లు ఉండగా 2013-14 వ సంవత్సరంలో మీరేదైతే చెబుతున్నారో రూ.8,57,364.00 కోట్లు. ఇక్కడ అందరం గమనించవల్సిన అంశం ఏమిటంటే దేశంలోనే మన రాష్ట్రం మూడవ స్థానంలో ఉంది. మనకన్నా పైనున్న రాష్ట్రాలేమైనా ఉన్నాయా అంటే మహారాష్ట్ర మరియు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రాలు మాత్రమే.

సాధారణంగా మన రాష్ట్రం గురించి మనం గొప్పగా చెప్పుకుంటాము. అలా చెప్పుకుంటే పెట్టుబడులు పెట్టే వారు ముందుకు వచ్చి పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తారు. అలా కాకుండా మనంతట మనమే మన రాష్ట్రం దివాళా తీసింది. చాలా అధ్వాన్నంగా ఉందని చెప్పుకునే అన్యాయమైన పరిస్థితిలో మనం ఉన్నాము. Central Statistical Organisation లెక్కల ప్రకారం మన ఎకానమి 2012-13వ సంవత్సరంలో రూ.7,55,409కోట్లు 2013-14వ సంవత్సరానికి వచ్చే సరిగి రూ.8,57,364కోట్లు. భవిష్యత్ ఎకానమిని guage చేయాలంటే ఇంకొక fact ను consider చేస్తారు. Total outstanding liabilities of GSDP, అంటే అప్పులు GSDP లో ఎంత శాతం ఉందో guage చేసే కొలమానం Health of the Economy లో వాడుతారు అధ్యక్షా. ఒకసారి గమనించినట్లైతే 1994వ సంవత్సరంలో శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా మొట్టమొదటిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు అప్పుల నిష్పత్తి Gross state domostic Product చూస్తే 20.5 percent ఐతే 2004వ సంవత్సరంలో చంద్రబాబునాయుడు గారు ఎప్పుడైతే పదవి నుండి వైదొలగారో ఆ సమయానికి అప్పుల నిష్పత్తి Gross state domostic Product లో 32.4 శాతానికి తీసుకు వెళ్లారు, అంటే పెంచారు.

2004-14వ సంవత్సరాల కాలంలో అంటే ఇంతకు మునుపు గౌరవ సభ్యులు 10సంవత్సరాల కాలం గురించి ఏదైతే మాట్లాడారో ఆ 10 సంవత్సరాల కాలంలో చూస్తే 2014వ సంవత్సరానికి తీసుకున్న అప్పులు Vs Gross state domostic Product నిష్పత్తి మళ్లీ 22.04 శాతానికి తగ్గించిన ఘనత ఈ 10సంవత్సరాలలోనే జరిగిందని చెప్పడానికి గర్వపడుతున్నాను. Head of the Economy అనే మరో పారామీటరు ప్రకారం రెవెన్యూ లోటు రెవెన్యూ సర్వీసు. చంద్రబాబునాయుడు గారు 1993-94వ సంవత్సరాల కాలంలో రెవెన్యూ మరియు ఆర్థిక శాఖా మంత్రిగా బాధ్యతలు తీసుకొని, అనంతరం సంవత్సరానికి ముఖ్యమంత్రిగా అయ్యారు ఎలా అయ్యారో వేరే చెప్పనక్కర లేదు. ఆనాటి కాలంలో మిగులు రెవెన్యూ రూ.232.28కోట్లు ఉండగా, తరువాత 10సంవత్సరాల చంద్రబాబునాయుడు గారి పరిపాలనలో 1994-2004 సంవత్సర కాలానికి చూస్తే రెవెన్యూ లోటు రూ.21,994కోట్లు ఆ 10 సంవత్సరాల కాలంలో ఉన్న పరిస్థితులు మనం చూస్తున్నాం. ఇవన్నీ కూడా అందుబాటులో ఉన్న బడ్జట్ డాక్యుమెంటులే. ఆ 10సంవత్సరాల చంద్రబాబునాయుడు గారి కాలంలో చెప్పుకోతగ్గ ఒక్క సంక్షేమ పథకం కూడా లేదు. ఉన్న మద్యపాన నిషేధాన్ని కూడా ఎత్తివేశారు. ఉన్న రూ.2లకు కిలో బియ్యం ఎత్తివేశారు. విద్యుత్ హార్స్ పవర్ రూ.50 నుండి రూ.625లకు పెంచారు. ఉన్న పబ్లిక్ సెక్టార్ యూనిట్లను మూసివేశారు. గవర్నమెంట్ ఉద్యోగాలను తీసివేయడం, విద్యుత్ ఛార్జీలను ఆర్టీసీ ఛార్జీలను 9సంవత్సరాలలో క్రమం తప్పకుండా పెంచడం వంటివి చేశారు. ఇటువంటి గొప్ప, గొప్ప కార్యక్రమాలు చంద్రబాబునాయుడు గారు చేసినప్పటికీ **రూ.**21,994కోట్ల రెవెన్యూ డెఫిసిట్ కనిపిస్తోంది. అధికారపక్ష సభ్యులు చెప్పినట్లు

2004-14 వరకు గల 10సంవత్సరాల కాలాన్ని చూసినట్లైతే మొట్టమొదటి రెండు సంవత్సరాలు రెవెన్యూ డెఫిసిట్‌ను తగ్గించుకుంటూ వచ్చి 2004-14వచ్చే సరికి ఆ 10సంవత్సరాల క్యుమ్యులేటివ్ రెవెన్యూసర్‌ప్లస్ చూస్తే రూ.10329 రెవెన్యూ సర్‌ప్లస్ కనిపిస్తోంది. అంతేకాదు, రెవెన్యూ సర్‌ప్లస్, రెవెన్యూలోటు అనేవి ఫిసికల్ మేనేజ్‌మెంట్‌లో చాలా ముఖ్యమైన విషయం. చంద్రబాబునాయుడు గారు పనిచేసిన ఈ పది సంవత్సరాల కాలంలో దాదాపు రూ.50925కోట్లు అప్పుతీసుకు వచ్చారు. తీసుకొచ్చిన అప్పుతో ప్రభుత్వం ఆస్తుల అప్పుల నిష్పత్తిలో ప్రభుత్వ చేసిన అప్పులు చూస్తే చంద్రబాబునాయుడు గారు చేసిన అప్పులు ఆ రెవెన్యూ అప్పులను పూడ్చుడానికే సరిపోయాయి. తద్వారా ఇంతకు మునుపు ఆస్తీ-అప్పుల నిష్పత్తి 101:100 ఉన్నది ఆ 10 సంవత్సరాల కాలంలో 44.77 శాతానికి తగ్గిపోయింది అని చెప్పడానికి బాధనిపిస్తోంది. 2004-14 సంవత్సరాల కాలానికి సంబంధించి గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పడం జరిగిందో ఆ కాలాన్ని గమనిస్తే, రెవెన్యూ సర్‌ప్లస్ వల్లనైతేనేమి ఆస్తులను పెంచడం వల్లనైతేనేమి ఆస్తి-అప్పుల నిష్పత్తి ఇంతకు మునుపు చంద్రబాబునాయుడు గారి హాయాంలో పడిపోయిన 44.77 శాతం నుండి 103.67 శాతానికి పెంచిన ఘనతను గౌరవ సభ్యులు తెలుసుకోవాల్సి ఉంది. ఈ పెరుగుదల ఆ పది సంవత్సరాలలోనే నమోదైనదన్న విషయాన్ని బడ్జట్ డాక్యుమెంట్స్‌ను చూస్తే కనిపిస్తోంది అధ్యక్షా.

పది సంవత్సరాలలో Health of the Economy ని guage చేయడానికి మరో కొలమానం ఏదైనా ఉందంటే అది Human Development Index. It is the waited average parameter to define the quality of life. శానిటేషన్, హెల్త్, మరియు ఎడ్యుకేషన్ వరకు సుమారు 70 పారామీటర్స్‌ను waited average గా తీసుకొని define quality of life ను base చేసుకొని Planning Commission of India విడుదల చేసిన డాటా ఇది. వారు విడుదల చేసిన సూచికల ప్రకారం చూస్తే 1981వ సంత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థానం 9వ స్థానం. 10సంవత్సరాల తరువాత 1991వ సంవత్సరాలనికి వచ్చే సరికి ఆంధ్రప్రదేశ్ స్థానం 9వ స్థానంలోనే ఉంది. కానీ ఆ తరువాత శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చిన తరువాత ఏమి జరిగిందో ఏమో నాకు తెలియదు కానీ 2001వ సంవత్సరానికి ఒకసారి planning commission of India ఇచ్చిన Human Development Index ను ఒక్కసారి చూస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 9వ స్థానం నుండి 10వ స్థానానికి పడిపోయినట్లు చెబుతోంది. అభివృద్ధి అంటే ముందుకు పోవడమో, వెనక్కు పోవడమో చంద్రబాబునాయుడు గారికి, అధికారపక్షం వారికే తెలియాలి.

(అధికరపక్షం వైపు నుండి అంతరాయం. మైకు కట్ చేయబడింది. శ్రీ యనమల రామకృష్ణడు తమ స్థానంనుండి లేచి నిలుచున్నారు.)

(అంతరాయం)

MR SPEAKER: Minister for Legislative Affairs...

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు Human Development Index చాలా బాగా చెబుతున్నారు. ప్రస్తుతం హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పదిహేనవ స్థానంలో ఉంది. ఎందుకు పదిహేనవ స్థానంలో ఉందో చెప్పవలసిన బాధ్యత మీకుంది. మీరు పాత ఫిగర్స్ కోడ్ చేస్తున్నప్పుడు ఇప్పుడు కొత్త ఫిగర్స్ ప్రకారం తొమ్మి దవ స్థానం నుంచి పది, పది నుంచి పదహేనవ స్థానానికి ఇప్పుడు ఎందుకు వచ్చిందో మీరు చెప్పాలి. Human Development Index లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పదిహేనవ స్థానంలో ఎందుకు వచ్చింది?

(సభ్యులు శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారు సభాపతిని మైకు ఇవ్వమని కోరారు)

మిస్టర్ స్పీకర్ః (సభ్యులు శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారిని ఉద్దేశించి) దయచేసి మీరు కూర్చోండి. గౌరవ సభ్యులకు ఒక సూచన. He is not only the Minister for Finance but also the Minister for Legislative Affairs. He has asked for an opportunity to speak. So I have given him the opportunity. Please be seated. రామకృష్ణగారు అయిపోయిందా అండి.

మిస్టర్ స్పీకర్ః జగన్‌మోహనర్ రెడ్డిగారు.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః అధ్యక్షా అధికార పార్టీ ఈ స్థాయిలో intervene కావడం మొదలుపెడితే, నిజంగా మీరు న్యాయం చేసినవారు ఎలా అవుతారు? అధ్యక్షా this is not the way. నేను మాట్లాడిన తర్వాత ఎన్ని గంటలంటే అన్ని గంటలు వాళ్లని మాట్లాడనివ్వండి. We will listen to him. (అధికార పక్షాన్ని ఉద్దేశించి) మీరు రెండున్నర గంటలు మాట్లా డారు, మేం ఓపిగ్గా విన్నాం.

మిస్టర్ స్పీకర్ః మీరు మాట్లాడండి. మిమల్ని వద్దనటం లేదు.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః పది పది నిమిషాలకు మీరు అధికారపక్షానికి ఛాన్స్ ఇచ్చి, ఆ తర్వాత మాట్లాడండి అని మైకు ఇవ్వడం ఎంతవరకు ధర్మం అధ్యక్షా.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః అధ్యక్షా, నేను మాట్లాడిన తర్వాత వాళ్లకి కూడా సమయం ఇవ్వండి. నేను మాట్లాడిన తర్వాత they have got the opportunity to respond. Let them reply.

MR SPEAKER: Please wait for a minute.

శ్రీ యనమల రామకృష్ణుడుః సభ్యులు మాట్లాడినంతసేపూ కూడా ఫ్యాక్ట్స్, ఫిగర్స్ గురించి మాట్లాడటం జరిగింది, వాళ్లు అబ్జెక్షన్ చేయలేకపోయారు. ఇప్పుడు ప్రతిపక్షనాయ కులు మాట్లాడుతూ వక్రీకరించి మాట్లాడుతున్నారు. నేను ఒకే ఒక్క ప్రశ్న అడుగుతు న్నాను. హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో ఇప్పుడు 9th position నుంచి 10th position కి వచ్చిందన్నారు. ఇప్పుడు 15th position లోఉంది. దీనికి కారకులెవరో మీరు చెప్పగలరా? ఎందుకు 15th position కి వచ్చింది?

మిస్టర్ స్పీకర్ః జగన్‌మోహనర్ రెడ్డిగారు.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః అధ్యక్షా, ప్రతిపక్షం చెబుతున్నప్పుడు, క్రిటిసిజం వస్తున్న ప్పుడు ఓపిగ్గా వినడం కూడా నేర్చుకోగలిగితేనే, ప్రజలకు మంచి చేయగలుగుతాం. గవర్నరు గారి స్పీచ్‌లో 12వ పేజీలోకి వెళ్తే ఒక యాబ్‌స్ట్రాక్ట్‌ను చదువుతాను. "We will recall and draw inspiration from the instances of Japan, recovering from horrifying devastation after World War II". అధ్యక్షా, 12వ పేజీలోని అబ్‌స్ట్రెక్ట్ ఎందుకు చదివా నంటే; కారణం ఈ రాష్ట్రం విడిపోయింది. ఇప్పుడు చేయవలసిన పని ఏంటి అంటే, లీడర్‌షిప్ అంటే ప్రజలను నిరాశ, నిస్పృహలలోకి నెట్టేయడం కాదు, మన బలాలను ఉపయోగించుకొని మనం ముందడుగు వేయాలి, అన్న సంగతిని మర్చిపోకుండా ప్రజల దగ్గరికి తీసుకుపోవడమే లీడర్‌షిప్. అధ్యక్షా, పోజిటివ్‌గా రాష్ట్రం విడిపోయిన నేపథ్యంలో పోజిటివ్‌గా, కన్‌స్ట్రెక్టివ్‌గా సల హాలు ఇస్తున్నాము. లీడర్‌షిప్ అన్నది కాన్ఫిడెన్స్ ఇవ్వడం. మన బలాలు ఏంటో గమనించడం, ఆ బలాల్ని మనం హార్నెస్ చేసుకుని, నిరాశ నిస్పృహలలో ఉన్న ప్రజలను అభివృద్ధిలోకి నడి పించడం అన్నది కాన్ఫిడెన్స్ ఇచ్చే మాటలు. వాస్తవం ఏంటి అంటే, రాష్ట్రాన్ని అన్యాయంగా విడగొట్టారు. అన్యాయంగా రాష్ట్రాన్ని విడగొట్టినదానికి వంత పలికిన వాళ్లే ఇవాళ మళ్లీ మాట్లా డుతున్నారు. ఇవాళ రాష్ట్రం ఎలాగూ విడిపోయింది కాబట్టి, దానిమీద మనం బాధపడటం పక్కకు పెట్టి, మన బలాలు ఏంటి, మన బలాల నుంచి మనం ఏవిధంగా పెరగాలనే దానిమీద దృ ష్టి పెడితే కన్‌స్ట్రక్టివ్‌గా ఉంటుంది. ఒకసారి గమనించినట్టయితే, సీమాంధ్రులకు అత్యంత వైవి ధ్యమైన మానుఫ్యాక్చరింగ్ బేస్ ఉంది. బహుశా దేశంలోనే ఇది అతి ఉత్తమమైన మానిఫ్యాక్చ రింగ్ బేస్ అనుకొంటాను. మనకు నాగార్జున, కోరమాండల్, గోదావరి లాంటి అతి పెద్ద ఎరువుల కర్మాగారాలు మన రాష్ట్రంలో ఉన్నాయి. సింగిల్ సూపర్ స్పేట్, సూపర్ ఫాస్పేట్ తయా రుచేసే అనేక పరిశ్రమలున్నాయి. విశాఖ ఉక్కు వంటి అత్యంత భారీ ఉక్కు కర్మాగారం, హె.పి. సి.ఎల్. లాంటి అతి పెద్దదైన పెట్రోలియం రిఫైనరీ మనదగ్గర ఉన్నాయి. సిమెంట్, ఫార్మా పరిశ్ర మలున్నాయి. సంఖ్యాపరంగా సంప్రదాయక పరిశ్రమలు మన రాష్ట్రంలో చాలా ఉన్నాయి. అలాగే విశాఖపట్టణం, గంగవరం, కాకినాడ, కృష్ణపట్నం వంటి అతి పెద్ద ఓడరేవులు మన రాష్ట్రంలోఉన్నాయి. దుగ్గరాజ పట్టణం, మచిలీపట్టణం, నిజాం పట్టణంలో మరో మూడు

అత్యంత భారీ ఓడరేవులు రాబోతున్నాయి. మనకు విశాఖపట్టణం, విజయవాడ, రాజమండ్రి, తిరుపతి నగరాలలో నాలుగు విమానాశ్రయాలున్నాయి. గుజరాత్ తర్వాత మనకు అతి విస్తారమైన 972 కిలోమీటర్ల సముద్ర తీరం రాష్ట్రంలో ఉంది. అన్నిటికన్నా ముఖ్యంగా అద్భుతమైన భూములు ఉన్నాయి. వైవిధ్యంతో కూడిన పారిశ్రామికులు మనదగ్గర ఎందరో ఉన్నారు. సాఫ్ట్ వేర్ రంగానికి సంబంధించి చెప్పుకోదగినంత కార్యకలాపాలు మన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పద మూడు జిల్లాల్లో లేవు. కానీ ఇక్కడ కూడా నిరాశ, నిస్పృహలకు లోనుగావాల్సిన పనిలేదు. గుజరాత్‌లో కూడా సాఫ్ట్‌వేర్ కార్యకలాపాలు చెప్పుకోదగ్గ స్థాయిలో లేవు అనేది కూడా అంతే వాస్తవం. ఇవాళ ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే, మన బలాలను మనం గుర్తించి, మన బలాల నుంచి మనం పెరగాలి. అందుకనే ఈ విషయాలన్నీ చెబుతున్నాను. మామూలుగా అయితే మన బలాలు ఎలా ఉన్నాయి, మన పరిస్థితి ఏంటి, రాష్ట్రం పరిస్థితి ఏంటి, మనం పెరగగలుగుతామా? పెరిగితే ఏం స్థాయికి పోగలుగుతాం అనేది ఒకసారి చూస్తే, మనం బలాలను కొలవగలిగే పారామీటరు జి.డి.పి. అని చెప్పవచ్చు. నా దగ్గర ఉన్న ఈ డాటా (సి.ఎస్.ఒ.) సెంట్రల్ స్టాటస్టికల్ ఆర్గనైజేషన్ డాట. ఇక్కడ మనం ఒకసారి గమనించినట్టయితే, మామూలుగా జి.ఎస్.డి.పి. అంటే ఇంతకుముందు నేను చెప్పినట్టుగా Gross State Domestic Product అంటే It is the cumulative Value. వ్యవసాయ ఉత్పత్తులు + పరిశ్రమల ఉత్పత్తులు + సర్వీసెస్ ఉత్పత్తులు ఈ మూడింటిని కలిపి జి.ఎస్.డి.పి. అంటారు. ఇక్కడ ఒక్క విషయం అందరికీ తెలిసిన విషయమే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాపులేషన్ 58 శాతం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో పాపులేషన్ 42 శాతం ఉంది. నా దగ్గర 2001 నుంచి 2011, 2012 దాదాపు పన్నెండు సవంత్సరాలకు సంబంధించి జి.ఎస్.డి.పి. వివరాలు నాదగ్గర ఉన్నాయి. ఒకసారి గమనించినట్టయితే పాపులేషన్ శాతం ప్రకారం చూసినట్టయితే పదమూడు జిల్లాల సీమాంధ్రలో మన జి.ఎస్.డి.పి. 58.97 శాతంగా ఉంది. అదేవిధంగా హైదరాబాదుతో కూడిన తెలంగాణలో 2000, 2001వ సంవత్సరాల్లో గమనించినట్లయితే జి.ఎస్.డి.పి. 41 శాతంగా ఉంది. నేను ఎందుకు ఈ విషయాలన్నీ చెబుతున్నానంటే, 2000-2001వ సంవత్సరాల్లో సీమాంధ్ర జి.డి.పి. As a percentage of population 58.97% అయితే, 2001-2002వ సంవత్సరాల్లో 58.52 శాతం అయితే, 2002-03వ సంవత్సరంలో 58.89 శాతంగా ఉంటే ఇలా యావరేజ్‌గా 2001 నుంచి 2012 వరకు వచ్చేసరికి 56.96 శాతం అవుతుంది. అదే హైదరాబాదుతో కూడిన తెలంగాణలో ఇదే మాదిరిగా చూసినట్టయితే వాళ్ల యావరేజ్ జి.డి.పి. As a percentage of population గా చూస్తే 43.04 శాతం అవుతుంది. అంటే 58 శాతం ఉన్న మన రాష్ట్రంలో జి.డి.పి. పరంగా చూస్తే, 57 శాతం కనిపిస్తుంది. అంటే మనం మరీ అంత అన్యాయంగా లేము, మనకు బలం ఉంది, మనం పెరిగే అవకాశం ఉంది అని చెబుతున్నాను అధ్యక్షా. తెలంగాణలో చూస్తే 42 శాతం పాపులేషన్ ఉన్న చోట 43 శాతం జి.డి.పి. పెరిగింది అధ్యక్షా.

అంటే అధ్యక్షా, హైదరాబాద్ వంటి నగరం ఇవాళ మనకు లేకపోయినా, సాఫ్ట్‌వేర్ యాక్టివిటీ మనకు లేకపోయినా కూడా, మనకున్న బలం వ్యవసాయం. మనకున్న బలం ఇండస్ట్రీ. ఈ రెండింటినీ మన బలంగా తీసుకుంటే, మనం వీళ్ళ(తెలంగాణ రాష్ట్రం)కన్నా కూడా ఏమాత్రం తీసిపోని పరిస్థితిలో ఉన్నాము. రాబోయే రోజుల్లో... సాఫ్ట్‌వేర్ యాక్టివిటీ మనకింకా తక్కువగా ఉంది కాబట్టి, దానిమీద ఇంకా ధ్యాస పెడితే, ఖచ్చితంగా ఇవాళ ఉన్న తెలంగాణ కన్నా, రాబోయే రోజుల్లో సీమాంధ్ర ఇంకా పైస్థాయికి పోగలుగుతుంది. మన బలాలను మనం హార్వెస్ట్ చేసుకోగలిగితే.... అని చెప్పడానికీ, ప్రజలకు, మనకు కూడా మనోధైర్యం కలగడానికి నేను ఈ డేటాను ఈమేరకు చూపిస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః ఇదంతా కూడా constructiveగా చెప్తున్నాను. అదే మాదిరిగా....

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఇదంతా కూడా constructiveగా చెప్తున్నాను. తెలుసుకోగలిగితే మీకు కూడా బలం పెరుగుతుంది.

MR.SPEAKER : (అధికారపక్ష సభ్యులనుద్దేశించి) Please sit down. Please take your seats. కూర్చోండి. దయచేసి కూర్చోండి. Please let him continue.... please.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః అదేమాదిరిగా అధ్యక్షా, నా దగ్గర Human Development Index కు సంబంధించిన ఇంకొక కాపీ కూడా ఉంది. Centre for Economic and Social Studies వాళ్ళు చూపించిన డేటా ఇది. ఒకసారి ఇది గమనించినట్లైతే అధ్యక్షా, ఇంతకుముందు నేను చెప్పినట్లుగా మానవ అభివృద్ధి సూచిక అంటే, 70 పారామీటర్స్ లేదా 74 పారామీటర్స్...... వెయిటెడ్ యావరేజ్ తీసుకుని......, హెల్త్ దగ్గరి నుంచి, ఎడ్యుకేషన్ దగ్గరి నుంచి, శానిటేషన్ దగ్గరి నుంచి వెయిటెడ్ యావరేజ్‌గా తీసుకొని, మనం ఎక్కడ ఉన్నాం అని చెప్పే పారామీటర్ ఇది అధ్యక్షా. ఇక్కడ ఇది కూడా నేను ఎందుకుచూపిస్తున్నాను, ఎందుకు చెప్తున్నాను అంటే అధ్యక్షా....., నోడౌట్ హైదరాబాద్ అన్నది నం.1 స్థానంలో ఉంటుంది. దానిగురించి ఎవ్వరూ కూడా డిస్ప్యూట్ చేయలేని విషయం. కానీ, ఈ విషయాలన్నీ ఎందుకు చెప్తూవున్నానంటే...., రాష్ట్రానికి సంబంధించి ఇండెక్స్ వాల్యూ ఆఫ్ ది స్టేట్ అన్నది 0.537 ఐతే, ఇక్కడ గమనించాల్సింది ఏంటంటే...., out of these 5 districts, Warangal, Nizamabad, Adilabad, Nalgonda and Mahboobnagar in Telalngana which are below 0.537 and similarly 6 districts in Seemandhra- Kadapa, Kurnool, Ananthapur in

Rayalaseema, Srikakulam, Vizianagaram and Prakasam in Coastal area are below 0.537. అంటే దానర్థం, నేనేమి చెప్పదలచుకున్నానంటే, 10 జిల్లాలలో 5 జిల్లాలు వాళ్ళవీ(తెలంగాణ రాష్ట్రం) వెనుకబడి ఉన్నాయి. 13 జిల్లాల్లో 6 జిల్లాలు మనవీ వెనుకబడి ఉన్నాయి. మన స్ట్రెంగ్త్‌ని మనం కరెక్టుగా హార్వెస్ట్ చేసుకోగలిగితే, మనం ఎదగడానికి అవకాశాలు చాలా ఉన్నాయి అని చెప్పడానికి మాత్రమే ఈ డేటా నేను చూపిస్తున్నాను.

అధ్యక్షా, ఈ విషయాలన్నీ చెబుతూ, ఒక్క విషయం చెప్పాలి. ఎందుకంటే, దీనికి సంబంధించిన విషయం ఇది. ఒకసారి గవర్నర్‌గారి స్పీచ్‌లో పేజి నెం.6 చూసినట్లైతే, గవర్నర్ గారితో చెప్పించారు...... "The process of bifurcation coupled with frittering away of resources and mal-governance have deeply impacted the state and its finances which are in disarray..." ఒక ప్రక్కన frittering away of resources and mal-governance వల్ల రాష్ట్రమంతా అన్యాయమైపోయిందని రాస్తున్నారు. మరుసటి లైన్‌లో.....The united State of Andhra Pradesh has been a revenue surplus State as far as non plan revenue is concerned. ఒక వైపున bad గా ఉంటుందన్నారు. మళ్ళీ రెండో లైన్లో చూస్తే బాగుందంటున్నారు. మళ్ళీ ముడవ లైనుకు వచ్చేటప్పటికి, unfortunately, the division made the residuary State of Andhra Pradesh a revenue deficit state on non-plan account by an order of more a Rs.15,000/- Crores అనిచెప్పడం జరుగుతోంది. ఇక్కడ నేను అధికారపక్షాన్ని ఒక్కటే అడగదలచుకున్నాను. రెవిన్యూ డెఫిసిట్ రూ.15000కోట్లుగా చెప్పడం జరుగుతోంది. మరి ఏ రకంగా కాలిక్యులేట్ చేశారో నాకైతే తెలీదుగానీ, మీరు చెప్తున్నారు కాబట్టి ఈ రూ.15000కోట్లు నేను తీసుకుంటున్నాను on the face of it. ఒకటే ఒక క్లారిటీ నేను అడగదలచుకున్నాను. ఈ రూ.15000కోట్లు అనేది మీ మేనిఫెస్టోలో మీరు పెట్టిన అన్ని స్కీమ్‌లు కలిపిన తరువాతనా? అంటే వృద్ధాప్య పింఛన్లు రూ.200/-నుంచి రూ.1000/-లకు పెంచిన తరువాతనా? దాదాపు కోటిన్నర....

(ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖా మాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు (మైకులేకుండా) తాము మాట్లాడేందుకు గాను తమకు మైకు ఇవ్వవలసినదిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

ఐపోలేదు.... నా క్వశ్చన్‌కూడా ఐపోలేదు. అయిపోకముందే ఆయన లేచి నాకు (మైకు) కావాలని అడగడం.... క్వశ్చన్ అయిపోనివ్వండి... ఆయన్ను తరువాత చెప్పమనండి. క్వశ్చన్ అన్నా నేను పూర్తి చేయాలి కదా... I have not even asked him the question fully.

MR.SPEAKER : He is giving a clarification, which you can add in your speech.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః క్వశ్చన్ అయినా పూర్తి కాకుండా ఆయన (ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖామంత్రి) ఎలా స్పందిస్తారు? క్వశ్చనైనా పూర్తిగా వినాలి కదా?

మిస్టర్ స్పీకర్ః ఆయన అభిప్రాయం చెప్పిన తరువాత మీరు మాట్లాడవచ్చు కదా?

(కొందరు వైఎస్సార్‌సీపీ పార్టీ సభ్యులు తమ తమ స్థానాల్లో లేచి నిలబడి ఆర్థికశాఖా మంత్రివర్యులు మధ్యలో మైకు అడగడంపై తమ అభ్యంతరం సైతం తెలుపసాగారు)

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః క్వశ్చన్ అయినా పూర్తి కాకుండా.....క్వశ్చనైనా పూర్తిగా వినాలి కదా?

(ఇంతలో శ్రీ యనమల రామకృష్ణుడు గారికి మైకు ఇవ్వబడింది)

SRI Y. RAMAKRISHNUDU ; I am not criticizing. I only want to clarify it. మీరు మూడు చదివారు. బైఫర్‌కేషన్ వల్ల ఈ రాష్ట్రానికి అన్యాయం జరిగిందా లేదా అనేటువంటి విషయం మీరు చెప్పల్సిన అవసరముంటుంది. దానిలో మేమేమి చెప్పామంటే... రెవిన్యూ డెఫిసిట్ రూ.15000కోట్లు ఎందుకుందంటే...ఈ రాష్ట్రం విడిపోయిన తరువాత ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన రెవిన్యూ డెఫిసిట్‌ను టెన్టేటివ్‌గా ఎస్టిమేట్ చేశాం. అది మీకు చెప్పడం జరిగింది. అదేవిధంగా కంబైన్డ్ స్టేట్‌గా ఉన్నప్పుడు రెవిన్యూ సర్‌ప్లస్ ఉన్నదన్నది its a fact figure. అది చెప్పాం. అంచేత రెవిన్యూ సర్‌ప్లస్ నుండి రాష్ట్ర విభజన వల్ల రెవిన్యూ డెఫిసిట్‌కు వచ్చింది, ఫైనాన్షియల్ సిచ్యుయేషన్ ఇబ్బందికరంగా ఉందని దానిలో చెప్తే, జగన్‌మోహన్‌రెడ్డి గారు మాట్లాడింది ఎట్లా ఉందంటే రీఆర్గనేజేషన్ వచ్చిన తరువాత, బైఫర్‌కేషన్ అయిన తరువాత ఆంధ్రప్రదేశ్ చాలా బ్రహ్మాండంగా ఉందనే ఇంప్రెషన్ ఇచ్చేవిధంగా, ఆ ఇంపాక్ట్ బాగుందని ఇస్తున్నారంటే, మీరు ఏదైతే లాలూచీ పడ్డారో, ఆ లాలూచీకీ, దీనికీ ఫలితం చూపిస్తున్నారు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు)

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః అధ్యక్షా, బైఫర్‌కేషన్ అయిపోయిన తరువాత మనోధైర్యాన్ని నింపేందుకూ, all is not lost అని చెప్పడానికీ, కాన్ఫిడెన్స్ నింపడానికీ, లీడర్‌షిప్ అంటే నిరాశ, నిస్పృహలోనికి నెట్టేయడం కాదు, లీడర్‌షిప్ అంటే .... లీడర్‌షిప్ అంటే.. ప్రజల్ని హోప్‌లోనికి నడిపించడం అని చెప్పడానికీ ప్రయత్నం చేస్తూంటే, దాంట్లో కూడా.... రాష్ట్రాన్ని విడగొట్టింది వాళ్ళు, విడగొట్టే బిల్లుకు మద్దతు తెలిపింది వాళ్ళు, మళ్ళీ రాజకీయం చేస్తోంది కూడా వాళ్ళే....

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

any way.అధ్యక్షా, మీరు ఎవరినీ కూడా..... అధ్యక్షా, అవతలి వాళ్ళకు ఈ మాదిరిగా అవకాశం ఇచ్చేట్లైతే.... అధ్యక్షా.... ఇంకా నా మొట్టమొదటి స్పీచే ఇది. అపోజిషన్ పార్టీ నుంచి... అపోజిషన్ పార్టీ నుంచి......

(మైక్ కట్ చేయబడింది)

MR.SPEAKER: What is your point of order.... what is your point of order...

(అధికారపక్ష సభ్యులూ మరియు ప్రతిపక్ష సభ్యులూ ఇరువురునూ సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరిః రాష్ట్రం చిన్నాభిన్నమైనటువంటి పరిస్థితుల్లో, ఉన్న పరిస్థితుల్ని ప్రజలకు చెప్పడం కోసం, ప్రజల్లో మనోధైర్యం నింపడం కోసం, అక్కడున్న వాస్తవ పరిస్థితుల్ని ప్రజలకు చెప్పాల్సిన అవసరమున్నదా? లేదా? జపాన్, హీరోషిమా, నాగసాకి మీద బాంబు దాడి జరిగినప్పుడు, ఆ దేశ ప్రజలు ఎలా సంఘటితమైనారో చెబితే, దానిక్కూడా వక్రభాష్యం చెప్తారేంటి? దాన్ని మోడల్‌గా తీసుకుని అభివృద్ధి చెందుదామని మా నాయకుడు చెప్తూ ఉన్నారు. దానికి కూడా వక్రభాష్యం చెబితే ఎలాగ? మేము ఒకటే అడుగుతున్నాము. అనాడు ఉన్న కరువుకాటకాలని.....

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కలుగసాగింది)

(శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారికి ఇచ్చిన మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ః కూర్చోండి....ప్లీజ్... కుర్చోండి. ఎస్... జగన్‌మోహన్ రెడ్డి గారు.

(మైకులేకుండా....శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి గారికి మైకు ఇవ్వవలసినదిగా, వారితోపాటు కొందరు అధికారపక్ష సభ్యులు కోరసాగారు)

MR.SPEAKER: Yes.. Point of Order carries some importance.

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిః అధ్యక్షా, క్వశ్చన్ పూర్తిగాకుండానే ఆన్సర్లు చెప్పేయడం మొదలుపెడితే, వాళ్ళకు అర్థం కాకుండా సమాధానాలు వస్తాయి. ఇక్కడ నేను ఒకేఒక చిన్న ప్రశ్న అడగాలనుకున్నాను అధ్యక్షా. రూ.15000కోట్లు రెవిన్యూ గ్యాప్ అని మీరు చెప్తూ ఉన్నారు.

చిన్న క్లారిఫికేషన్ అడగదలచుకున్నాను అధ్యక్షా అంతే. ఈ రూ.15000కోట్ల రెవిన్యూ గ్యాప్ అన్నది ఏదైతే మీరు చూపిస్తున్నారో... ఏదైతే మీరు చెప్తున్నారో... మీరు మేనిఫెస్టోలో పెట్టిన.... రూ.200/-లను రూ.1000/-చేసిన తర్వాతా? దాదాపు కోటిన్నర ఇళ్ళున్న వారికందరికీ నిరుద్యోగభృతి రూ.2000/- ఇచ్చిన తర్వాతా? రైతురుణాలన్నీ కూడా పూర్తిగా మాఫీ చేసేసిన తర్వాతా? లేదా డ్వాక్రా రుణాలన్నీ కూడా పూర్తిగా మాఫీ చేసేసిన తర్వాతా? లేదా ఇటువంటి వెల్ఫేర్ స్కీమ్స్‌లో మీరు పెట్టుకునేటివన్నీ కలిపిన తర్వాత రూ.15000కోట్లు డిఫిసిట్ అని తీసుకువస్తున్నారా? లేకపోతే ఈ రూ.15000కోట్లకు వాటితో సంబంధం లేదు..... ఈ రూ.15000కోట్లు ఇప్పుడున్న పరిస్థితుల మధ్య ఇప్పుడు కనిపిస్తోంది అని చెప్పబోతున్నారా? అని క్లారిఫికేషన్ అడిగాను అధ్యక్షా. ఇది కూడా ఎందుకడుగుతున్నానంటే ....

(అధికారపక్షం వారిచే సభకు అంతరాయం)

ఇది కూడా నేను ఎందుకు అడగబోతున్నానంటే....(మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ః లీడర్ ఆఫ్ ది హౌస్...

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి గారు మొదటి ప్రసంగం ఇంకా నేర్చుకొని మాట్లాడి ఉంటే చాలా బాగుండేది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు.)

మీరు (ప్రతిపక్షం వారిని ఉద్దేశించి) ఆంధ్రప్రదేశ్ సమైక్యంగా ఉండాలని ఉద్యమం చేసినట్లు నటించారు. మీ ప్రసంగం చూస్తుంటే అది నటన అని అర్థమవుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందని, సమైక్యంగా ఉంటేనే న్యాయం జరుగుతుందని మీరు ఆ రోజు ఉద్యమం చేశారు. ఈ రోజు 13 జిల్లాలు బ్రహ్మాండంగా ఉన్నాయని, మనం భయపడాల్సిన అవసరం లేదని మాట్లాడుతున్నారు. రాష్ట్ర విభజన జరిగినపుడు, గవర్నర్ రూల్ ఉన్నప్పుడే రూ.15,900 కోట్ల లోటు వస్తుందని గవర్నరే కేంద్ర ప్రభుత్వానికి మెమొరాండం పంపించారు. మీరు కనీసం దినపత్రికలు చదివి ఉంటే ఈ ఇబ్బందులు వచ్చేవి కావు.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

దినపత్రికలు చదవకుండా, ప్రతి విషయాన్ని వక్రీకరించి మీరు మాట్లాడే మాటలు ఎలా ఉన్నాయంటే, ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరగడం లేదు, విభజన న్యాయంగా ఉందని, బ్రహ్మాండంగా ఉందని అంటున్నారు. ఇది విధ్వంసక చర్యగా ఉంది. కేంద్రం నుంచి నిధులు

విడుదలకు అడ్డుకట్ట వేస్తున్నారు. ఈ సంక్షోభ సమయంలో ప్రజలకు అండగా ఉండాలి. మీరు కొత్తగా రాజకీయాలకు వచ్చారు. నేనెప్పటినుంచో రాజకీయాలలో ఉన్నాను. సక్రమమైన నాయకత్వం ఇవ్వాలంటే ఎలా ఇవ్వాలని తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని మీరు గుర్తుపెట్టుకోవాలి. ఈ రోజు రాష్ట్రానికి అప్పులు, ఇబ్బందులున్నాయి. అప్పులు జనాభా ప్రాతిపదికపై, ఆదాయం మాత్రం లొకేషన్ ప్రకారం, ఉద్యోగాలను జనాభా ప్రకార ం కేటాయించారు. కేడర్ అఫీసర్స్ 13:10 ప్రకారం, విద్యుచ్ఛక్తి మాత్రం వాడుక ప్రకారం ఇస్తామంటున్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం పరిహారం చెల్లించాలని, మరలా level playing field వచ్చే వరకు కేంద్రం నిధులివ్వాలని, పాలసీ పెట్టాలని అడుగుతున్నాం. మనకు వనరులున్నాయి, నేను తప్పకుండా ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారుచేస్తానని గవర్నర్ గారి ప్రసంగంలో పెట్టాం. ప్రజలు కష్టకాలంలో ఉన్నప్పుడు వారిని ఆదుకొనే దిశగా మాట్లాడకుండా రాజకీయ ప్రసంగం చేయడం చాలా దురదృష్టం, అందుకు చాలా బాధ పడుతున్నాను. మీకు అనుభవం లేదనడానికి ఇదొక ఉత్తమ ఉదాహరణ. విమర్శలు చేయడానికి 5 సంవత్సరాల సమయముంది. మీరు మమ్మల్ని విమర్శించండి, దానిని ఏ విధంగా ఎదుర్కోవాలో ఎదుర్కొంటాం. ఆంధ్రప్రదేశ్ ఇబ్బందులలో ఉంటే కావాలని వక్రీకరించి మాట్లాడి, కేంద్రం నుంచి సహాయం రాకపోతే చరిత్రహీనులుగా మీ పార్టీ మిగిలిపోతుందన్న విషయం గుర్తుపెట్టుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

MR. SPEAKER: I am appealing to all the Members of all the Parties. శైశవదశలోనున్న మన రాష్ట్ర ప్రయోజనాలను, కేంద్రం నుంచి సహాయం పొంది అభివృద్ధి చెందాలనుకుంటున్నామో, దానికి భిన్నంగా ఎవరూ మాట్లాడకుండా ఉంటే మంచిదని నా భావన.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, నా ప్రసంగం బాగానే ఉంది, కాని వారు సరిగా అర్థం చేసుకోలేదు.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు బల్లలు చరిచారు)

సమస్య ఎక్కడ వస్తుందంటే రాష్ట్రం విడిపోయింది, రాష్ట్రానికి ఈ విధంగా అన్యాయం జరుగుతుందన్న విషయం తెలియనిది కాదు. రాష్ట్ర విభజన జరుగుతున్నప్పుడు ఇవన్నీ కూడా పార్లమెంటులో చెప్పారు. రాష్ట్రం ఇంత దారుణంగా విడిపోతుందని యాక్ట్‌ను కూడా ప్రవేశపెట్టారు. యాక్ట్‌ను ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పార్టీకి, తెలుగుదేశం పార్టీ, బీజేపీ పార్టీలు మద్దతు ఇచ్చి, ఓటేసి రాష్ట్రాన్ని ఎందుకు విడగొట్టారని నేను అడగదలచుకున్నాను.

(మరలా వైఎస్సార్‌సీపీ సభ్యులు బల్లలు చరిచారు)

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి సభకు తీవ్ర అంతరాయం)

మాట్లాడే సమయం మీకు వస్తుంది, మీరూ మాట్లాడవచ్చు.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు జి. శ్రీకాంత్ రెడ్డి (మైక్ లేకుండా) మాట్లాడుతూ సభను ఆర్డర్‌లో పెట్టమని సభాపతిని కోరసాగారు.)

(అధికారపక్ష, ప్రతిపక్ష సభ్యులు వాగ్బాణాలు విసురుకున్నారు)

మిస్టర్ స్పీకర్‌: దయచేసి కూర్చోండి. Please be seated. Please. ఉద్రేకాలు వద్దు, దయచేసి కూర్చోండి. Now, we have with us two Members who participated in the debate pertaining to bifurcation, in Parliament. Those Members are now here. One is Jagan Mohan Reddy and the other is Venugopal Reddy. Now, Venugopal Reddy wants a little opportunity to speak.

శ్రీ మోదుగుల వేణుగోపాలరెడ్డి‌: అధ్యక్షా, తెలుగుజాతి కోసం ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన రాష్ట్ర విభజన స్టేట్‌మెంట్ ఉద్భవించినప్పటి నుంచి ఇరు ప్రాంతాలకు సమన్యాయం చేయమని శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చెపుతూ వచ్చారు.

MR. SPEAKER: Please be brief.

శ్రీ మోదుగుల వేణుగోపాలరెడ్డి‌: దాని కోసం కేంద్ర ప్రభుత్వంపై అనేక ఒత్తిడులు తీసుకొచ్చిన మాట వాస్తవం. నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉండి, విభజన బిల్లు రాకూడదని పోరాడుతుంటే, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు మార్షల్స్‌గా మారి, నాపై దాడి చేస్తుంటే ప్రేక్షకుడిగా ఉండిన శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి ఈ విభజన గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. రాష్ట్ర విభజన జరిగినపుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి, శ్రీ ఎస్.పీ.వై. రెడ్డి, మేకపాటి రాజమోహన్ రెడ్డి గార్లు పండుగ చేసుకున్నారు.

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నుంచి సభకు తీవ్ర అంతరాయం.)

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి‌: అధ్యక్షా,సమన్యాయం, సమన్యాయం అంటూ నిజంగా సమన్యాయం జరక్కుండానే విభజనకు ఎందుకు ఓటేశారో మీకే తెలియాలి.

అధ్యక్షా, రూ.15,000.00 కోట్ల రెవెన్యూ లోటుకు సంబంధించి ఎందుకు అడగదలచుకున్నానంటే నిజంగా రెవెన్యూ గ్యాప్ ఎందుకొచ్చిందనే విషయం మాకు అర్థం కాలేదు. రెవెన్యూ గ్యాప్ నిజంగా ఇంతుంటే ఎన్నికల్లో మీరిచ్చిన హామీలన్నీ ఎలా నెరవేరుస్తారనే సంగతి మాకర్థం కాలేదు కాబట్టే మేం ఆ విషయాన్ని అడగాల్సి వచ్చింది. నిజంగా రెవెన్యూ లోటు అన్న ప్రస్తావన గురించి రెవెన్యూ లోటు పైన కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగే సమయంలో సీమాంధ్రకు సంబంధించి అనేక అంశాలను గురించి కూడా కేంద్ర ప్రభుత్వం చాలా స్పష్టంగా చెప్పింది. కేంద్రంలో ఇప్పుడు మనం కూడా భాగస్వాములైన పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం పైన వత్తిడి తీసుకువచ్చి ఆరోజున విభజన విషయంలో కేంద్ర ప్రభుత్వం చెప్పిన ప్రతి అంశాన్ని కూడా ఆరోజున On the Floor of the Parliament... వారు ప్రస్తావించిన అంశాలన్నీ నెరవేర్చుకుంటేనే ఆంధ్ర రాష్ట్రానికి మంచి జరుగుతుందనే విషయాన్ని మరచిపోకుండా ప్రత్యేకంగా మనం ఒక మంత్రి గారిని అదే పనిగా బాధ్యతనప్పజెబుతూ ఢిల్లీలోనే కూర్చోబెట్టే కార్యక్రమాన్ని చేయాలి. ఢిల్లీలో కూర్చోబెట్టి కేంద్ర ప్రభుత్వం పైన వత్తిడి తీసుకువచ్చి మనకు న్యాయంగా రావల్సిన అన్ని హామీలను కూడా నెరవేర్చుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలి. ఎందుకీ మాట కూడా చెబుతున్నానంటే ఇక్కడ రెవెన్యూ గ్యాప్‌కు సంబంధించి మనకు కొన్ని అస్యూరెన్సెస్ ఉన్నాయి. మనకు కొన్ని అస్యూరెన్సెస్ యాక్ట్‌లో ఉన్నాయి కాబట్టి మనం వాటిని ఉపయోగించుకోవల్సిన అవసరముంది. యాక్ట్ ప్రకారం 46 (1) Award Devolution of funds made by the 13th Finance Commission. అంటే పదమూడవ ఫైనాన్స్ కమీషన్ is meant for the years 2010-2015. For the balance of the period for 2014-2015... అంటే 2014-2015 వ సంవత్సరానికి సంబంధించిన అంశం. "The devolution of funds made by the 13th Finance Commission to the existing State of Andhra Pradesh shall be apportioned between the successive States by the Central Government on the basis of population ratio and other parameters." ఎందుకు దీన్ని గురించి ప్రస్తావిస్తున్నానంటే క్లియర్‌గా ఆరోజున పార్లమెంట్‌లో రెవెన్యూ గ్యాప్ ఏదైనా ఉంటే ఆ రెవెన్యూ గ్యాప్‌ను అధిగమించే క్లాజ్ ఇక్కడుంది దాన్ని ఇన్‌వోక్ చేసుకుని కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకువచ్చే అవకాశం మనకుంది. ఆ అవకాశాన్ని వినియోగించండి, వినియోగించేటట్టు చేయండనే విషయాన్నే నేను చెబుతున్నాను. ఇదొకటే కాదు On the Floor of the Parliament, గౌరవ ప్రధాన మంత్రి గారు ఇంకో స్టేట్‌మెంట్ కూడా చేశారు. ఆ ప్రధాన మంత్రి గారు చేసిన ఆ స్టేట్‌మెంట్‌ను ఈ ప్రధాన మంత్రి గారి మీద వత్తిడి తీసుకువచ్చి ఇంప్లిమెంట్ చేయించుకోవల్సిన బాధ్యత కూడా మనపైన ఉంది కాబట్టి ప్రధాన మంత్రి గారు ఆరోజు వ్రాసిన లేఖ ప్రతి గురించి కూడా సభకు వినిపిస్తున్నాను. The resource gap that may arise in the successive state of Andhra Pradesh in the very first year especially during the period between the appointed date and the acceptance of the 14th Finance Commission recommendations by the Government of India will be compensated in the regular Union Budget for 2014-15. అంటే క్లియర్‌గా కేంద్ర ప్రభుత్వం చెప్పింది. మనకు ఈ మేరకు రెవెన్యూ గ్యాప్ మనకుందనుకుంటే ఆ రెవెన్యూ గ్యాప్‌ను భర్తీ చేస్తామనే హామీ వారిచ్చారు కాబట్టి మనం వెళ్లి

కేంద్ర ప్రభుత్వం పైన వత్తిడి పెంచి ఆ రెవెన్యూ గ్యాప్‌ను భర్తీ చేసుకునే పరిస్థితిని తీసుకురావాలని చెబుతున్నాను. అదొకటే కాదు, రాబోయే రోజుల్లో కూడా, The Act clearly states. ఆతరువాత Provided that on the appointed date the President can make reference to the 14th Finance Commission. అంటే 14వ ఆర్థిక సంఘమంటే 2015-2020 వ సంవత్సరానికి సంబంధించిన ఫైనాన్స్‌ను కేటాయించే అధికారం. To take into account the resources available to the Successor State and make separate awards for each Successor State. అంటే 14వ ఆర్థిక సంఘం కూడా భారత రాష్ట్రపతి గారిని కలిసి, భారత రాష్ట్రపతి గారి చేత 14th ఫైనాన్స్ కమీషన్‌కు పంపించి తద్వారా మన రాష్ట్రానికి సంబంధించిన రిసోర్సెస్ తక్కువగా ఉన్న పరిస్థితుల్లో దాన్ని కంపెన్సేట్ చేసే మెకానిజం కూడా Devolution of fundsలో మనకు ఎక్కువగా ట్యాక్స్‌లు వచ్చే పరిస్థితులను కూడా క్రియేట్ చేసుకునే వెసులుబాటు కూడా మనకు ఇక్కడుంది. ఆ అవకాశాన్ని కూడా మనం ఉపయోగించుకోవాలనే సంగతినే నేను మీ ద్వారా అధికార పక్షం దృష్టికి తీసుకువస్తున్నాను. ఇంతకు ముందు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ, గౌరవ అధికారపక్ష సభ్యులందరూ మాట్లాడుతూ రకరకాలుగా ఆరోపణలు, **అబద్ధాలు** చెప్పారు. నిజంగా నాకు ఒక విషయం అర్థంకాక చెబుతున్నాను. రాష్ట్రం విడిపోయింది.........

MR. SPEAKER: “Abaddalu” is unparliamentary.

SRI Y. S. JAGAN MOHAN REDDY: Sorry, Sir. I take back that word. అసత్యం అని చెప్పాల్సింది పోయి వేరే పదాన్ని ఉపయోగించినందుకు I take back that word. ఎందుకు నాకు బాధనిపించిందంటే నిజంగా రాష్ట్రం విడిపోయింది. రాష్ట్రం విడిపోయిన తరువాత మనం ఇవాళ శాసనసభలో మాట్లాడుకుంటున్నాం. ఈ సమయంలో కూడా మన బలాలేమిటి, ఆ బలాలను మనం ఏ విధంగా ఉపయోగించుకోవాలి అనే చర్చను కూడా మనం కన్‌స్ట్రక్టివ్‌గా సభలో చేయలేకపోతే ఈ అసెంబ్లీలో మనం ఎందుకు కూర్చుంటున్నామనే విషయమై మనం ఆలోచన చేసుకోవాలి. కేవలం మీరు అలా చేశారు, మేం ఇలా చేశామని ఒకరి పైన ఒకరం బురదజల్లుకుంటూ, ఒకరి మీద వేలెత్తి చూపించడం, ఈ విధంగా లక్షల మంది టి.వి.ల ముందు కూర్చొని అసెంబ్లీ ప్రసారాలను చూసేటప్పుడు వేరే వైపుగా ప్రజల దృష్టి మళ్లే ప్రమాదం ఉంది. ఆ విషయాన్ని మనమంతా మర్చిపోకూడదు.

అధ్యక్షా, ఇంతకు ముందు నేనుచెప్పినట్టుగా కేంద్ర ప్రభుత్వంతో మనం చాలా పనులు చేయించుకోవాల్సిన అవసరముంది. పోలవరం విషయమైతేనేమి, స్పెషల్ స్టేటస్ విషయమైతేనేమి, 13th షెడ్యూల్‌లో కేంద్రం చెప్పిన అనేక రకాలైన ప్రాజెక్టుల గురించైతేనేమి కేంద్ర ప్రభుత్వం పైన మనం వత్తిడి తీసుకురావల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకు గాను ఒక స్పెషల్ ఆఫీసర్‌గా మన రాష్ట్రం తరఫున ఒక కేబినెట్ మంత్రిని ఢిల్లీలో ఏర్పాటుచేసి

ముందుకుపోతే తప్ప పనులు జరగవనే విషయాన్ని దయచేసి మరచిపోవద్దని మీ అందరికీ గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టో గురించి కూడా కొద్దిగా మాట్లాడవల్సిన ఆవశ్యకత ఉంది. ఎందుకు మాట్లాడాలంటే ప్రధానంగా మేమంతా నమ్ముతున్నదేమిటంటే, చంద్రబాబు నాయుడు గారు ప్రజలకిచ్చిన ఎన్నికల హామీల వల్లే తాను శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించగలిగారని మేమంతా గట్టిగా నమ్ముతున్నాం కాబట్టి కోట్ల మందికి సంబంధించిన ఆ ఎన్నికల మేనిఫెస్టోని అధికార పక్షం ఎప్పుడెప్పుడు ఇంప్లిమెంట్ చేస్తుందా అని ప్రజలంతా ఎదురుచూస్తున్నారు కాబట్టి మేనిఫెస్టోని గురించి కూడా మాట్లాడాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఎన్నికల మేనిఫెస్టోని మీరు ఎప్పుడు విడుదల చేశారనే విషయానికొస్తే మార్చి నాలుగవ తారీఖున పార్లమెంట్‌లో Appointed date as June second has been officially announced by the Ministry of Home Affairs. ఫిబ్రవరి 18వ తారీఖున లోక్‌సభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది. ఫిబ్రవరి 20వ తేదీన రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదించబడింది. మార్చి 1వ తారీఖున The Bill to carve out Telangana has been received the assent of the President. భారత రాష్ట్రపతి గారైన శ్రీ ప్రణబ్ ముఖర్జీ గారు అసెంట్ ఇచ్చారు. అపాయింట్‌మెంట్ డే జూన్ 2వ తేది నుంచి అనే ప్రకటనను కూడా మార్చి 4వ తేదీన ఇచ్చారు. దాని తరువాత మార్చి 31వ తారీఖున శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు సపరేట్‌గా రెండు ఎన్నికల మేనిఫెస్టోలను విడుదల చేశారు. ఒకటి సీమాంధ్రకు, మరొకటి తెలంగాణకు చెందిన ఎన్నికల మేనిఫెస్టోలను సపరేట్ సపరేట్‌గా చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల మేనిఫెస్టోలను విడుదల చేశారు. రెండింటిలో కూడా హామీలు అవే చెప్పారు. 11 ఏప్రిల్, 2014న చంద్రబాబు నాయుడు గారు ఎలక్షన్ కమీషన్‌కు వ్రాసిన లేఖ సారాంశాన్ని నేను సభలో చదివి వినిపిస్తాను. We have drafted the election manifesto only after assessing the availability of resources in the Government. అంటే పూర్తిగా ప్రభుత్వంలో ఎంత డబ్బులొస్తున్నాయి, ఎంత డబ్బు ఉంటుంది, ఎంత డబ్బు కావల్సి వస్తుందని పూర్తిగా అవగాహన వచ్చిన తరువాత మేం ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశామని చెబుతూ మీరు వ్రాసి ఎలక్షన్ కమీషన్‌కు ఇచ్చిన లేఖనే నేను ప్రస్తావిస్తున్నాను. అదొకటే కాదు, చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకేవైతే హామీలిచ్చారో మరీ ముఖ్యంగాబే షరతుగా రైతు రుణ మాఫీ, బేషరతుగా డ్వాక్రా రుణాల మాఫీ, బేషరతుగా ఇంటింటికి ఉద్యోగం, ఉద్యోగం ఇవ్వలేకపోతే నెలకు రూ. రెండువేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు.

వృద్ధులకు రూ.1000/-, వికలాంగులకు రూ.1500/- పెన్షన్ వంటి హామీలన్నీ ప్రతి ఎలక్షన్ మీటింగులో చంద్రబాబు నాయుడుగారు చెప్పడం జరిగింది. దానికి సంబంధించి 25

ఉదాహరణలు నేను మీకు చూపిస్తాను. చంద్రబాబు నాయుడు గారి ఎన్నికల మీటింగులో రికార్డు చేసిన అంశాలు ఇవి. ఇవే కాకుండా రకరకాల అడ్వర్టైజ్‌మెంట్ల కింద "బాబు వచ్చేస్తున్నాడు జాబు వచ్చేస్తుంది"............

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మీ మేనిఫెస్టోలోనే ఈ విధంగా పెట్టారు. "బాబు వచ్చేస్తున్నాడు, రుణాలన్నీ వెంటనే మాఫీ అయిపోతాయి" అని టెలివిజన్‌లలో అడ్వర్టైజ్‌మెంట్ కూడా ఇచ్చారు.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఒక నిమిషం అవకాశమివ్వండి.

MR.SPEAKER: Yes, Yanamala Ramakrishnudu Garu.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, రాజకీయ పార్టీలు ఎన్నికల ముందు మేనిఫెస్టోలు విడుదల చేస్తాయి. ఆ విధంగా ప్రజలందరూ మా మేనిఫెస్టోను నమ్మి మాకు ఓట్లు వేసి మా పార్టీని గెలిపించి అధికారంలోకి తెచ్చారు. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలు నమ్మలేదు కాబట్టే వారిని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, మీరు సభ మొత్తానికి సభాపతి. నేను మాట్లాడుతుంటే మధ్యమధ్యలో ఇంత మంది సభ్యులు మాట్లాడితే ఎలా? మీకు అవకాశమొచ్చినప్పుడు మీరు మాట్లాడండి. మీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటిని ఎప్పుడు అమలుచేస్తారని ప్రజలు ఎదురుచూస్తున్నారు. అధికారపక్ష సభ్యులు అడ్డుపడ్డారు కాబట్టి నేను చూపించలేకపోయాను.

చంద్రబాబు నాయుడుగారు సంతకం పెట్టి వారిచ్చిన లెటర్‌ను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటికి తీసుకెళ్లారు. దీంట్లో ఉన్న సారాంశమేమిటంటే రైతుల రుణమాఫీపై మొట్టమొదటి సంతకం చేస్తానన్నారు. డ్వాక్రా సంఘాల రుణాలు కూడా మాఫీ చేస్తానన్నారు. ఈ విషయాలన్నింటిని గవర్నర్ ప్రసంగంలో కూడా ఉంది.

MR. SPEAKER: The rule is that if you want to read a letter you have to give a copy of the letter to me. Now, you are reading a letter. You have to give a copy of the letter to me.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారు సంతకం చేసిన లెటర్‌ను మీకు సబ్‌మిట్ చేస్తాను. అదే మాదిరిగా నిరుద్యోగులకు ఉపాధి దొరికేంతవరకు రూ.2000/-లు నిరుద్యోగ భృతిని కల్పిస్తామన్నారు. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల ప్రచారంలో రిపీటెడ్‌గా చెప్పారు. నాకు చాలా పరిపాలన

అనుభవమున్నది, జగన్‌కు అనుభవం లేదు, నేను కచ్చితంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల్గుతానని చెప్పారు కాబట్టే ఇప్పుడు ఇవన్నీ చెప్పాల్సి వస్తున్నది. ఇటువంటి హామీలను చంద్రబాబునాయుడు గారు ఇస్తున్నప్పుడు మా పార్టీ తరఫున నేను చెప్పిందేమిటంటే చంద్రబాబునాయుడు గారు రకరకాల హామీలిస్తున్నారు, వారు అమలుచేయగల్గినప్పుడు మనమెందుకు అమలుచేయలేమని, మా పార్టీ పేరులోనే రైతు ఉన్నది కాబట్టి అటువంటి రైతులకు మనం మేలు చేయకపోతే ఎలా అని ఆలోచించి నేను కూడా మా పార్టీ సీనియర్లతో సంప్రదించినప్పుడు గతంలో ఎప్పుడైనా రైతులకు సంబంధించి, డ్వాక్రా సంఘాలకు సంబంధించి ఇన్ని వేల కోట్ల రూపాయలు రుణ మాఫీ చేసిన దాఖలాలున్నాయా అని అడిగాను.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

నేను మా సీనియర్లతో మాట్లాడిన విషయాలను చెబుతుంటే కూడా ఈ విధంగా గొడవ చేస్తే ఎలా?

శ్రీ అచ్చెన్నాయుడుః అధ్యక్షా, ఒక నిమిషం అవకాశమివ్వండి.

మిస్టర్ స్పీకర్ః అచ్చెన్నాయుడు గారూ.

శ్రీ అచ్చెన్నాయుడుః అధ్యక్షా, దివంగత రాజశేఖర్ రెడ్డి గారు, జగన్‌మోహన్ రెడ్డి గారు రైతుల రుణమాఫీకి బద్ధ వ్యతిరేకులు. జగన్మోహన్‌రెడ్డి గారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారు రైతులకు, డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ చేస్తామని చెప్పారు, ఇది సాధ్యమా అని అంటున్నారు. మేం రుణ మాఫీలకు సంబంధించి చెయ్యమని ఇప్పుడు కూడా చెప్పలేదు, చేస్తామనే చెబుతున్నాం. జగన్మోహన్‌రెడ్డి గారికి రైతుల రుణ మాఫీ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. మా నాయకుడు రైతుల రుణాలు మాఫీ చేస్తామని చెప్పినప్పుడు మీరు మాఫీ చేయలేమని చెప్పి ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని మాట్లాడుతున్నారు? మా ప్రభుత్వం అధికారపగ్గాలు చేపట్టి పదిహేను, ఇరవై రోజులు మాత్రమే అయింది.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

(ఈ సమయంలో గౌరవ సభ్యులు శ్రీ జలీల్ ఖాన్ గారు తమ స్థానం నుండి లేచి స్పీకర్‌తో వాదించ సాగారు. )

MR.SPEAKER: Jaleel Khan Garu, you are a Senior Member. మీ దగ్గరి నుంచి తప్పొప్పులు నేర్చుకోవలసిన పని నాకు లేదు. Kindly listen. Please be seated.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, ఇవన్నీ కూడా ఎందుకు చెబుతున్నానంటే మా పార్టీలో జరిగిన విషయాలు మీకు కూడా తెలిసి ఉంటే మంచిది కదా! మా పార్టీలో ఇంతకు ముందు నేను చెప్పినట్లుగా మా ఆర్థిక సలహాదారు సోమయాజులుగారితో సహా చాలా మందితో చాలా గంటలు దీని మీద చర్చించాం. ఏ రాష్ట్రంలో అయినా కూడా ఈ విధంగా రూ.80వేల కోట్ల రూపాయల రుణ మాఫీ చేసిన గత చరిత్ర ఎక్కడైనా ఉందా, ఏ ముఖ్యమంత్రి అయినా చేయగలిగారా, చంద్రబాబు నాయుడు గారు చెబుతున్నట్లుగా మనం ఎందుకు చేయలేమని అడిగాను. అదొక్కటే కాదు. ఈ విధంగా రుణ మాఫీ సాధ్యమైతే ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా మూడు సంవత్సరాలు పాలన చేసిన తరవాత నాల్గవ సంవత్సరంలో రూ.50వేల కోట్ల రూపాయలు రుణ మాఫీ సంతకం పెట్టి ఎన్నికలకు వెళితే ఏ ముఖ్యమంత్రీ ఓడిపోడు కదా, ఏ ముఖ్యమంత్రి అయినా ఆ విధంగా ఎందుకు చేయలేదని నాకు తెలియకనే మా ఆర్థిక సలహాదారులను, ఇతర పెద్దలను అడిగాను. చంద్రబాబు నాయుడు గారు చెబుతున్నట్లుగా రూ.87వేల కోట్ల వ్యవసాయ రుణాల మాఫీ, రూ.14వేల కోట్ల డ్వాక్రా రుణ మాఫీ మొత్తం కలిపితే రూ.1,02,000కోట్లు మాఫీ చేస్తామని చెబుతున్నారు, మనమెందుకు చేయలేమని అడిగాను. రిజర్వ్ బ్యాంకును, కేంద్ర ప్రభుత్వాన్ని మనం కూడా అడగవచ్చు కదా అని అడిగాను. రుణమాఫీ విషయంలో రిజర్వ్ బ్యాంకుకు, కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు, ఒక రాష్ట్రానికి ఆ విధంగా రుణ మాఫీ చేస్తే మిగతా రాష్ట్రాలు కూడా లైను కడతాయని కేంద్ర ప్రభుత్వం ముందుకు రాదని, అటువంటి హామీలు మనం ఇస్తే అభాసుపాలవుతామని మా సలహాదారులు చెప్పారు. విలువలు, విశ్వసనీయత అన్న పదాలతో నేను నిజంగా రాజకీయాల్లో వచ్చాను.

(అధికార పక్ష సభ్యులు శ్రీ వనమాడి వెంకటేశ్వరరావుచే అంతరాయం)

కొండబాబూ, నీకు అవకాశం వస్తుంది. అపుడు నీవు సుదీర్ఘంగా మాట్లాడు, నేను వింటాను.

MR.SPEAKER: Please don't interrupt.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, మా పార్టీ అంతర్గత చర్చల్లో అలా ఎందుకు చేయలేమని అడిగాను. ప్రజా జీవితంలో ఉన్నప్పుడు విలువలు, విశ్వసనీయత పక్కనపెట్టి ఒక మాట చెప్పి ఎన్నికలకు వెళ్లినపుడు ప్రజలు ఒకసారి ఓటు వేస్తారు, ఆ తరవాత మాత్రం ప్రజలు ఇంటికి పంపిస్తారని, ఆ తరవాత ప్రజలకు ఏమి చెప్పినా కూడా విశ్వసించని పరిస్థితి వస్తుందని చెప్పారు. కాబట్టి అటువంటి హామీలు మనం ఇవ్వవద్దని మా పార్టీలో నిర్ణయించుకున్నాం. రైతులకు మంచి చేయాలంటే నాలుగు మాటలు చెప్పవచ్చు కానీ మోసం చేయకూడదని చెప్పాం. అంతేకాదు రేపు పొద్దున చంద్రబాబు నాయుడు గారు చెబుతున్నారు కదా, వారు చేయలేని పరిస్థితి వస్తే వారి పరిస్థితి ఏమిటని అడిగితే, చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చినా రిజర్వ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోలేదు కాబట్టే చేయలేకపోయామని వారి మీద చెప్పి తప్పించుకుంటారని చెప్పారు. నిజంగా ఇవాళ

రైతులందరూ కూడా భయపడుతున్నారు. చంద్రబాబు నాయుడు గారు మొట్టమొదటి సంతకం రైతుల రుణ మాఫీ మీద పెడతారని రైతులందరితోబాటూ నేను కూడా ఆ రోజు టీవీ చూశాం. కానీ నిజంగా చూశాక బాధ కలిగింది. మొట్టమొదటి సంతకం రైతుల రుణ మాఫీపై అనుకున్నాం, కానీ రుణమాఫీ విషయంలో కాలయాపన చేయడానికే కోటయ్య గారి అధ్యక్షతన కమిటీ వేశారు. ఆ కమిటీ 45 రోజులలో రిపోర్టు అందించిన తరవాత మాత్రమే చేస్తారట.

నిజంగా ఈ మాటలన్నీ ఎందుకు చెబుతున్నానంటే, (ఒక పుస్తకం చూపిస్తూ) రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం అజెండా పుస్తకం ఇది. రాష్ట్రంలో ఎంత మంది రైతులున్నారు, వ్యవసాయ రుణాలు ఎంత మొత్తంలో ఉన్నాయి, ఎంత మంది రైతులు రుణాలు తీసుకున్నారనే వివరాలను బ్యాంకర్ల కమిటీ నుంచి విడుదలవుతుంది. 182వ ఎస్ఎల్‌బిసి రిపోర్టు తేది.4.1.2014న వచ్చింది. మే నెల 16వ తేదీన ఎన్నికల ఫలితాలు వచ్చాయి. 183వ బ్యాంకర్ల సమావేశం రిపోర్టు మే నెల 9వ తేదీన వచ్చింది. ఆ తరవాత జూన్ 8వ తేదీన చంద్రబాబు నాయుడు గారు పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం చేయడానికి పది రోజుల ముందుగానే రిపోర్టు వచ్చింది. ఆ రిపోర్టును ఒకసారి గమనించినట్లయితే, పేజి నం.20లో వ్యవసాయ రుణాల పూర్తి వివరాలున్నాయి. Short term loans, Agri Allied and Indirect loans అంటే రూ.1,49,681కోట్లు. పేజీ నం.49లో చూస్తే ప్రత్యేకంగా రూ.1,37,000 కోట్లు వ్యవసాయ రుణాలు, డ్వాక్రా రుణాలకు సంబంధించి రూ.22,773కోట్లు ఉన్నాయి. డ్వాక్రా రుణాలకు సంబంధించి ................

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, పేజి నం.61లో జిల్లాల వారీగా 23 జిల్లాలకు సంబంధించి రైతుల రుణాలకు సంబంధించిన మొత్తాలున్నాయి. సీమాంధ్రలో వ్యవసాయ రుణాలు రూ.87,612కోట్లు, తెలంగాణలో రూ.49,564కోట్లు ఉంది. ఏయే బ్యాంకులు ఎంతెంత రుణాలిచ్చాయో ఆ వివరాలు పేజీ నం.102లో ఉన్నాయి. ఈ పుస్తకంలో ఉన్న విషయాలే కాకుండా ఇంకా ఫర్దర్‌గా వివరాలు కావాలంటే ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నవారికి రెండు మూడు రోజులలోనే ఎటువంటి సమాచారం, గణాంకాలు అయినా తీసుకోవచ్చు. బ్యాంకులన్నీ వివరాలు ఆన్‌లైన్‌లోనే ఉంచుతాయి కాబట్టి పూర్తి వివరాలు తెలుసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. మొట్టమొదటి రోజునే రుణ మాఫీ చేస్తున్నామని సంతకం పెట్టవచ్చు.

ఎందుకు నేను ఈ విషయాలన్నీ చెప్పదల్చుకున్నానంటే, కారణమేమంటే 87 వేల కోట్లు, సీమాంధ్రకు చెందిన డ్వాక్రా ఋణాలు మరో 14 వేల కోట్లు మొత్తం లక్షా 2 వేల కోట్లు ఉన్నాయి. ఎందుకు ఈ విషయాలన్నీ నేను చెప్పదల్చుకున్నానంటే, కారణమేమంటే ఇవాళ ఖరీఫ్ సీజన్ మొదలైయ్యింది. రైతుల పరిస్థితి ఈరోజున ఎలా ఉందంటే.. ఇది అవనిగడ్డకు చెందిన

రైతు ఋణాలకు సంబంధించి బ్యాంకర్ ఇచ్చిన నోటీసు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నోటీసు ఇచ్చింది. తేదీ 17.06.2014 నాడు నోటీసు ఇచ్చింది. రైతుల పరిస్థితి ఈరోజు ఎలా ఉందంటే ఖరీఫ్ సీజన్ మొదలైయ్యింది. రైతులు బ్యాంకుల దగ్గరకు వెళుతున్నారు. నాట్లు వేసుకోవాలి ఋణాలను మంజూరు చేయమంటే బ్యాంకులు మంజూరు చేయడం లేదు. పాత ఋణాలను తిరిగి చెల్లిస్తే తప్ప క్రొత్త ఋణాలను మంజూరు చేయమని బ్యాంకులు చెబుతున్నాయి. రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఉంది. ఒక వైపు ఖరీఫ్ సీజన్ దాటిపోతోంది. బయట ప్రైవేటు వ్యక్తుల దగ్గర నుండి మూడు నాలుగు రూపాయలకు అప్పులు తీసుకునే పరిస్థితి. ఈ రోజు పరిస్థితి ఎలా ఉందంటే, ఇదొక్కటే కాదు జరగబోయే నష్టం మరొకటి ఉంది. క్రాప్ ఇన్సూరెన్స్ విషయంలో కూడా నష్టం జరుగుతుంది. ఎందుకంటే రైతు క్రాప్ ఋణాలను తీసుకుంటే క్రాప్ లోన్స్‌తోపాటు బ్యాంకర్ క్రాప్ ఇన్సూరెన్స్‌ని కూడా కట్ చేసుకుంటాడు. ఇవాళ జరిగే పరిస్థితి ఏమంటే క్రాప్ ఇన్సూరెన్స్ కూడా రాని పరిస్థితుల్లో రైతులు ఖరీఫ్ సీజన్‌ను మొదలుపెట్టే పరిస్థితి ఉంది. అందుకే ఈ విషయాల మీద ఇంతగా చెప్పాల్సివస్తోంది. మీరు చేయండి, సంపూర్ణంగా మీరు చేయాలని ఆశిస్తున్నాను. రైతులకు తోడుగా నిలబడండని మిమ్మల్నందరినీ కోరుతున్నాను. మీరు చేయండి మీకు తోడుగా మేమంతా సపోర్ట్ చేస్తామని మనవిచేస్తున్నాను. కాలయాపన చేయకుండా రైతులకు తోడుగా నిలవమని ఈరోజు చెబుతున్నాను. అంతేకాదు, రైతులు, డ్వాక్రా అక్క చెల్లెమ్మలు ఇది మీరు ఎప్పుడు చేస్తారా అని వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. చేనేత అక్క చెల్లెమ్మలు కూడా ఎదురు చూస్తున్నారు. అంతేకాదు ఇక్కడ మరొక విషయం కూడా చెప్పాలి. బాబొస్తాడు జాబొస్తుందని పెద్దగా పబ్లిసిటీ ఇచ్చారు.

(అంతరాయం)

మీరిచ్చిందే నేను చెబుతున్నాను. బాబొస్తాడు జాబొస్తుందని చెబుతున్నాను. మీరిచ్చింది కూడా తప్పయితే ఎలా..

శ్రీ యనమల రామకృష్ణుడు :అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ తరఫున చాలా ప్రకటనలిచ్చాము, మ్యానిఫేస్టో కూడా ఇచ్చాము అన్నీ ప్రజలు నమ్మారు. కానీ వైసీపీ కూడా నేనొస్తున్నా.. నేనొస్తున్నా.. అని అడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చింది. అది చూసి ప్రజలందరూ భయపడిపోయారు. ఈయన ఎక్కడొస్తే మొత్తం దోచేస్తారేమోనని ప్రజలందరూ భయపడిపోయి ఓట్లు వేయలేదనే సంగతి గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది.

శ్రీ వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి : అధ్యక్షా మొత్తానికి నేను చెప్పేదేమంటే, వాళ్లు వాళ్ల స్వహస్తాలతో వాళ్ల మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలను నేను లేవనెత్తుతున్నాను, చేయమని కోరుతున్నాను. మీరు పొందుపరచని అంశాన్ని ఫుల్‌ఫిల్ చేయమని నేను కోరడం లేదు. ఇది చంద్రబాబు నాయుడు గారి సంతకంతో ప్రతి కార్యకర్త ప్రతి గడప తట్టి ఈ లెటర్ ఇచ్చాడు.

దీంట్లో ఏమని రాశారటే – ఉపాధి దొరికేంత వరకు రూ.2 వేలు నిరుద్యోగభృతి కల్పిస్తామని రాశారు.

(అంతరాయం)

బాబు వస్తాడని జాబు వస్తుందని వెయ్యి కళ్లతో విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. కానీ పరిస్థితి ఏమంటే బాబు వస్తాడు జాబొస్తుంది కథ దేవుడెరుగు – బాబొచ్చాడు ఉన్న జాబు పోయింది అనే పరిస్థితి కనిపిస్తోంది. ఎందుకు చెబుతున్నానంటే, ఈ రోజు దాదాపు 24 వేల మంది ఆదర్శ రైతులకు టర్మినేషన్ నోటీసులిచ్చారు.

(అంతరాయం)

నేను ఉన్న దాన్ని చెబుతున్నానండీ..

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి. Jagan Mohan Reddy garu please conclude.

శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి : అధ్యక్షా, 24 వేల మంది ఆదర్శ రైతులకు టర్మినేషన్ నోటీసులు ఇచ్చారు.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

ఆదర్శ రైతులన్న వారు మనుషులు కారా అని అడుగుతున్నాను, వాళ్లలో మానవత్వం లేదా అని అడుగుతున్నాను, వాళ్లు మనుషుల మాదిరిగా కనిపించడం లేదా అని అడుగుతున్నాను. ఆదర్శ రైతులు 24 వేల మంది ఉన్నారు. వాళ్లలో చిన్న చిన్న కుటుంబాలు ఉంటాయి, తినడానికి అన్నం లేని పరిస్థితి.

(వాళ్లలో ఒక్కరు కూడా రైతు బడ్డి లేరు, అందరూ దొంగలే అనే పదాలు ట్రెజరీ బెంచీల నుండి వినిపించింది)

శ్రీ కె. కళా వెంకటరావు : అధ్యక్షా, ఆదర్శ రైతులను ప్రవేశ పెట్టినప్పుడు శ్రీకాకుళం జిల్లాలోని రైతులందరికీ ఒక సన్మానం చేశారు. ఆ సన్మానంలో శ్రీకాకుళం నియోజకవర్గానికి సంబంధించిన ఒక ఆదర్శ రైతు స్టేజీ మీద కూర్చున్నాడు. నువ్వు ఎక్కడ నుండి వచ్చావని, అతడు స్టేజీ దిగిన తర్వాత అతని ఫ్రెండ్స్ అడిగితే అతను చెప్పిన మాట ఏమంటే మా ఊర్లో

ఉండే భూములను అమ్మేసి పదేళ్ల నుండి వైజాగ్ వెళ్లి కాంట్రాక్టులు చేసుకుంటున్నాను. ఇక్కడ ఉండే ఎమ్మెల్యే గారికి నేను కావాల్సిన వ్యక్తిని, కాబట్టి నీకు ఆదర్శ రైతు పేరుతో సన్మానం చేస్తామని చెబితే అపాయింట్ చేశారు. అలాంటి ఆదర్శ రైతులు ఈ రోజు వెళ్లిపోతుంటే.. (మైక్ కట్ అయ్యింది)

శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 24 వేల మంది ఆదర్శ రైతులు ఉన్నారు. వాళ్లందరు కూడా సంబంధిత జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో నియమించబడినవారు.

(అంతరాయం)

అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 24,000 మంది ఆదర్శరైతులకు టర్మినేట్ ఉత్తర్వులు అందడం జరిగింది. వారంతా ఆనాడు ఆయా జిల్లా కలెక్టర్లు ఎంపిక చేసిన రైతులే.

(అంతరాయం)

ఒకటైతే నేను చెప్పను. ప్రభుత్వం రిక్రూట్‌మెంట్ చేసినవాళ్లు, ప్రభుత్వం రిక్రూట్ చేసిన వ్యక్తులు, ప్రభుత్వ ఎక్స్‌చెకర్ నుంచి డబ్బులు పొందుతున్న వ్యక్తులు ఇవాళ ప్రభుత్వంలో పనిచేస్తున్న వ్యక్తులు కాకుండా పోతారా?

(అంతరాయం)

అధ్యక్షా, అదే విధంగా ఉపాధి హామి పథకం క్రింద పనిచేస్తోన్న తొమ్మిది వేల మంది ఫీల్డ్ అసిస్టెంట్లకు, గృహ నిర్మాణ సంస్థలో పనిచేస్తోన్న దాదాపు 3,600 మంది ఉద్యోగులకు, ఆయుష్‌లో పనిచేస్తున్న దాదాపు నాలుగు వేల మందికి, జలయజ్ఞంలో పనిచేస్తోన్న దాదాపు ఏడు వందల మంది ఉద్యోగులకు టర్మినేషన్ నోటీసులిచ్చారు. "బాబొస్తాడు జాబొస్తుందనే ఆశ కథ దేవుడెరుగు బాబొచ్చాడు ఉన్న ఉద్యోగాలు పోయినాయనే" భ్రమను బయట చెప్పుకుంటున్నారు.

అధ్యక్షా, అవ్వా, తాతలకు ఇచ్చే పెన్షన్ గురించి మాట్లాడారు. కారణమేమిటంటే అవ్వా, తాతల సంక్షేమాన్ని మనం చూసుకోలేకపోతే నిజంగా మనం మనుషులం అనిపించుకోం. బాబు ప్రమాణ స్వీకారం చేస్తాడు, సత్వరమే వెయి రూపాయల పెన్షన్ వస్తుందని వెయి కళ్లతో ప్రతి అవ్వా, తాత ఎదురుచూశారు. నేను కూడా ఆరోజున టి.వి. చూసేటప్పుడు అనుకున్నాను. అవ్వా తాతలకు మంచి జరగాలని ఆశపడ్డాను. ఆ దస్త్రంపైన కూడా సంతకం చేస్తాడు, చేసిన వెంటనే పెన్షన్ వస్తుందని ఎదురుచూశాను. అదేవిధంగా వికలాంగులకు పదహేను వందలు, వితంతువులకు వెయి రూపాయల పెన్షన్ వస్తుందని అందరం ఆశతో ఎదురుచూశాం. తీరా

చూస్తే అక్టోబర్ 2వ తారీఖు వరకు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 45 లక్షల పెన్షన్లు పెండింగ్‌లో ఉన్నాయి. సీమాంధ్రలోనే 45 లక్షల పెన్షన్లు నిల్వలో ఉన్నాయి. వాటికి తోడు గత ఐదు సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒకటంటే ఒక పెన్షన్ కూడా మంజూరు చేయనటువంటి ఈ పరిస్థితుల్లో మరో 15 లక్షల కొత్త పెన్షన్ల మంజూరీకి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల పెన్షను దరఖాస్తులు సత్వర మంజూరుకు ఎదురుచూస్తున్నాయి. దయచేసి సత్వర చర్యలు తీసుకోవాల్సిందిగా అధికార పక్షాన్ని మీ ద్వారా కోరుతున్నాను.

అదే విధంగా కె.జి. నుంచి పి.జి. దాకా ఉచితంగా చదువు చెప్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారు, బహిరంగ సభల్లో కూడా ప్రజలకు వాగ్దానం చేయడం జరిగింది. తీరా చూస్తే జూన్ మాసం వచ్చింది, పిల్లలు స్కూళ్లకు వెళ్తున్నారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం సంవత్సరానికి పాతిక వేల రూపాయల ఫీజు అడుగుతున్నారు. బాబొస్తాడు, కె.జి. నుంచి పి.జి.దాకా ఉచితంగా చదువుచెప్పిస్తాడని పిల్లల తల్లిదండ్రులంతా ఎదురుచూస్తుంటే, ఫీజు కట్టకుంటే అడ్మిషన్లు ఇవ్వమనే విషయాన్ని ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం చెబుతోంది. ఫీజు రీఎంబర్స్‌మెంట్ విషయానికొస్తే, దాదాపు 14 లక్షల మంది ఫీజు రీఎంబర్స్‌మెంట్‌తో చదువుకుంటున్నారు. కానీ విద్యార్థులు కాలేజీకి వెళ్తున్నారు. నెల రోజులు దాటింది. కాలేజీ యాజమాన్యాలు చెబుతున్నదేమిటంటే, గత సెమిస్టర్ ఫీజు కూడా ప్రభుత్వం నుంచి అందలేదు, ఇప్పుడే ఫీజు చెల్లించకపోతే ఎట్లా అని ప్రశ్నిస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో చదువుతున్న విద్యార్థుల పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. తెలంగాణ ప్రభుత్వం సీమాంధ్ర విద్యార్థుల ఫీజులను కాలేజీ యాజమాన్యాలకు చెల్లించమని చెబుతోంది. విద్యార్థుల ఫీజు రీఎంబర్స్‌మెంట్‌పై సత్వర చర్యలు తీసుకుని విద్యార్థులను ఆదుకోవల్సిందిగా సవినయంగా మీ ద్వారా అధికార పక్షాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఆరోగ్యశ్రీ పథకం గురించి కూడా మాట్లాడాలి. ఇవాళ ఆరోగ్యశ్రీ పరిస్థితి ఎలా ఉందంటే సీమాంధ్రలోని పదమూడు జిల్లాల్లో పెద్ద, పెద్ద ఆసుపత్రులు అందుబాటులో లేవు. ఏ రోగికి గుండె ఆపరేషన్ చేయాల్సి వచ్చినా, న్యూరో సర్జరీ చేయాల్సి వచ్చినా, ఎవరికి క్యాన్సర్ వ్యాధి సోకినా నేరుగా అపోలో ఆసుపత్రికో, వేరే ఇతర కార్పొరేట్ ఆసుపత్రికో వస్తున్నారు. తీరా ఇక్కడికి వస్తే, ఇవాళ ఆ ఆసుపత్రుల పరిస్థితి ఎలా ఉందంటే, ఈ ప్రభుత్వం తప్పో, ఆ ప్రభుత్వం తప్పో మాకైతే తెలియదు గానీ కొత్త ప్రభుత్వం కొత్త స్కీములను ప్రవేశపెడుతుందని చెబుతున్నారు, ఏ ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందో తెలియదు కానీ కొత్త స్కీములు వచ్చేదాక ఆరోగ్య శ్రీ పథకంలో వైద్యం చేయమనే మాటలను ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం చెబుతోంది. ఆ విధంగా ఇవాళ రోగులను వెనక్కుతిరిగి పంపించే పరిస్థితి నెలకొంది. దయవుంచి ద్యాస పెట్టండి, ఆ రోగులను ఆదుకోండి. ముఖ్యంగా భరోసా ఇవ్వవల్సిందిగా అధికార పక్షాన్ని సవినయంగా మీ ద్వారా వేడుకుంటున్నాను.

అధ్యక్షా, కరెంటు విషయం గురించి ప్రస్తావించుకోవాలి. గ్రామాలకెళ్లితే దాదాపుగా పదహేను గంటల పాటు కరెంటు కోత ఇవాళ ఉంటోంది. అధికారిక, అనధికారిక కోతలని అధికారులు చెబుతున్నారు. తద్వారా రైతులు, వినియోగదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కరెంటు లేక దాదాపుగా రెండు వందలకు పైగా పరిశ్రమలు మూతపడే పరిస్థితి నెలకొంది. పరిశ్రమలకైతే దాదాపుగా పన్నెండు గంటల విద్యుత్ కోతను విధించారు. ప్రధానమంత్రి గారు పార్లమెంట్ నుద్దేశించి ప్రసగించేటప్పుడు శ్రీ నరేంద్ర మోడి గారు ఒక విషయం గురించి చెప్పారు. దేశంలో దాదాపుగా 50 వేల మెగావాట్లకు సంబంధించిన పవర్ ప్లాంట్స్‌కు ఇంధనం లేక, బొగ్గు గానీ, గ్యాస్ గానీ, మరొకటి గానీ లేకపోవడం వల్ల ప్లాంట్స్ లోడ్ క్షీణిస్తోన్న పరిస్థితి ఎదురౌతోందని చెప్పడం జరిగింది. ఇక్కడ రాష్ట్ర పరిస్థితి కూడా అంతే దారుణంగా ఉంది. దయవుంచి పట్టించుకోండి. తెలంగాణ రాష్ట్ర పరిస్థితి ఎలా ఉందంటే మనకున్న పవర్ స్టేషన్స్ ఆ రాష్ట్రానికి చెందాలని కోరుతున్నారు. ఆ అంశం పరిష్కారానికి గాను కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళ్లాల్సి ఉంటుంది. వెళ్లి డిల్లీలో కూర్చోండి. అధికార పక్షానికి ఒక సలహా ఇస్తున్నాను. విద్యుత్ విషయంలో ఒక మంత్రి గారిని ఢిల్లీలో కూర్చోబెట్టండి. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవల్సిందిగా అధికార పక్షాన్ని సవినయంగా మీ ద్వారా ప్రార్థిస్తున్నాను.

కాపిటల్ సిటీ గురించి రెండు మాటలు మాట్లాడుతాను. ఈ రోజు నిజంగా చెప్పాలంటే శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఎన్నికల ప్రచార సభల్లో మాట్లాడుతూ, సింగపూర్ సిటీలాంటి సిటీని నిర్మిస్తాం అంటూ పేర్కొన్నారు. మేమందరం కూడా చాల సంతోషించాము ఆనందపడ్డాం.

( సభలో నవ్వులు)

చంద్రబాబునాయుడు గారిని మేము అడిగేదేమనగా, కాపిటల్ సిటీ అంటే ఒక్క సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టును కట్టడంతోనే సింగపూర్ సిటీ అయిపోతుందని చెప్పి దయచేసి అనుకోవద్దు. కేంద్రప్రభుత్వం రాష్ట్రవిభజన చట్టంలో పొందుపరచిన విధంగా అవసరమైతే శిధిలావస్తలో ఉన్న అటవీ భూములను వినియోగించుకునే విధంగా డీనోటిఫై చేసి అయినా సరే రాజధాని నిర్మాణానికి భూమి సమకూరుస్తామన్నారు. మేము అడిగేదేమంటే మీరు ఎక్కడైనా కాపిటల్ సిటీ నిర్మించండి రాష్టానికి మధ్యలో నిర్మించండి. కనీసం అంటే కాపిటల్ సిటీకి మధ్యలోనుండి 6కిమి. అటు ఇటూ ఉండేట్లుగా 12/12కిమి.లు అంటే 25-30వేల ఎకరాల భూమి అవుతుంది. అటువంటి భూమి ఎక్కడుందో నాకు తెలియదు.

నేను కోరేదేమనగా, ఎక్కడైనా కాపిటల్ సిటీ కట్టండి కనీసం 25నుండి 30 ఎకరాల విస్తీర్ణంలో నీరు అందుబాటులో ఉండేచోట నిర్మించండి. దానివల్ల సింగపూర్ వంటి కాపిటల్ సిటీ సాధ్యమౌతుందని తెలియపరచుకుంటున్నాను. ఆ విధంగా నిర్మించబోయే సిటీలో మమ్మల్ని గుర్తుంచుకోవల్సిందిగా అధికార పక్షం వారిని కోరుతున్నాను. అదే విధంగా రాష్ట్రంలో ఉన్న పేదవారిని, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులను కూడా గుర్తుంచుకోవల్సిందిగా సవినయంగా ప్రార్థిస్తున్నాను.

MR.SPEAKER: The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

**(Then the House adjourned at 2.02 p.m. to meet again at 9.00 a.m. on Tuesday, the 24th June, 2014.)**